తెలంగాణ
తెలుగు జాతీయ దినపత్రిక
# తెలుగు-వెలుగు
ప్రతిక్షణం ప్రజల పక్షం

సంపుటి :02, సంచిక : 303 హైదరాబాద్: సంపాదకులు: గున్నాల అనిల్ రెడ్డి, సోమవారం ఫిబ్రవరి 10, 2025, పేజీలు -12, వెల -5/-

Published from: Hyderabad, Rangareddy, Nizamabad, Adilabad, And Bhadradri Kothagudem, Vijayavada, Vishakapatnam, Kurnool, Anantapur






- దక్షిణాది రాష్ట్రాలు ఏకం కావాలి: సీఎం రేవంత్
- అంతర్జాతీయ పెట్టుబడులకు కేంద్రంగా తెలంగాణ.
- కులగణన సర్వే నిర్వహించిన తొలి రాష్ట్రం తెలంగాణ.
- సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం ఎస్సీ వర్గీకరణ అమలు

## బీజేపీయేతర రాష్ట్రాలపై
# కేంద్రం చిన్న చూపు

**హైదరాబాద్,ఫిబ్రవరి 9(తెలుగు - వెలుగు):** భారత రాజ్యాంగం ప్రసాదించిన హక్కులను, గ్యారంటీలను రక్షించుకునేందుకు దక్షిణాది రాష్ట్రాలు ఏకం కావాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆకాంక్షించారు. ఫెడరల్ స్ఫూర్తికి విఘాతం కలిగించే 'ఒకే వ్యక్తి.. ఒకే పార్టీ..' తరహా విధానాలను ఉమ్మడిగా వ్యతిరేకించాల్సిన అవసరం ఉందన్నారు.ప్రఖ్యాత మలయాళీ దినపత్రిక మాతృభూమి వారు తిరువనంతపురంలో ఏర్పాటు చేసిన "మాతృభూమి ఇంటర్నేషనల్ ఫెస్టివల్ ఆఫ్ లెటర్స్" సదస్సు (MBIFL 2025)లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాల్గొన్నారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ కేంద్రం మాకు సహకరించడం లేదని ఆగ్రహించారు. ఇతర పార్టీలు అధికారంలో ఉన్న రాష్ట్రాలకు కేంద్రం సహకరించడం లేదు.. దక్షిణాది రాష్ట్రాల మీద ఎందుకు వివక్ష అంటూ నిలదీశారు రేవంత్ రెడ్డి. దక్షిణాది రాష్ట్రాలకు ప్రధాని మోడీ ప్రమాదకరం అన్నారు."ప్రపంచంలోనే అత్యుత్తమంగా రాష్ట్రాన్ని నిలబెట్టేలా తెలంగాణ రైజింగ్ నినాదంతో సమగ్ర, సమ్మిళిత అభివృద్ధి కార్యాచరణ తీసుకున్నాం. హైదరాబాద్ ను విశ్వనగరంగా తీర్చిదిద్దే ప్రణాళికలను ఇప్పటికే అమలు చేస్తున్నాం. అంతర్జాతీయ పెట్టుబడులకు వివరాలు 2లో

## ఛత్తీస్‌గఢ్ ఎన్‌కౌంటర్‌లో
# 31 మంది నక్సల్స్ హతం

- ఇద్దరు పోలీసులూ మృతి
- బీజాపూర్‌లో ఎదురుకాల్పులు



**బీజాపూర్, ఫిబ్రవరి 9(తెలుగు - వెలుగు):** ఛత్తీస్‌గఢ్ బీజాపూర్ జిల్లాలో వామపక్ష తీవ్రవాదం (ఎల్‌డబ్ల్యు)పై చేపట్టిన భారీ కార్యక్రమంలో ఆదివారం ఎన్‌కౌంటర్ చోటు చేసుకోగా భద్రత బలగాలు 31 మంది నక్సలైట్లను కాల్చిచంపాయని పోలీసులు వెల్లడించారు. ఈ ఎదురుకాల్పుల ఘటనలో ఇద్దరు భద్రత సిబ్బంది కూడా మరణించినట్లు, మరి ఇద్దరు సిబ్బంది గాయపడినట్లు పోలీసులు తెలియజేశారు. ఈ ఘటనలో ఛత్తీస్‌గఢ్‌లో ఈ ఏడాది ఇంత వరకు వేర్వేరు ఎన్‌కౌంటర్లలో 81 మంది నక్సలైట్లను భద్రత బలగాలు మట్టుబెట్టాయి. ఆదివారం ఉదయం నక్సలైట్ల వివరాలు 2లో



## 2026 మార్చి 31 తరువాత
# నక్సలిజం అంతం

- ఆ దరిమిలా వారి చేతుల్లో ఏ భారత పౌరుడూ ప్రాణం కోల్పోరు
- హోమ్ మంత్రి అమిత్ షా

**న్యూఢిల్లీ,ఫిబ్రవరి 9(తెలుగు - వెలుగు):** 2026 మార్చి 31 నాటికి దేశంలో నక్సల్స్ అంతం అవుతారని, వారి కారణంగా దేశంలో ఏ పౌరుడూ ప్రాణం కోల్పోవలసి రాదని కేంద్ర హోమ్ శాఖ మంత్రి అమిత్ షా ఆదివారం సూచించారు. ఛత్తీస్‌గఢ్‌లో 31 మంది నక్సల్స్‌ను భద్రత బలగాలు అంతం చేసిన తరువాత అమిత్ షా ఈ విషయం చెప్పారు. '2026 మార్చి 31 లోగా దేశంలో నుంచి నక్సలిజాన్ని మేము పూర్తిగా తుడిచిపెట్టగలమన్న నా దృఢ సంకల్పాన్ని పునరుద్ఘాటిస్తున్నాను. ఆ తరువాత వివరాలు 2లో

## బీసీల జనాభా
# తగ్గించారు..

- రేవంత్ క్షమాపణ చెప్పాలి: కెటిఆర్



**హైదరాబాద్,ఫిబ్రవరి 9(తెలుగు - వెలుగు):** కాంగ్రెస్ ప్రభుత్వంపై మరోసారి మాజీ మంత్రి, బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ విరుచుకుపడ్డారు. సీఎం రేవంత్‌రెడ్డి బీసీలకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. ఆదివారం తెలంగాణ భవన్‌లో బీఆర్ఎస్ బీసీ ముఖ్య నేతలతో కెటిఆర్ సమావేశమయ్యారు. ఈ సందర్భంగా తాజా రాజకీయ పరిణామాలు, బీసీ కులగణన, స్థానిక సంస్థల్లో బీసీలకు 42శాతం రిజర్వేషన్ల సాధన కోసం చేపట్టాల్సిన చర్యలపై సమీక్షించారు. బీసీ సంబంధిత అంశాలపై బిఆర్ఎస్ త్వరలోనే కార్యాచరణ ప్రకటిస్తుందని కెటిఆర్ చెప్పారు.అనంతరం ఆయన మీడియాతో వివరాలు 2లో



# ఢిల్లీ సిఎంగా ఆతిశీ రాజీనామా

- ఆపద్ధర్మ సిఎంగా కొనసాగాలని ఎల్‌జి సూచన

**న్యూఢిల్లీ,ఫిబ్రవరి 9(తెలుగు - వెలుగు):** ఢిల్లీ శాసనసభ ఎన్నికల్లో ఆమ్ ఆద్మీ పార్టీ (ఆప్) హోరా పరాజయం పొందిన మరునాడు ఆదివారం ముఖ్యమంత్రి ఆతిశీ తన రాజీనామా పత్రాన్ని లెఫ్టినెంట్ గవర్నర్ (ఎల్‌జి) వికె సక్సేనాకు అందజేశారు. కల్కాజీ సీటును వివరాలు 2లో

# తెలంగాణ రైతులకు శుభవార్త..

- రేపు వాళ్లందరి ఖాతాల్లోకి డబ్బులు..!




**హైదరాబాద్,ఫిబ్రవరి 9(తెలుగు - వెలుగు):** తెలంగాణలో రైతులకు రేవంత్ రెడ్డి సర్కార్ అన్ని విధాలుగా అండగా నిలబడుతోంది. ఎన్నికల్లో ఇచ్చిన మాట ప్రకారం ఇప్పటికే రైతులకు రూ.2 లక్షల మేర రుణమాఫీ చేసిన రేవంత్ రెడ్డి ప్రభుత్వం.. ఇప్పుడు రైతు భరోసా పథకం కింద ఎకరానికి రూ.12 వేల చొప్పున పెట్టుబడి సాయం అందిస్తోంది. జనవరి 26వ తేదీ వివరాలు 2లో

## నేడు త్రివేణిసంగమంలో రాష్ట్రపతి పవిత్ర స్నానం..



**న్యూఢిల్లీ,ఫిబ్రవరి 9(తెలుగు - వెలుగు):** ప్రయాగ్‌రాజ్ మహాకుంభమేళాలో రాష్ట్రపతి ద్రౌపది ముర్ము సోమవారం పాల్గొంటున్నారు. గంగా-యమునా-సర్వసతీ పవిత్ర నదులు కలిసే త్రివేణి సంగమంలో పవిత్రస్నానం వివరాలు 2లో

## 13న యుఎస్ అధ్యక్షుడు
# ట్రంప్‌తో ప్రధాని మోడీ భేటీ

- వాణిజ్యం, రక్షణ రంగాలపై ప్రధానంగా చర్చ
- ఎలాన్ మస్క్‌తో కూడా మోడీ చర్చలకు అవకాశం



**న్యూఢిల్లీ,ఫిబ్రవరి 9(తెలుగు - వెలుగు):** ప్రధాని నరేంద్ర మోడీ వచ్చే వారం యుఎస్ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌తో సమావేశం అయినప్పుడు దిగుమతి టారిఫ్‌ల తగ్గింపు, యుఎస్ నుంచి మరింతగా ఇంధన శక్తి, రక్షణ పరికరాల కొనుగోలు గురించి చర్చించేందుకు సిద్ధమయ్యారని ఈ వ్యవహారం గురించి తెలిసిన భారతీయ అధికారులు తెలిపారు. ప్రధాని మోడీ ఈ నెల 12న వాషింగ్టన్ చేరుకోనున్నారు. ఆయన 13న ట్రంప్‌తో భేటీ కావచ్చు. ఎలాన్ మస్క్, ఇతర యుఎస్ వాణిజ్య ఉన్నతాధి కారులతో కూడా సమావేశాలను ప్రతిపాదించా రని,, కానీ ఏదీ ఇంకా నిర్ధారణ కాలేదని ఆ అధికారులు చెప్పారు.ఆ చర్చలు ప్రైవేట్‌వి కనుక తమ పేర్లు వెల్లడించవద్దని వారు మీడియాను కోరారు. ఇద్దరు అధినేతలు సమావేశం అయినప్పుడు 'టారిఫ్‌లపై మరింత తీవ్రంగా చర్చ జరగవచ్చు' అని న్యూఢిల్లీ భావిస్తున్నట్లు భారత విదేశాంగ శాఖ కార్యదర్శి విక్రమ్ మిస్రీ శుక్రవారం విలేకరులతో చెప్పారు. ట్రంప్ తన తొలి హయాంలో వాణిజ్య పరంగా తీసుకున్న చర్యలకు ప్రతిగా 2019లో యుఎస్ సరకులపై విధించిన కొన్ని టారిఫ్‌లను దశలవారీగా తొలగించేందుకు న్యూఢిల్లీ సిద్ధంగా ఉందని పేర్లు వెల్లడికి ఇష్టపడని అధికారులు సూచించారు. ప్రతీకార సుంకాల జాబితాలో నుంచి ఎనిమిది సరకులను భారత ప్రభుత్వం వివరాలు 2లో

## రియల్ ఎస్టేట్ వ్యాపారుల
# ఆత్మహత్యలకు మీరే బాధ్యులు

- రేవంత్ పై హరీశ్ ఫైర్



**హైదరాబాద్,ఫిబ్రవరి 9(తెలుగు - వెలుగు):** రియల్ ఎస్టేట్ వ్యాపారుల ఆత్మహత్యలకు రేవంతే కారణం ఆగ్రహించారు మాజీ మంత్రి హరీష్ రావు. రియల్ ఎస్టేట్ రంగంలో కాంగ్రెస్ డిజాస్టర్ అయిందని.. మొన్న కొంపల్లిలో రాయల్ ఎస్టేట్ వ్యాపారి వేణుగోపాల్ రెడ్డి ఆత్మహత్య, నేడు ఆదిభట్లలో నరసింహ గౌడ్ ఆత్మహత్య అంటూ ఆవేదన వ్యక్తం చేశారు.రైతన్నలు, నేతన్నలు, ఆటో డ్రైవర్లతో మొదలైన ఆత్మహత్యల పరంపర రియల్ ఎస్టేట్ రంగానికి చేరడం దురదృష్టకరం అంటూ వ్యాఖ్యానించారు. కాంగ్రెస్ పాలన పాపం అన్ని రంగాలకు శాపంగా మారింది. ఎంతోమంది కుటుంబాల్లో తీరని శోకాన్ని మిగుల్చుతున్నదని గతం ఎంతో ఘనం.. భవిష్యత్తు ప్రశ్నార్థకం.. అన్నట్లుగా హైదరాబాద్ రియల్ ఎస్టేట్ పరిస్థితిని మార్చింది కాంగ్రెస్ ప్రభుత్వం అంటూ ఫైర్ అయ్యారు.తెలంగాణ గ్రోత్ ఇంజన్ అయిన హైదరాబాద్ అభివృద్ధికి అడ్డుగా నిలిచింది కాంగ్రెస్ ప్రభుత్వమని గడిచిన వివరాలు 2లో



# బీజేపీ కొత్త అధ్యక్షుడు ఖరారు

## - ఊహించని నిర్ణయం..!!

**హైదరాబాద్,ఫిబ్రవరి 9(తెలుగు - వెలుగు):** తెలంగాణ రాజకీయాలు ఆసక్తి కరంగా మారుతున్నాయి. సీఎం రేవంత్ స్థానిక సంస్థల సమరానికి సై అంటున్నారు. ప్రభుత్వం పైన వ్యతిరేకత తమకు కలిసి వస్తుందని బీఆర్ఎస్ అంచనా వేస్తోం ది. ఇటు బీజేపీ నాయకత్వం ఈ సారి తెలంగాణ పైన ప్రత్యేకంగా ఫోకస్ చేసింది. కొత్త పార్టీ చీఫ్ నియామకం పైన నిర్ణయానికి వచ్చినట్లు తెలుస్తోంది. ఇప్పుడు దక్షిణాదిలో తెలంగాణ నుంచి తమ ఆపరేషన్ మొదలు పెట్టాలని బీజేపీ భావిస్తోంది. అందులో భాగంగా కీలక నిర్ణయాల ప్రకటనకు సిద్ధమైంది. ఢిల్లీ కసరత్తు తెలంగాణ బీజేపీకి నూతన అధ్యక్షుడి నియామకం పైన త్వరలోనే ప్రకటన రానుంది. ఇప్పటికే కసరత్తు పూర్తి చేసిన పార్టీ నాయకత్వం వచ్చే వారం అధికారికంగా వెల్లడించనుంది. ఢిల్లీ ఎన్నికలు, వివరాలు 2లో

# చిలుకూరు బాలాజీ ఆలయ ప్రధాన పూజారిపై దాడి..



**హైదరాబాద్,ఫిబ్రవరి 9(తెలుగు - వెలుగు):** హైదరాబాద్‌లోని సుప్రసిద్ధ చిలుకూరు బాలాజీ ఆలయ ప్రధాన పూజారి సీఎస్ రంగరాజన్‌పై దాడి జరిగింది. రంగరాజన్ ఇంట్లో ఉండగా కొందరు వ్యక్తులు దౌర్జన్యంగా లోపలికి ప్రవేశించి. రామరాజ్య స్థాపనకు మద్దతు ఇవ్వాలని బెదిరించారు. రంగరాజన్ నిరాకరి ంచడంతో అతనిపై దాడి చేశారు. తండ్రిపై దాడిని అడ్డుకునేం దుకు వచ్చిన రంగరాజన్ కుమారుడిని కూడా దుండగులు గా యపరిచారు. ఈ దాడిపై రంగరాజన్, చిలుకూరు ఆలయ మేనే జింగ్ కమిటీ చైర్మన్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. దాడికి పాల్ప డినవారిపై చట్టపరమైనచర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

# స్థానిక సంస్థల ఎన్నికలలో నోటా



**హైదరాబాద్,ఫిబ్రవరి 9(తెలుగు - వెలుగు):** స్థానిక సంస్థల ఎన్నికలు ఏకగ్రీవాలకు చెక్ పెట్టిందట ఎన్నికల సంఘం. స్థానిక సంస్థల ఎన్నికలు ఏకగ్రీవాలు చేయాలన్న సర్కారు కి షాక్ ఇచ్చింది ఎన్నికల సంఘం.ఏకగ్రీవాలకు ఎన్నికల సంఘం చెక్ పెడుతూ.. నోటాతో పోటీ పెట్టనుందట ఎన్నికల సంఘం.స్థానిక సంస్థల ఎన్నికల్లో ఏకగ్రీవాలు లేకుండా ఒక్క నామినేషన్ నమోదైనా నోటాను రెండో పోటీదారుగా పేర్కొంటూ ఎన్నిక నిర్వహించేందుకు ఈసీ ప్రతిపాదనలు సిద్ధం చేస్తోందని వార్తలు వస్తున్నాయి. రాష్ట్ర ఎన్నికల సంఘం ఏకగ్రీవాలపై కీలక నిర్ణయం తీసుకోనున్నట్లు తెలుస్తోంది.దీనిపై ఈనెల 12న రాజకీ య పార్టీలతో చర్చించనుంది. అయితే పార్టీలు ఓకే చెప్పినా ప్రభుత్వం దీనికి అంగీకరిస్తుందా అనేది చూడాల్సి ఉందని అంటున్నారు. దీనిపై ఇంకా వివరాలు తెలియాల్సి ఉంది.

# ఛత్తీస్‌గఢ్ ఎన్‌కౌంటర్‌లో 31 మంది నక్సల్స్ హతం

(మొదటి పేజీ తరువాయి)

వ్యతిరేక కార్యక్రమంపై వేర్వేరు భద్రత దళాల సంయుక్త బృందం వెళ్లినప్పుడు ఇంద్రావతి నేషనల్ పార్క్ ప్రాంతంలో ఒక అడవిలో తాజా కాల్పుల పోరు చోటు చేసుకుందని బస్తర్ రేంజ్ పోలీస్ ఇన్‌స్పెక్టర్ జనరల్ పి సుందర్ రాజ్ వెల్లడించారు.'ఈ ఎన్‌కౌంటర్‌లో 31 మంది నక్సలైట్లు హతులయ్యారు' అని ఆయన తెలిపారు. ఘటన ప్రదేశం నుంచి భారీ స్థాయిలో ఆయుధాలు, పేలుడు వస్తువులను కూడా స్వాధీనం చేసుకున్నట్లు ఆయన తెలియజేశారు. ఇద్దరు భద్రత సిబ్బంది రాష్ట్ర పోలీస్ జిల్లా రిజర్వ్ గార్డ్ (డిఆర్‌జి)కి చెందిన ఒకరు, ప్రత్యేక టాస్క్ ఫోర్స్ (ఎస్‌టిఎఫ్)కు చెందిన మరొకరు కూడా ఈ కాల్పుల పోరులో మరణించినట్లు, మరి ఇద్దరు సిబ్బంది గాయపడినట్లు ఆయన చెప్పారు.క్షతగాత్రులైన ఇద్దరు జవాన్లకు ప్రాణాపాయం తప్పిందని, వారిని చికిత్స నిమిత్తం మెరుగైన వైద్య కేంద్రానికి హెలికాప్టర్‌లో తరలిస్తున్నారని ఆయన తెలిపారు. అదనపు భద్రత సిబ్బందిని ఆ ప్రదేశానికి హుటాహు టిని తరలించినట్లు, ఆ ప్రాంతంలో గాలింపు కొనసాగుతున్నట్లు ఆయన చెప్పారు. ఈ ఏడాది ఛత్తీస్‌గఢ్‌లో ఎన్‌కౌంటర్‌లలో మరణించిన 81 మంది నక్సలైట్లలో 65 మంది ఏడు జిల్లాలతో కూడిన బస్తర్ డివిజన్‌లో హతమయ్యారు. నిరుడు ఛత్తీస్‌గఢ్‌లో వేర్వేరు ఎన్‌కౌంటర్లలో భద్రత బలగాలు 219 మంది నక్సలైట్లను మట్టుబెట్టాయని పోలీసులు తెలియజేశారు.

# బీసీల జనాభా తగ్గించారు..

(మొదటి పేజీ తరువాయి)

మాట్లాడుతూ.. 'కులగణనలో ఐదున్నర శాతం జనాభాను తగ్గించారు. దాదాపు 22 లక్షల మంది ఉన్న వారిని లేనట్లు చిత్రీకరించారు. బీసీల జనాభాను తగ్గించారు. కులగణన పూర్తిగా తప్పుల తడక. కులగణన చిత్తుకాగితంతో సమానమని కాంగ్రెస్ ఎమ్మెల్సీ తగులబెట్టారు. బీసీలకు అన్యాయం చేసి తప్పించుకునే ప్రయత్నం చేయవద్దు. రిజర్వేషన్లు 42 శాతమని బీసీ డిక్లరేషన్‌లో చెప్పిన విధంగా మాట నిలబెట్టుకోవాలి. అసెంబ్లీలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ బిల్లు పెట్టాలి. గతంలో బీసీలకు 50శాతానికి పైగా రిజర్వేషన్లు ఇచ్చాం. అసెంబ్లీ, ఎంపీ, స్థానిక ఎన్నికల్లో అత్యధిక సీట్లు కేటాయించాం' అని కెటిఆర్ చెప్పారు.

# రియల్ ఎస్టేట్ వ్యాపారుల ఆత్మహత్యలకు మీరే బాధ్యులు

(మొదటి పేజీ తరువాయి)

ఏడాదిన్నరగా హైదరాబాద్ రియల్ ఎస్టేట్ రంగం కుదేలైందని పలు సర్వే సంస్థలు స్పష్టం చేస్తున్నా రాష్ట్ర ప్రభుత్వం ఏలాంటి నష్ట నివారణ చర్యలు తీసుకోకపోవడం సిగ్గుచేటు అంటూ నిప్పు లు చెరిగారు.నిజాన్ని దాచిపెడు తూ హైదరాబాద్ రియల్ ఎస్టే ట్ రంగం అభివృద్ధి దిశలో వెళ్తుంది అంటూ మేకపోతు గాం భీర్యం ప్రదర్శించడం తప్ప చేస్తుందేమీ లేదన్నారు హరీష్ రావు.

# బీజేపీయేతర రాష్ట్రాలపై కేంద్రం చిన్న చూపు

(మొదటి పేజీ తరువాయి)

తెలంగాణ కేంద్రంగా మారుతోంది. ఇటీవల దావోస్ ప్రపంచ ఆర్థిక వేదిక సదస్సులో రాష్ట్రానికి రూ.1.82 లక్షల కోట్ల విలువైన పెట్టుబడులు వచ్చాయి.పారిశ్రామిక రంగం అభివృద్ధితో పాటు అన్ని వర్గాలకు సంక్షేమాన్నీ సమర్థవంతంగా అమలు చేస్తున్నాం. ముఖ్యంగా రైతులకు 24 గంటలు ఉచిత విద్యుత్ సరఫరా, ఎకరాకు రూ.12 వేలు రైతు భరోసా, భూమి లేని కుటుంబాలకు ఏడాదికి రూ.12 వేలు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా ఇస్తున్నాం. పంటలకు కనీస మద్దతు ధరతో పాటు క్వింటాకు రూ.500 బోనస్ ఇస్తున్నాం.దేశంలోనే రైతులకు రూ.2 లక్షల వరకు రుణమాఫీ చేసిన ఏకైక రాష్ట్రం తెలంగాణ. 25 లక్షల రైతు కుటుంబాలకు రూ.21 వేల కోట్ల రుణ మాఫీ చేశాం. సామాజిక న్యాయం కాంగ్రెస్ పార్టీ విధానం. సమగ్ర కుల సర్వే చేసిన తొలి రాష్ట్రం తెలంగాణ. సుప్రీంకోర్టు తీర్పు మేరకు ఎస్సీ వర్గీకరణను అమలుకు పూనుకున్న తొలి రాష్ట్రం కూడా తెలంగాణే.ఈ అంశాలను అసెంబ్లీలో ప్రవేశపెట్టిన ఫిబ్రవరి 4వ తేదీని ఏటా 'తెలంగాణ సామాజిక న్యాయ దినోత్సవం'గా జరుపుకుంటాం. జనాభా దామాషా ప్రకారం బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీలకు వనరులు సమకూర్చుతాం. సుపరిపాలన ఏడాదిలోనే ఎంత మార్పు తెస్తుందనేందుకు తెలంగాణలోని కాంగ్రెస్ ప్రభుత్వం ఒక ఉదాహారణ.కేంద్ర ప్రభుత్వ తాజా ఆర్థిక సర్వే నివేదిక ప్రకారం అతి తక్కువ ద్రవ్యోల్బణం ఉన్న రాష్ట్రం తెలంగాణ. తలసరి ఆదాయంలోనూ ప్రథమ స్థానంలో ఉన్నాం. తెలంగాణ ఒక ట్రిలియన్ డాలర్ ఆర్థిక వ్యవస్థ అయితే అది భారతదేశ వృద్ధికి ప్రయోజనం కాదా? మరి కేంద్ర ప్రభుత్వం రాష్ట్రాలకు అండగా ఎందుకు ఉండటం లేదు? ప్రత్యేకించి దక్షిణాది రాష్ట్రాలు, బీజేపీయేతర ప్రభుత్వాలు ఉన్న రాష్ట్రాలకు కేంద్రం ఎందుకు మద్దతుగా నిలవడం లేదు?" అని ముఖ్యమంత్రి ప్రశ్నించారు.

# 2026 మార్చి 31 తరువాత నక్సలిజం అంతం

(మొదటి పేజీ తరువాయి)

నక్సలిజం కారణంగా దేశంలో ఏ పౌరుడూ ప్రాణం కోల్పోవలసి రాదు' అని అమిత్ షా 'ఎక్స్'లో హిందీ పోస్ట్‌లో తెలిపారు.భారత్‌ను నక్సల్ రహితంగా చేసే దిశగా భద్రత దళాలు ఛత్తీస్‌గఢ్ బీజాపూర్‌లో భారీ విజయం సాధించారని హోమ్ శాఖ మంత్రి తెలిపారు. ఆ ఘటనలో 31 మంది నక్సలైట్లు హతమయ్యారని, భారీ ఎత్తున ఆయుధాలు, పేలుడు వస్తువులు స్వాధీనం చేసుకున్నారని ఆయన తెలిపారు. 'మానవాళి వ్యతిరేక నక్సలిజాన్ని అంతం చేసే యత్నం'లో భద్రత దళాలు తమ ధీర జవాన్లు ఇద్దరిని కూడా కోల్పోయాయని, ఆ హీరోలకు దేశం సదా రుణపడి ఉంటుందని అమిత్ షా తెలిపారు. 'అమరులైన జవాన్ల కుటుంబాలకు నా హృదయపూర్వకక సంతాపం తెలియజేస్తున్నాను' అని అమిత్ షా తన పోస్ట్‌లో పేర్కొన్నారు.

# తెలంగాణ రైతులకు శుభవార్త..

(మొదటి పేజీ తరువాయి)

నుంచే ఈ పథకాన్ని ప్రారంభించిన ప్రభుత్వం ముందుగా 563 గ్రామాల్లోని రైతుల ఖాతాల్లోకి డబ్బులు జమ చేయగా.. రెండో విడతగా ఎకరం సాగు భూమి ఉన్న రైతులకు పెట్టుబడి కోసం ఫిబ్రవరి 5వ తేదీన నిధులు విడుద చేసిన ప్రభుత్వం.. అన్నదాతల అకౌంట్లో డబ్బు జమ చేసింది. అయితే.. ఈ క్రమంలోనే మరో శుభవార్త వినిపించింది ప్రభుత్వం.ఇప్పటివరకు కేవలం ఎకరం ఉన్న రైతులకు ఖాతాల్లోనే డబ్బులు జమ చేయగా.. ఇక రేపటి నుంచి రెండు ఎకరాలున్న అన్నదాతల అకౌంట్లలోకి రైతు భరోసా డబ్బులు జయ చేయనున్నట్టు తెలిపింది. గతంలో మాదిరిగానే.. ముందు ఎకరా ఉన్న రైతులకు ఆ తర్వాత రెండు, మూడు ఎకరాలు ఇలా విడతల వారిగా రైతు భరోసా సాయం అందించనుంది ప్రభుత్వం. ఈ మేరకు.. రేపటి నుంచి రెండు ఎకరాలున్న రైతులకు ఎకరాకు రూ.6 వేల సాయాన్ని అందించనున్నట్టు తెలుస్తోంది.అయితే.. ఇప్పటివరకు మొత్తం 17.03 లక్షల మంది రైతుల ఖాతాల్లో డబ్బులు జమ చేసినట్లు వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు వెల్లడించారు. తొలి విడతలో 563 గ్రామాల్లోనే నిధులు విడుదల చేయగా.. తాజాగా రెండో విడత కింద రాష్ట్రవ్యాప్తంగా ఎకరం వరకు సాగులో ఉన్న భూముల ఎకరాకు రూ.6 వేల చొప్పున నిధులు విడుదల చేసినట్లు తెలిపారు. అత్యధికంగా నల్గొండ జిల్లాలో 1.55 లక్షల మందికి, సిద్దిపేట జిల్లాలో 1.20 లక్షలు , మెదక్ జిల్లాలో 1.15 లక్షలు , సంగారెడ్డి జిల్లాలో 1.15 లక్షల మంది రైతుల ఖాతాల్లో డబ్బులు జమ చేసినట్లు పేర్కొన్నారు.రైతు భరోసా పంట పెట్టుబడి సాయం కింద జనవరి 27 నుంచి ఫిబ్రవరి 6వ తేదీ వరకు మొత్తంగా 21,45,330 మందికి రూ.1,126 కోట్లు జమ చేసినట్లు రేవంత్ రెడ్డి సర్కార్ స్పష్టం చేసింది. ఫిబ్రవరి 05న ఒక్కరోజే ఎకరం వరకు సాగు చేస్తున్న 17.03 లక్షల రైతుల ఖాతాల్లో రూ.6 వేల చొప్పున నిధులు జమ చేసినట్టు అధికారులు తెలిపారు. కాగా పలు జిల్లాల్లో ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్ ఉన్నప్పటికీ.. రైతు భరోసా అనేది ఆన్‌గోయింగ్ పథకం కాబట్టి ఈసీ కూడా ఎలాంటి అభ్యంతరం చెప్పలేదని తెలుస్తోంది. దీంతో.. రైతులకు భరోసా సాయం అందటంతో ఎలాంటి అడ్డంకి ఉండదని భావిస్తున్నారు.

# రాష్ట్రంలోకి డేంజర్ వైరస్... తొలి మరణం నమోదు



**హైదరాబాద్,ఫిబ్రవరి 9(తెలుగు - వెలుగు):** అన్నంత పనీ అయింది. రాష్ట్రంలోకి డేంజర్ వైరస్ గా పిలిచే గిలియన్ బార్ సిండ్రోమ్ వైరస్ ప్రవేశించింది. ఈ వైరస్ బారిన పడి ఓ మహిళ మృతిచెందడం రాష్ట్రవ్యాప్తంగా కలకలం రేపుతోంది. సిద్ధిపేట సమీపంలోని సీతారాంపల్లికి చెందిన ఓ వివాహిత నెల రోజుల క్రితం నరాల నొప్పులతో ఆస్పత్రిలో చేరింది. దీంతో ఆమెను కుటుంబ సభ్యులు సమీపంలోని ఆస్పత్రికి తరలించారు. ఆ తర్వాత హైదరాబాద్ లోని నిమ్స్ తో పాటు పలు ప్రైవేట్ ఆస్పత్రుల్లో తిప్పారు. రూ. లక్షలు ఖర్చు చేశారు. అయినా ఫలితం దక్కలేదు. దీంతో ఆమె నిన్న చికిత్స పొందుతూ మృతి చెందింది. మహిళ మరణంతో రాష్ట్ర ప్రభుత్వం అప్రమత్తమైంది. ఏంటి ఈ వైరస్..?: ఈ వైరస్ పేరు గులియన్ బారే సిండ్రోమ్. ఈ గులియన్ బారే సిండ్రోమ్ వైరస్ బారినపడిన వారికి ఒళ్లంతా తిమ్మిరిగా అనిపించడం, కండరాలు బలహీనంగా మారడం, డయేరియా,పొత్తి కడుపు నొప్పి, జ్వరం,వాంతులు కావడం లాంటి లక్షణాలు ఉంటాయని వైద్యులు చెబుతున్నారు. కలుషిత ఆహారం, నీటి ద్వారా ఆ బ్యాక్టీరియా సోకుతుందని వైద్యులు చెబుతున్నారు. అయితే, ప్రజలు భయాందోళన చెందాల్సిన అవసరం లేదని, జీబీఎస్ అంటువ్యాధి కాదని చికిత్సతో నయం చేయవచ్చని వైద్యులు వెల్లడించారు. "ఓవర్ యాక్షన్ చెయ్యొద్దు.. హైకోర్టు న్యాయవాదికి హైడ్రా కమిషనర్ వార్నింగ్ " గత కొన్ని రోజులుగా మహారాష్ట్రలో గులియన్ బారే సిండ్రోమ్ (జీబీఎస్) కేసులు నమోదవ్వడం ఆందోళనకు గురి చేస్తోంది.ఇప్పటికే అక్కడ వందల మందికి పైగా ఈ వైరస్ సోకింది.

# 13న యుఎస్ అధ్యక్షుడు ట్రంప్‌తో ప్రధాని మోడీ భేటీ

(మొదటి పేజీ తరువాయి)

తొలగించింది. కానీ 20 సరకులకు ఇంకా అధిక సుంకాలు వర్తిస్తున్నాయి.మార్కెట్ సదుపాయంపై కొన్ని సమస్యలకు సంబంధించి యుఎస్‌తో పరిమిత వాణిజ్య ఒప్పందాన్ని చర్చించేందుకు కూడా భారత్ సుముఖంగా ఉన్నదని, ట్రంప్ తొలి హయాంలో అటువంటి ఒప్పందం కోసం భారత్ విఫల యత్నంచేసిందని ఆ అధికారులు తెలిపారు. మరింత సమాచారం కోసం మీడియా పంపిన ఇమెయిల్స్‌కు భారత విదేశాంగ మంత్రిత్వశాఖ, వాణిజ్య. పరిశ్రమల మంత్రిత్వశాఖ వెంటనే స్పందించలేదు. ట్రంప్ అధ్యక్ష బాధ్యతలు చేపట్టిన తరువాత ఆయనను సంతుష్టిడిని చేసేందుకు ఆయన ప్రధాన అజెండాకు కీలకమైన పలు చర్యలను మోడీ ప్రభుత్వం ఇప్పటికే తీసుకున్నది. ఆధునిక మోటార్‌బైక్‌లతో సహా దిగుమతి సుంకాలపై భారత్ క్రితం వారం తన బడ్జెట్‌లో గణనీయమైన కోతలు విధించింది. ఆ సుంకాలు హార్లీ డేవిడ్‌సన్ ఇన్‌కార్పొరేటెడ్ వంటి యుఎస్ సంస్థలను ప్రభావితం చేస్తాయి. భారత అధిక దిగుమతి సుంకాల వల్ల నష్టానికి గురవుతున్న యుఎస్ వాణిజ్యానికి ఒక ఉదాహరణగా హార్లీని ట్రంప్ తరచు ఉటంకిస్తున్నారు.

# ఢిల్లీ సిఎంగా ఆతిశీ రాజీనామా

(మొదటి పేజీ తరువాయి)

నిలబెట్టుకున్న ఆతిశీ రాజ్ నివాస్‌లో సక్సేనాకు తన రాజీనామా లేఖను అందజేసినట్లు అధికారులు వెల్లడించారు. కొత్త ప్రభుత్వం ఏర్పడేంత వరకు పదవిలో కొనసాగవలసిందిగా ఆతిశీని సక్సేనా కోరినట్లు ఎల్‌జి కార్యాలయం తెలియజేసింది. ప్రధాని నరేంద్ర మోడీ విదేశీ పర్యటన నుంచి తిరిగి వచ్చిన తరువాత వచ్చే వారం ప్రభుత్వం ఏర్పాటుకు అవకాశం ఇవ్వాలని బిజెపి కోరవచ్చునని పార్టీ నేతలు సూచించారు.'లెఫ్టినెంట్ గవర్నర్ వికె సక్సేనా సిఎం ఆతిశీ రాజీనామా పత్రాన్ని అందుకున్నారు. కొత్త ప్రభుత్వం ఏర్పడేంత వరకు తన పదవిలో కొనసాగవలసిందిగా ఆమెను ఆయన కోరారు' అని ఢిల్లీ రాజ్ నివాస్ తన అధికార 'ఎక్స్' వేదిక నుంచి పోస్ట్‌లో వివరించింది. ఎల్‌జి శనివారం ఢిల్లీ శాసనసభను రద్దు చేశారు. 70 అసెంబ్లీ సీట్లలోకి 48 సీట్లు గెలుచుకున్న బిజెపి సుమారు 27 ఏళ్ల తరువాత ఢిల్లీలో అధికారంలోకి తిరిగి వచ్చింది. ఆప్ 22 సీట్లు గెలుచుకున్నది. ఈ నెల 5న జరిగిన ఎన్నికల్లో కాంగ్రెస్‌కు ఒక్క సీటు కూడా దక్కలేదు. అవినీతి ఆరోపణల నేపథ్యంలో ఆప్ కన్వీనర్ అర్వింద్ కేజ్రీవాల్ సిఎం పదవికి రాజీనామా చేసిన తరువాత నిరుడు సెప్టెంబర్‌లో ఆతిశీ సిఎం పదవిని అధిష్ఠించారు. తమ పార్టీ ఢిల్లీలో 'నిర్మాణాత్మక ప్రతిపక్ష' పాత్ర పోషిస్తుందని ఆప్ అధికార ప్రతినిధి ప్రియాంక కక్కర్ ఆదివారం తెలిపారు.

# నేడు త్రివేణిసంగమంలో రాష్ట్రపతి పవిత్ర స్నానం..

(మొదటి పేజీ తరువాయి)

చేస్తారు. రాష్ట్రపతి కార్యాలయం ఆదివారంనాడు ఒక అధికారిక ప్రకటనలో ఈ విషయం తెలియ జేసింది. 13 పుష్య పౌర్ణమి సందర్భంగా ప్రారంభమైన మహాకుంభ్ మేళా ఫిబ్రవరి 26న మహాశివ రాత్రి పర్వదినం వరకూ కొనసాగుతుంది.8 గంటల పర్యటన : మహాకుంభ్ మేళాలో రాష్ట్రపతి ద్రౌపతి ముర్ము పర్యటన సుమారు 8 గంటల సేపు జరుగుతుంది. పలు ఆధ్యాత్మిక కార్యక్రమాల్లోనూ పాల్గొంటారు. తొలుత సంగమ స్నానం, అనంతరం అక్షయ్‌వత్, బడే హనుమాన్ ఆలయాల్లో పూజ, దర్శనంలో పాల్గొంటారు. రాష్ట్రపతి పర్యటనలో ఆమె వెంట ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ ఉంట ారు. రాష్ట్రపతి తమ పర్యటనలో భాగంగా డిజిటల్ కుంభ్ అనుభవ్ సెంటర్‌ను సందర్శిస్తారు. రాష్ట్రపతి మహాకుంభ్ పర్యటన సందర్భంగా భద్రతా ఏర్పాట్లను కట్టుదిట్టం చేశారు. సాయంత్రం 5.45 గంటలకు ప్రయాగ్‌రాజ్ నుంచి రాష్ట్రపతి తిరిగి ఢిల్లీకి బయలుదేరుతారు. మహాకుంభ్ మేళా ఆదివా రంతో 26 రోజులు పూర్తి చేసుకోగా, ఇంతవరకూ 42 కోట్ల మందికి పైగా భక్తులు సందర్శించారు.

# బీఆర్‌ఎస్ ఆధ్వర్యంలో త్వరలో బీసీ సభ

**హైదరాబాద్,ఫిబ్రవరి 9(తెలుగు - వెలుగు):** బీఆర్‌ఎస్ ఆధ్వర్యంలో త్వరలో బీసీ సభ నిర్వహిస్తామని ఆ పార్టీ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ ప్రకటించారు. ఈ బీసీ సభకు ముఖ్య అతిథిగా బీఆర్‌ఎస్ అధినేత, మాజీ సీఎం కేసీఆర్ హాజరవుతారన్నారు. కామారెడ్డిలో కాంగ్రెస్ పార్టీ బీసీ డిక్లరేషన్ ప్రకటించిన చోటే ఈ సభను నిర్వహిస్తామని ఆయన స్పష్టం చేశారు. ఆదివారం హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో ఆ పార్టీలోని బీసీ నేతలతో మాజీ మంత్రి కేటీఆర్ సమావేశమయ్యారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ.. బీఆర్‌ఎస్ బీసీ నేతల సమావేశంలో మాట్లాడి దీనిపై ఓ నిర్ణయం తీసుకుంటామన్నారు.కుల గణన మళ్లీ చేయాలని బీఆర్‌ఎస్ పార్టీ అభిప్రాయపడుతోందని తెలిపారు. స్థానిక సంస్థల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అమలు చేయాలని తాము డిమాండ్ చేస్తున్నట్లు ఈ సందర్భంగా ఆయన ప్రకటించారు. బీసీలకు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీల అమలుకై మండల కేంద్రాల్లో బీఆర్‌ఎస్ పార్టీ ప్రెస్ మీట్లు పెడుతోందన్నారు.

# బీజేపీ కొత్త అధ్యక్షుడు ఖరారు

(మొదటి పేజీ తరువాయి)

పార్లమెంట్ బడ్జెట్ సమావేశాల వేళ పార్టీ నాయకత్వం నిర్ణయం ప్రకటనలో ఆలస్యం జరుగు తున్నట్లు తెలుస్తోంది. తాజాగా ఢిల్లీలో అధికారంలోకి వచ్చిన బీజేపీ ఇప్పుడు తెలంగాణ నుంచే దక్షిణాది రాష్ట్రాల ఆపరేషన్ మొదలు పెట్టేందుకు సిద్దమైంది. అందులో భాగంగా తెలంగాణలో సామాజిక సమీకరణాల ఆధారంగా నిర్ణయాలు తీసుకుంటోంది. సామాజిక సమీకరణాలు తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల సమయంలో బీజేపీ బీసీ సీఎం నినాదం తీసుకొచ్చింది. అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ 8 స్థానాలు దక్కించుకుంది. పార్లమెంట్ ఎన్నికల్లోనూ అనూహ్యంగా ఎనిమిది సీట్లు దక్కటంతో తెలంగాణ పైన పట్టు చిక్కినట్లు భావిస్తున్న పార్టీ నాయకత్వం..పార్టీ రాష్ట్ర అధ్యక్షుడి విషయంలో ఆచితూచి వ్యవహరిస్తోంది. బండి సంజయ్ ను తప్పించి ఆ స్థానంలో కిషన్ రెడ్డికి బాధ్యతలు అప్పగించిన తరువాత చోటు చేసుకున్న పరిణామాలతో ఇప్పుడు మరింత అలర్ట్ అవుతోంది. తెలంగాణ అసెంబ్లీ ఎన్నికలు.. జమిలి ఎన్నికలను పరిగణలోకి తీసుకొని కసరత్తు పూర్తి చేసింది. అధ్యక్షుడితో పాటుగా పార్టీలో కీలక మార్పులకు సమాయత్తం అయినట్లు ఢిల్లీ వర్గాల సమాచారం. బీసీ వర్గానికే ఇక, పార్టీలో పలు జిల్లాల్లో నాయకుల మధ్య సమన్వయ లోపం ఉన్నట్లు పార్టీ గుర్తించింది. దీంతో, అందరినీ కలుపుకొని ముందుకెళ్లే నేతకు పార్టీ అధ్యక్ష బాధ్యతలు కేటాయించాలని డిసైడ్ అయింది. అధ్యక్షుడి ముదిరాజ్ వర్గానికి చెందిన ఎంపీ ఈటల రాజేందర్ పేరు ఖరారైనట్లు ప్రచారం సాగుతోంది. అయితే, ఈటెల రేపు ప్రకటన సమయంలో సీనియర్లు తుది ప్రయత్నాలు చేస్తున్నారు. అనూహ్యంగా మురలీధర్ రావు, డీకే అరుణ పేర్లు తెర మీదకు వచ్చాయి. కేంద్ర మంత్రిగా కిషన్ రెడ్డి.. అసెంబ్లీ ఫ్లోర్ లీడర్ గా ఏలేటి మహేశ్వర్ రెడ్డి ఉండటంతో ఇప్పుడు రెడ్డి వర్గానికి అవకాశం ఉండదనే అభిప్రాయం వినిపిస్తోంది. దీంతో, బీసీ వర్గానికే అధ్యక్ష పదవి ఖాయమైనా.. రేసులో ఉన్న సీనియర్లకు ఎలాంటి బాధ్యతలు అప్పగిస్తారనేది పార్టీలో ఉత్కంఠ పెంచుతోంది.



# మహామృత్యుంజయ లక్ష జపయజ్ఞం మహోత్సవ కరపత్రికను ప్రారంభించిన కాంగ్రెస్ నాయకులు పులిమామిడి రాజు

**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి:** సదాశివపేట పట్టణంలోని పులిమామిడి రాజు నివాసానికి శ్రీ దత్తగిరి మహారాజ్ ఆశ్రమము నుండి శ్రీశ్రీ108 వైరాగ్య శిఖామణి అవధూత గిరి మహారాజ్ విచ్చేసి శ్రీశైలంలో జరిగేటటువంటి శ్రీ నరసింహ సరస్వతి స్వాములు శివునిలో ఐక్యమైన దినోత్సవ శోభాయాత్ర మరియు మహా మృత్యుంజయ లక్ష జపయజ్ఞంనకు సంబంధించిన కరపత్రికను రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు పులిమామిడి రాజు కరకమలములకచే ప్రారంభించడం జరిగింది. ఇట్టి కార్యక్రమానికి శ్రీ శ్రీ శ్రీ అవధూత గిరి మహారాజ్ ఇట్టి మహోత్సవానికి కాంగ్రెస్ నాయకులు పులిమామిడి రాజును ముఖ్య అతిథులుగా ఆహ్వానించారు. తేది :12-02- 2025 మంగళవారం రోజున ఉ. 8:00 గం. లకు అభిషేకం, ఉ. 10.30 నిమిషాలకు మహా మృత్యుంజయ జపయజ్ఞం, తేది: 13-02-2025 బుధవారం మాఘ కృష్ణ పాద్యమి రోజున ఉ.4.30 నిమిషాలకు పాతాళ



గంగలో గంగ పూజలు, హారతి, జలకలశములతో పీఠాధిపతులు, మహాత్ములు, భక్తులు, భజనలు చేస్తూ శోభాయాత్ర నిర్వహించబడును. తదుపరి మల్లికార్జున స్వామి వారి అభిషేకం, దర్శనం, ఉ. 10.30 నిమిషాలకు ఆధ్యాత్మిక ధర్మసభ తదుపరి ప్రసాద వితరణ జరుగును. ఈ కార్యక్రమానికి విశిష్ట అతిథులు విచ్చేయుచున్నారు. ఇట్టి సందర్భంగా పులిమామిడి రాజు



మాట్లాడుతూ ఇట్టి దైవ సంకల్పిత కార్యక్రమానికి భక్తులు వేల సంఖ్యలో పాల్గొని ఈ మహా మృత్యుంజయ లక్ష జపయజ్ఞ కార్యక్రమాన్ని విజయవంతం చేయవలసిందిగా పిలుపునిచ్చారు. ఇట్టి కార్యక్రమంలో పులిమామిడి మమత, మనోజ్, పూజారులు శ్రీశైలం, వీరేష్ , రాగం అనిల్, ఆనంద్, తాలెల్మ రాము, అఖిల్, సోమశంకర్ పిఎంఆర్ యువసేన నాయకులు పాల్గొన్నారు.

# బడ్జెట్లో రాష్ట్రానికి నిధులు కేటాయించకుండా కేంద్రం వివక్ష గెలిస్తే సంబరాల, సిగ్గు లేదా..?

- కాంగ్రెస్ పార్టీ సీనియర్ మోస్ట్ నాయకులు యాదగిరి,శంకర్

**వికారాబాద్ జిల్లా బంట్వారం మండలం తెలుగు వెలుగు ప్రతినిధి జనవరి : 30 బంట్వారం:** కేంద్ర ప్రభుత్వం బడ్జెట్ విడుదలలో నిధులు కేటాయిం చకుండా ఎందుకు వివక్ష చూపుతుందని రాష్ట్ర, కాంగ్రెస్ పార్టీ సీనియర్ మోస్ట్ ,నాయకులు, యాదగిరి,శంకర్ యాదవ్,ఆదివారం రోజు, ఒక ప్రకటన తెలిపారు, అనంతరం ఈ సందర్భంగా వాళ్లు మాట్లాడుతూ బిజెపి పార్టీ నాయకులు ఢిల్లీలో గెలిస్తే సంబరాలు చేసుకుంటున్నారు, పార్లమెంటులో బడ్జెట్ సమావేశాలలో తెలంగాణలో ఎనిమిది మంది ఎంపీలు ఉన్న, కేంద్ర మినిస్టర్ లో ఉన్న తెలంగాణకు, ఏమిచ్చిన్రు తెలంగాణ పైన బిజెపి పార్టీ నాయకులకు ప్రేమ లేదు,కనీసం సవితి తల్లి ప్రమానైనా



చూపిస్తే,బాగుండేది ఇక్కడ ఉన్న బిజెపి పార్టీ నాయకులు నమ్ముకుని 8 మంది ఎంపీలను గెలిపించిన, దృష్టిలో పెట్టుకొని తెలంగాణకు బడ్జెట్లో ఏమైనా బడ్జెట్ కేటాయిస్తే బాగుండేది కానీ బిజెపి ప్రభుత్వం తెలంగాణకు ఇచ్చింది గుండు సున్నా గాడిద గుడ్డు.ఒక్క బిజెపి పార్టీ నాయకుడైన తెలంగాణకు బడ్జెట్ ఎందుకు కేటాయించలేదని, ఒకరైన ప్రెస్ మీట్ లు పెట్టి అడిగారా, ఎక్కడో ఢిల్లీలో గెలిస్తే ,సంబరాలు చేసుకోవడం ఎంతవరకు సహజమని కుల గణనను చేసిన ఏకైక రాష్ట్రం తెలంగాణ అన్నారు. చట్ట సభలలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు చారిత్రాత్మకం అన్నారు. ఎస్సీ కుటుంబాలలో వెలుగులు నింపిక సిఎం రేవం త్రెడ్డి అని చెప్పారు. ఇటీవల కేంద్రం విడుదల చేసిన బడ్జెట్లో రాష్ట్రానికి నిధులు ఇవ్వకుండా వివక్షతకు గురి చేశా రని తెలిపారు. దమ్మున్న మా నాయకుడు రేవంత్రెడ్డి బీసీల పై. అనగారిన వర్గాలకు అసెంబ్లీలో బిల్లు పెట్టి అందరికి రిజర్వేషన్లు చేశారని ధీమా వ్యక్తం చేశారు. ఆరు హామీలలో ఒకోక్కటిగా అమలు చేస్తున్నారని గుర్తు చేశారు.రైతు లకు ఖాతాలలో డబ్బులు జమా అవుతున్నాయని అన్నారు. అంతకు మందు ముఖ్యమంత్రి రేవంత్రెడ్డి చిత్ర పటా నికి పాలాభిషేకం చేశారు.

## అంగరంగ వైభవంగా మహా శివ పడిపూజ కార్యక్రమం



**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి:** శివ మహా పడి పూజ.......ద్వాదశ జ్యోతరిలింగ శివ మహా పడి పూజ గంజి వెనుక శ్రీ శివ పంచముఖి హనుమాన్ మందిరిలో ఘనంగా జరగడం జరిగింది. ఉదయం-రుద్రఅభిషేకం,నమ్మకం చామకం మరియు లింగష్టం జరగడం జరిగింది. మధ్యాహ్నం 12 గంటలకు 12 జ్యోతరిలింగ్ ద్వియా జ్యోతి వెలిగిచడం జరిగింది.అన్నప్రసాదం కార్యక్రమం కూడా జరగడం జరిగింది.ఈ కార్యక్రమంలో 350 శివ స్వాములు మరియు భక్తులు పాల్గొనారు.ఈ కార్యక్రమంలో గురుస్వాములు హనుమాన్, సురేష్, యాదగిరి, సతీష్ కుమార్, శేఖర్, సంగమేష్, శ్రీకాంత్, అనిల్,గంగాధర్, నవీన్, హరీష్, నాగరాజ్ స్వాములు, భక్తులు అధిక సంఖ్యలో పాలొగొన్ని విజయవంతం చేశారు

## గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల నేపథ్యంలో మార్చి 8 వరకు పీజీఆర్ఎస్ రద్దు : కలెక్టర్ పి ప్రశాంతి



**తెలుగు - వెలుగు, తూ.గో.జిల్లా బ్యూరో (అనపర్తి):** ఎన్నికల ప్రవర్తనా నియమావళి మధ్య పిజిఆర్ఎస్ సెషన్‌కు సంబంధించి ప్రజల నుంచి అర్జీలను స్వీకరించడం జరగదని, ప్రస్తుతం ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమలులో ఉన్న జిల్లాల కోసం ఎన్నికల కమిషన్ సూచనలు చెయ్యడం జరిగిందని జిల్లా కలెక్టర్ పి. ప్రశాంతి ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఫిబ్రవరి 10 వ తేదీ పిజిఆర్ఎస్ నిర్వహించడం లేదని తెలిపారు.ప్రజలు తమ సమస్యలను మీకోసం పోర్టల్ ద్వారా మీ సమీపంలో ఉన్న సచివాలయాల్లో అర్జీలను నమోదు చేసుకునే వెసులుబాటు కల్పించడం జరిగిందని కలెక్టర్ తెలిపారు. ఫిబ్రవరి 27 వ తేదీన గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ స్థానం కోసం ఉమ్మడి తూర్పు, పశ్చిమ గోదావరి జిల్లాలో ఎన్నికలు జరగనున్న దృష్ట్యా జిల్లా, డివిజన్,మండల స్థాయిలో సోమవారం పి జి ఆర్ ఎస్ సెషన్‌లు రద్దు చేయడం జరిగిందన్నారు.ఎన్నికల ప్రక్రియ పూర్తయ్యే వరకు (మార్చి 8 వ వరకు) ఈ రద్దు అమలులో ఉంటుందని ప్రకటనలో పేర్కొన్నారు.ఎన్నికల కోడ్ తొలగే వరకు ఫిర్యాదులను సమర్పించడానికి "మీకోసం" ఆన్‌లైన్ పోర్టల్‌ని ఉపయోగించడం జరుగుతుందని పేర్కొన్నారు. ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ఉండేందుకు ఈ సమాచారాన్ని తెలియ చేయడం జరుగుతోందని జిల్లా కలెక్టర్ ప్రశాంతి ప్రకటనలో పేర్కొనడం జరిగింది. ప్రజలు ఎటు వంటి వ్యయ ప్రయాసలకు లోనుకాకుండా ఉండేందుకు జిల్లా, డివిజన్, మండల స్థాయిలో పి జి ఆర్ ఎస్ నిర్వహించడం జరగనందున ఈ విషయాన్ని దృష్టిలో ఉంచుకుని అర్జీలు ఇవ్వడానికి కలెక్టిరేట్, డివిజన్, మండల కేంద్రాలకు రావద్దని తెలియ చేయడం జరుగుతుందని కలెక్టర్ ప్రశాంతి తెలిపారు.

## నిస్వార్ధ ప్రజా సేవకునిగా ప్రజల్లో నిలిచిపోయిన అమ్మిరెడ్డి



**తెలుగు - వెలుగు, తూ.గో.జిల్లా బ్యూరో (అనపర్తి):** దివంగత మాజీ ఎమ్మెల్యే పడాల అమ్మి రెడ్డి క్రమశిక్షణతో పాటు విద్య, వ్యాయామం పై ఎక్కువ ఆసక్తి చూపే వారని సుమారు 45 ఏళ్ళ క్రితమే ఇంటింటికి ఎన్నికల ప్రచారం నిర్వహించిన వ్యక్తిగానే కాకుండా నిస్వార్ధంగా ప్రజా సేవ చేసి రాజకీయ చరిత్రలో నిలిచిపోయారని పలువురు వక్తలు కొనియాడారు. ఆదివారం కీర్తిశేషులు పడాల అమ్మిరెడ్డి 81 వ జయంతి సందర్భంగా జిబిఆర్ విద్యాసంస్థల ప్రాంగణంలో ఆయన విగ్రహానికి పలువురు పూలమాల వేసి నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా పలువురు వక్తలు మాట్లాడుతూ జిబిఆర్ విద్యాసంస్థలకు అమ్మ రెడ్డి అందించిన సేవలు కొనియాడారు.ఈ కార్యక్రమంలో అమ్మి రెడ్డి తనయుడు, మాజీ జెడ్పీటీసీ పడాల వెంకట రామారెడ్డి,మనవడు పడాల అభి రామ్ రెడ్డి, ఎమ్మెల్సీ అనపర్తి ఇంచార్జ్ చింతల రామకృష్ణ, మాజీ జడ్పి ప్రతిపక్ష నేత సత్తి రామారెడ్డి, మాజీ సర్పంచ్ తేతలి జగ్గిరెడ్డి (తొస్సిపూడి), తేతలి నారాయణరెడ్డి, సత్తి అమ్మిరెడ్డి, కర్రి సత్తి రెడ్డి, రిటైర్డ్ ప్రిన్సిపాల్స్ బి రత్నా రెడ్డి, గొలుగూరి జగన్నాథరెడ్డి, ప్రిన్సిపాల్స్ ఎన్ పి అబ్బాయి రెడ్డి, డైరెక్టర్ కె హరినాధ రెడ్డి, పిఆర్ఎల్ స్వామి, హెచ్ఎం రామారావు, అమ్మిరెడ్డి స్నేహితులు,అభిమానులు కళాశాల విద్యార్థిని, విద్యార్థులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## ఘనంగా శ్రీ రామ లింగేశ్వర స్వామి వార్షికోత్సవం



**తెలుగు వెలుగు ప్రతినిధి టేక్మాల్ మండల్ ఫిబ్రవరి 9:** టేక్మల్ శ్రీ రామలింగేశ్వర స్వామీ మహోత్సవ0 మాఘ శుద్ధ ద్వాదశి ఆదివారంనాడు శ్రీ రామ లింగేశ్వర స్వామి (శ్రీ రామ స్వామి గుట్ట ) వార్షికోత్సవం సందర్భంగా స్వామి వారి కీ. ఆలయ పూజారి జంగం నాగరాజు.సంతోష్ ల ఆధ్వర్యంలో పంచామృతాలతో రుద్రాభిషేకం, దూప దీప నైవేద్యాలు సమర్పించి తీర్థ ప్రసాదాలు అందచేసినారు.అలాగే అన్నప్రసాధ వితరణ జరిగింది భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. మాజీ సర్పంచ్ నాయికోటి సుప్రజ భాస్కర్. భక్తుల వరలక్షమి వీరప్ప. మాజీ ఎంపీటీసీ నిమ్మ వాని రమేష్. కమ్మరి సిద్ధయ్య. మహేందర్ రెడ్డి. కిషోర్. సాగర్ అనిల్. రమేష్. పిండి అంజయ్య కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు

## మాచరమ్మ తల్లిని దర్శించుకున్న మాజీ ఎమ్మెల్యే



**తెలుగు - వెలుగు, తూ. గో. జిల్లా బ్యూరో (అనపర్తి):** అనపర్తి మండలం చిన పొలమూరు మాచరమ్మ తల్లి జాతర,తీర్థ మహోత్సవం సందర్భంగా అమ్మ వారిని మాజీ ఎమ్మెల్యే డాక్టర్ సత్తి సూర్యనారాయణ రెడ్డి దర్శించుకున్నారు.ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ సత్తి గీతా వరలక్ష్మి వెంకటరెడ్డి, ఎంపిపి అంసూరి సూర్యనారాయణ,ఉప సర్పంచ్ సత్తి సూరారెడ్డి (పొలమూరు),చొల్లంగి బాబురావు,అనసూరి నాగేశ్వరరావు,గుడాల మాచర రావు,లావేటి గంగాధర్, ఇంకా పలువురు వైసీపీ నేతలు ఉన్నారు.

## టిడిపి నేత బాబాకి పితృ వియోగం



**తెలుగు - వెలుగు, తూ.గో.జిల్లా బ్యూరో (అనపర్తి):** అనపర్తి మండలం పొలమూరుకు చెందిన టిడిపి సాంస్కృతిక విభాగ జిల్లా అధ్యక్షులు సత్తి దేవానంద రెడ్డి (బాబా) తండ్రి సత్తి సూర్రెడ్డి శనివారం రాత్రి మృతి చెందారు.ఆయన మృతి పట్ల పలువురు సంతాపం వ్యక్తం చేసి సూర్రెడ్డి కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సానుభూతి తెలిపారు.కుటుంబ సభ్యులకు సానుభూతి తెలిపిన వారిలో ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి, టిడిపి మండల అధ్యక్షులు కొవ్వూరి శ్రీనివాసరెడ్డి (దత్తుడు శ్రీను), టిడిపి నేతలు సిరసపల్లి నాగేశ్వరరావు,మల్లిడి ఆదినారాయణ రెడ్డి, మల్లిడి కృష్ణారెడ్డి,కర్రి వెంకటరామారెడ్డి,ఓగిరెడ్డి రాధ,మల్లిడి శ్రీనివాసరెడ్డి, వెంకన్న బాబు, ఇంకా పలువురు ఎన్డిఏ నేతలు, కార్యకర్తలు ఉన్నారు.

## చారిత్రాత్మక విజయం పట్ల ఎమ్మెల్యే నల్లమిల్లి హర్షం



**తెలుగు - వెలుగు,తూ. గో.జిల్లా బ్యూరో (అనపర్తి):** ఢిల్లీ ఎన్నికల్లో నరేంద్ర మోడీ నాయకత్వంలో బిజెపి చారత్రాత్మక విజయం సాధించిన సందర్భంగా సంబరాలు జరుపుకున్నారు.బిజెపి విజయం సాధించిన సందర్భంగా ఆదివారం అనపర్తి ఎమ్మెల్యే కార్యాలయంలో ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి కేక్ కట్ చేసి హర్షం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో మండల టిడిపి అధ్యక్షులు కొవ్వూరి శ్రీనివాసరెడ్డి (దత్తుడు శ్రీను), సర్పంచులు గిరడా గంగాభవాని, గొల్లు హేమ తులసి,మల్లిడి కృష్ణారెడ్డి,ఒంటిమి సూర్యప్రకాష్,ఇంకా పలువురు ఎన్ డి ఏ నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## చినపాలమూరు మాచరమ్మను దర్శించిన ఎమ్మెల్యే

**తెలుగు - వెలుగు, తూ.గో.జిల్లా బ్యూరో (అనపర్తి):** అనపర్తి చిన పొలమూరు ఎన్టీఆర్ మూలారెడ్డి నగర్ లో శ్రీ మాచరమ్మ అమ్మవారి జాతర మహోత్సవం పురస్కరించుకుని మాచరమ్మ అమ్మవారిని ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి దర్శిం చుకున్నారు.ఆయనతో పాటు ఎన్డిఏ నేతలు, కార్యకర్తలు ఉన్నారు.



# ఎన్నికల సిబ్బంది ప్రతి ఒక్కరు ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ విధుల పట్ల పూర్తిస్థాయిలో అవగాహన కలిగి ఉండాలి






**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి:** నిజామాబాద్, కరీంనగర్, మెదక్, ఆదిలాబాద్ ఉమ్మడి జిల్లాలతో కూడిన ఉపాధ్యాయ, పట్టభద్రుల శాసన మండలి సభ్యుల ఎన్నికలకు సంబంధించి ఈ నెల 27న చేపట్టనున్న పోలింగ్ ప్రక్రియపై పూర్తి స్థాయిలో అవగాహన కలిగి ఉండాలని జిల్లా ఎలక్టరోల్ నోడల్ అధికారిణి/డి ఆర్ ఓ పద్మజ రాణి ఎన్నికల సిబ్బందికి సూచించారు.ఎలాంటి సందేహాలు ఉన్నా, శిక్షణ తరగతుల్లో మాస్టర్ ట్రైనర్లను అడిగి నివృత్తి చేసుకోవాలని హితవు పలికారు. జిల్లా ఎన్నికల అధికారి / జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు ఆదేశాల మేరకు ఎన్నికల నియమావళి ని అనుసరించి , సంగారెడ్డి జిల్లా పరిధిలోని ప్రిసైడింగ్ అధికారులు, సహాయ ప్రిసైడింగ్ అధికారులు, ఓ.పీ.ఓలకు జిల్లా కలెక్టరేట్ ఆడిటోరియం లో ఆదివారం మొదటి విడత శిక్షణ తరగతులను నిర్వహించారు. ఈ సందర్భంగా పీఓలు, ఏపీఓలను ఉద్దేశించి డి ఆర్ ఓ పద్మజ రాణి కీలక సూచనలు చేశారు. శిక్షణ తరగతులను చక్కగా అర్ధం చేసుకుని ఎన్నికల విధులకు సంబంధించిన అన్ని అంశాలపై అవగాహన ఏర్పర్చుకోవాలని అన్నారు. ఇదివరకు నిర్వహించిన ఎన్నికల విధులే కదా అని శిక్షణ తరగతులను తేలికగా తీసుకోకుండా ఎన్నికల సంఘం మార్గదర్శకాలు, నిబంధనలకు సంబంధించిన ప్రతి ఒక్క అంశాన్ని తెలుసుకోవాలని సూచించారు. ప్రధానంగా అసెంబ్లీ, పార్లమెంటు ఎన్నికలతో పోలిస్తే, శాసన మండలి ఎన్నికల పోలింగ్ ప్రక్రియ కొంత భిన్నంగా ఉంటుందన్నారు. బ్యాలెట్ పద్ధతిన జరిగే ఎమ్మెల్సీ పోలింగ్ ప్రక్రియలో ఓటింగ్ నిర్వహణకు ఒకింత ఎక్కువ వ్యవధి పట్టే అవకాశాలు ఉన్నందున ఓపిగ్గా, సంయమనంతో వ్యవరిస్తూ సమర్ధవంతంగా విధులు నిర్వర్తించాలని హితవు పలికారు. 27వ తేదీన ఉదయం 8.00 గంటల నుండి సాయంత్రం 4.00 గంటల వరకు పోలింగ్ సమయం ఉంటుందని, గడువు లోపు పోలింగ్ కేంద్రం పరిధిలో క్యూ లైన్ లో ఉన్న వారికి వరుస క్రమంలో టోకెన్ నెంబర్లు అందించి వారిచే ఓటింగ్ జరిపించాలన్నారు. పోలింగ్ కు ఒక రోజు ముందుగానే ఈ నెల 26వ తేదీన ఉదయం 8.00 గంటలకు ప్రిసైడింగ్ అధికారులు తమ బృందంతో డిస్ట్రిబ్యూషన్ సెంటర్లకు చేరుకోవాలని సూచించారు. పంపిణీ కేంద్రాల వద్ద అందించే పోలింగ్ సామాగ్రి, బ్యాలెట్ బాక్సులను క్షుణ్ణంగా పరిశీలించుకోవాలని, చెక్ లిస్ట్ లో పొందుపర్చబడిన దానికి అనుగుణంగా మెటీరియల్ అంతా కేటాయించబడినదా లేదా అన్నది జాగ్రత్తగా సరిచూసుకోవాలని ఆమె తెలిపారు. పోలింగ్ సామాగ్రిని పరిశీలించుకున్న మీదట తమ బృందంతో కలిసి అధికార యంత్రాంగం సమకూర్చిన వాహనంలోనే నిర్దేశిత పోలింగ్ కేంద్రాలకు చేరుకోవాలని సూచించారు. ఎన్నికల కమిషన్ మార్గదర్శకాలను తు.చ తప్పకుండా పాటిస్తూ ఎంతో బాధ్యతాయుతంగా, జాగ్రత్తగా పోలింగ్ ప్రక్రియను జరిపించాలన్నారు. ఎట్టి పరిస్థితుల్లోనూ ఏ చిన్న తప్పిదానికి కూడా తావు లేకుండా పూర్తి పారదర్శకంగా, స్వేచ్ఛాయుత వాతావరణంలో ప్రశాంతంగా పోలింగ్ ప్రక్రియ జరిగేలా సమర్ధవంతంగా విధులు నిర్వర్తించాలని హితవు పలికారు. నిర్లక్ష్యానికి తావిస్తూ, తప్పిదాలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు. పోలింగ్ కేంద్రాల లోనికి సెల్ ఫోన్లు తీసుకెళ్లేందుకు అనుమతి లేదని స్పష్టం చేశారు. దీనిని దృష్టిలో పెట్టుకుని ముందస్తుగానే పోలింగ్ విధుల గురించి పరిపూర్ణమైన అవగాహన ఏర్పర్చుకోవాలని అన్నారు. డిస్ట్రిబ్యూషన్ రోజు బ్యాలెట్ బాక్సులు తీసుకొని, పోలింగ్ ప్రక్రియ ముగిసిన మీదట వాటిని కరీంనగర్ లోని రిసెప్షన్ సెంటర్ లో అప్పగించాల్సిన బాధ్యత ప్రిసైడింగ్ అధికారులదేనని స్పష్టం చేశారు. ఎట్టి పరిస్థితుల్లోనూ బ్యాలెట్ పేపర్లు, బ్యాలెట్ బాక్సులను పీ.ఓలు తమ పర్యవేక్షణలో తమ వెంటే ఉంచాలని జాగ్రత్తలు సూచించారు. ఎన్నికల కమిషన్ నిర్దేశించిన నియమావళి ప్రకారంగా ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా పక్కాగా విధులు నిర్వహించాలన్నారు. ఓటర్లు, అభ్యర్థుల ఏజెంట్లు వివిధ అంశాలపై సందేహాలను లేవనెత్తే అవకాశాలు ఉన్నందున వాటిని నివృత్తి చేయాల్సిన బాధ్యత పి.ఓలదే అని అన్నారు. పోలింగ్ పూర్తయిన అనంతరం పక్కాగా రికార్డు బుక్కులలో వివరాలను పొందుపరుస్తూ నివేదిక తయారు చేయాలని సూచించారు. ఈ సందర్భంగా పోలింగ్ దే సందర్భంగా పి.ఓ లు, ఏ.పీ.ఓలు తీసుకోవాల్సిన జాగ్రత్తలు, నిర్వర్తించాల్సిన బాధ్యతల గురించి మాస్టర్ ట్రైనర్లు కృష్ణ పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా క్షుణ్ణంగా అవగాహన కల్పించారు. శిక్షణ తరగతుల్లో ట్రైనింగ్ మేనేజ్మెంట్ నోడల్ అధికారి ఈ డి, ఎస్ సి కార్పొరేషన్ రామాచారి, బ్యాలెట్ పేపర్ నోడల్ అధికారి బాలరాజు, జిల్లాలోని సంగారెడ్డి జహీరాబాద్ నారాయణఖేడ్ ఆందోల్ రెవెన్యూ డివిజన్ ల పరిధిలోని ఆయా మండలాల సంబంధిత అధికారులు , పీ.ఓలు, ఏ.పీ.ఓలు, ఓ.పీ.ఓలు పాల్గొన్నారు.

## మహా కుంభమేళాలో 'ఆధ్యాత్మిక సేద్యానికి' ప్రోత్సాహం

### ౧- జాతీయ రైతు అవార్డు విజేత ప్రయోగం

**మహాకుంభ్ నగర్ (యుపి) :** ప్రస్తుతం సాగుతున్న మహా కుంభమేళా కోసం ప్రయాగ్‌రాజ్‌లో లక్షలాది మంది భక్తులు సమీకృతం కాగా, జాతీయ రైతు పురస్కారం అందుకున్న ప్రదీప్ కుమార్ దీక్షిత్ ఈ సందర్భాన్ని రైతుల్లో గోవు ఆధారిత ప్రకృతి, 'ఆధ్యాత్మిక సేద్యం'ను ప్రోత్సహించడానికి ఉపయోగించుకుంటున్నారు. ఉత్తర ప్రదేశ్ హర్దోయి జిల్లాకు చెందిన 50 ఏళ్ల కామర్స్ పట్టభద్రుడు దీక్షిత్ ఎనిమిది ఎకరాల విస్తీర్ణంలో ప్రకృతి సేద్యం సాగిస్తున్నారు. మహాకుంభ్ నగర్‌లోని సెక్టార్ 8లో ఆయన 'ప్రకృతిక్ కిసాన్ పరివార్' (ప్రకృతి రైతుల కుటుంబం) బ్యానర్ కింద ఒక శిబిరం ఏర్పాటు చేశారు.త్రివేణి మార్గ్ ఖాదీ ఎగ్జిబిషన్‌లో గోవు ఆధారిత సేంద్రీయ వ్యవసాయ ఉత్పత్తులను ప్రదర్శిస్తున్న స్టాళ్లను కూడా ఆయన ఏర్పాటు చేశారు. దీక్షిత్ 'పిటిఐ'తో మాట్లాడుతూ, 'వందలాది మంది ప్రగతిశీలక రైతులు మా శిబిరాన్ని సందర్శించి, గోవు ఆధారిత సేద్య పద్ధతులు అనుసరిస్తామని ప్రతిన బూనారు' అని తెలిపారు. అసలు గోండాకు చెందిన దీక్షిత్ పద్మశ్రీ అవార్డు గ్రహీత సుభాష్ పలేకర్, ఆచార్య దేవ్‌వ్రత్ నుంచి శిక్షణ పొందిన తరువాత 2009లో ప్రకృతి సేద్యం చేయనారంభించారు. ఆయన తన హర్దోయి ఫార్మ్‌లో 15 ఆవులతో ఒక గోశాల ఏర్పాటు చేశారు.అది ఆతరువత కుటుంబ కార్యక్రమంగా మారింది. ఆయన 23 ఏళ్ల కుమారుడు, వ్యవసాయ పట్టభద్రుడు అనుపమ్, అతని భార్య సుష్మా చురుకుగా ఆ కార్యక్రమంలో పాల్గొంటున్నారు. ఉత్తర ప్రదేశ్ గో సేవ ఆయోగ్ చైర్మన్ శ్యామ్ బిహారి గుప్తా కుంభమేళాలో దీక్షిత్ కృషిని శ్లాఘించారు. 'దీక్షిత్ రైతు కావడంతో పాటు వ్యవసాయ ఆధారిత ఉత్పత్తుల ప్యాకేజింగ్ కూడా చేస్తున్నారు, తమ ఉత్పత్తుల మార్కెటింగ్‌కు రైతులను ప్రోత్సహిస్తున్నారు' అని గుప్తా తెలిపారు. దీక్షిత్ ప్రభుత్వం మద్దతుకు కృతజ్ఞతలు తెలిపారు.

## తిరుపతి అదనపు ఎస్పీకి ఫిర్యాదు చేసిన జనసేన నేత కిరణ్ రాయల్



**హైదరాబాద్ :** జనసేన నేత కిరణ్ రాయల్ ఓ మహిళతో సన్నిహితంగా ఉన్న వీడియోలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. సదరు మహిళ కిరణ్ రాయల్ పై తీవ్ర ఆరోపణలు కూడా చేసింది. ఈ నేపథ్యంలో, కిరణ్ రాయల్ ను జనసేన పార్టీ అధికారిక కార్యకలాపాలకు దూరంగా ఉంచింది. కాగా, కిరణ్ రాయల్ పోలీసులను ఆశ్రయించారు. తన ఫోన్ డేటాను తస్కరించి తనపై బెదిరింపులకు పాల్పడుతున్నారని తిరుపతి అదనపు ఎస్పికి ఫిర్యాదు చేశారు. అనంతరం కిరణ్ రాయల్ మాట్లాడుతూ, వైసిపి నేతలు బెదిరింపులతో తన గొంతు నొక్కే ప్రయత్నం చేస్తున్నారని ఆరోపించారు. వైసిపి తన సోషల్ మీడియా ఖాతాలతో దుష్ప్రచారం చేస్తున్న విషయాన్ని కూడా పోలీసులకు తెలియజేశానని వివరించారు. ఎప్పుడో పదేళ్ల కిందట సమసిపోయిన వ్యవహారాన్ని ఇప్పుడు తెరపైకి వెస్తున్నారని, దీని వెనుక వైసిపి నేతలు ఉన్నారని మండిపడ్డారు. దీనిపై కోర్టులో రిట్ పిటిషన్ వేయబోతున్నానని వెల్లడించారు. తన ఫోన్ కేసు హైకోర్టులో ఉందని వెల్లడించారు.

## ఆప్ కొత్త ఎమ్మెల్యేలతో కేజ్రీ భేటీ

### - ప్రజల కోసం పాటుపడాలని వినతి

**న్యూఢిల్లీ :** ఆమ్ ఆద్మీ పార్టీ (ఆప్) ఢిల్లీలో అధికారం కోల్పోయిన మరునాడు ఆదివారం పార్టీ అధినేత అర్వింద్ కేజ్రీవాల్ నగరంలోని తన ఫిరోజ్‌షారోడ్ నివాసంలో కొత్తగా ఎన్నికైన 22 మంది ఎంఎల్‌ఎలతో సమావేశమయ్యారు. ప్రజల కోసం పని చేయవలసిందిగా వారిని ఆయన కోరారు. పదవీ విరమణ చేసిన ముఖ్యమంత్రి, 22 మంది ఆప్ ఎంఎల్‌ఎలలో ఒకరైన ఆతిశీ సమావేశం అనంతరం విలేకరులతో మాట్లాడుతూ, పార్టీ నిర్మాణాత్మక ప్రతిపక్షం పాత్ర పోషిస్తుందని, కాషాయ పార్టీ తన వాగ్దానాలు అమలు చేసేలా చూస్తుందని చెప్పారు.ప్రజలకు సేవ చేయాలని, వారి సమస్యలను పరిష్కరించాలని కొత్తగా ఎన్నికైన ఎంఎల్‌ఎలను కేజ్రీవాల్ ఆదేశించినట్లు ఆమె తెలిపారు. 'ఆప్ నిర్మాణాత్మక ప్రతిపక్షం పాత్ర పోషిస్తుంది, బిజెపి వాగ్దానం చేసినట్లు మార్చి 8 లోగా మహిళలకు నెలకు రూ. 2500 ఇచ్చేలా, ప్రజలకు 300 యూనిట్లు ఉచిత విద్యుత్ సరఫరా చేసేలా, వారికి ఇతర సౌకర్యాలు కొనసాగించేలా ఆప్ చూస్తుంది' అని ఆతిశీ చెప్పారు.ఆప్ ప్రభుత్వం గడచిన పది సంవత్సరాల్లో కల్పించిన సౌకర్యాలను, ఉచిత సేవలను బిజెపి ఆపకుండా ఎంఎల్‌ఎలు చూస్తారని ఆమె తెలిపారు. రానున్న రోజుల్లో ఆప్ శాసనసభా పక్షంలో ప్రతిపక్ష నాయకుని నామి నేట్ చేయగలమని ఆతిశీ తెలియజేశారు. ఆప్ ఒక దశాబ్దం తరువాత అధికారం కోల్పోగా బిజెపి 70 అసెంబ్లీ సీట్లలోకి 48 సీట్లతో సుమారు 27 ఏళ్ల తరువాత అధికారంలోకి తిరిగి వచ్చింది.



## జాతీయ బంగారు నంది పురస్కారం అందుకున్న ఉపాధ్యాయుడు డా. రామకృష్ణ






**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి:** తెలుగు కళా రత్నాలు సాంస్కృతిక సేవా సంస్థ ఆంధ్రప్రదేశ్ వారి ఆద్వర్యంలోఫిబ్రవరి 9 ఆదివారం సాయంత్రం హైదరాబాదు లోని త్యాగరాయ గానసభ చిక్కడపల్లి యందు జాతీయ బంగారు నంది పురస్కారాల ప్రదానోత్సవ కార్యక్రమం కన్నుల పండుగగా జరిగింది. ఈ కార్యక్రమంలో అత్యుత్తమ విద్యా,సామాజిక సేవలకు గాను సంగారెడ్డి జిల్లా,సదాశివపేట మండలములోని నిజాంపూరు (కె) ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయుడు డా. పోట్రు.రామకృష్ణ కు జాతీయ బంగారు నంది పురస్కారం 2025 వరించింది. ఈ పురస్కారం జాతీయ తెలుగు కళా రత్నాల సీఈవో డా.యు వి రత్నం,జాతీయ కన్వీనర్ ధనాసి.ఉషారాణి, ప్రముఖ హైకోర్టు న్యాయవాది డా.జగదీశ్వర్,పాడుతా తీయగా పేమ్ రాజాబాబు చేతుల మీదుగా అందుకున్నారు.రామకృష్ణ మాట్లాడుతూ జాతీయ బంగారు నంది పురస్కారం 2025 అందజేసినందుకు గాను ఎంపిక కమిటీకి మరియు నిర్వాహకులకు ధన్యవాదాలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ప్రొఫెసర్ రంజిని,కొండయ్య,బిజేఎమ్ సి.మద్దిశెట్టి సామిల్, మొదలగు వారు పాల్గొన్నారు.పురస్కార గ్రహీత రామకృష్ణను మండల విద్యాధికారి శంకర్ ,మండల నోడల్ అధికారి సుధాకర్, నిజాంపూర్ కాంప్లెక్స్ ప్రధాన ఉపాధ్యాయురాలు రాజశ్రీ, వివిధ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు,విద్యార్థిని విద్యార్థులు,గ్రామస్తులు మరియు తల్లిదండ్రులు అభినందించారు.

## లక్షవర్తి నోములో మాజీ ఎమ్మెల్యే "సత్తి" దంపతులు

**తెలుగు - వెలుగు, తూ.గో.జిల్లా బ్యూరో (అనపర్తి):** మండపేట మండలం ద్వారపూడి టి ఎస్ ఎం ఫంక్షన్ హాల్లో అనపర్తికి చెందిన తేతలి త్రినాధ్ రెడ్డి విజయలక్ష్మి దంపతులు, డాక్టర్ కె సునీల్ కుమార్ రెడ్డి డాక్టర్ కె బాంధవి దంపతులు, శ్రీమతి కె సంధ్యాదేవి వైభవంగా నిర్వహించిన ఋషి పంచమి లక్షవర్తి నోము పూజలో మాజీ ఎమ్మెల్యే డాక్టర్ సత్తి సూర్యనారాయణ రెడ్డి ఆదిలక్ష్మి దంపతులు పాల్గొన్నారు. శాస్త్రవేత్తంగా భక్తిశ్రద్ధలతో నాగదేవర నరసింహ మూర్తి, రెడ్డి సురేష్ శర్మ బ్రహ్మత్వంలో నోము పూజలు నిర్వహించారు. గ్రామంలో ఉండే ఆలయ అర్చకులు, గ్రామ పురోహితులు అందరినీ దాన వస్త్ర దక్షిణ తాంబూలాలతో సత్కరించారు. నాగదేవర నరసింహమూర్తి దంపతులు, శక్తి రామ్మోహన్ రావు దంపతులకు దంపతి పూజ చేశారు.





## ఏపీ త్రయంలో "నల్లమిల్లి" ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారం



**తెలుగు - వెలుగు, తూ. గో. జిల్లా బ్యూరో (అనపర్తి):** కాకినాడ జిల్లా పెదపూడి మండలం ఏపీ త్రయంలో ఉమ్మడి తూర్పు,పశ్చిమ గోదావరి జిల్లాల పట్టుభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలు సందర్భంగా పట్టుభద్రుల ఎమ్మెల్సీ కూటమి అభ్యర్థి పేరాబత్తుల రాజశేఖరంకి మొదటి ("1") ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని కోరుతూ ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి, అనపర్తి నియోజకవర్గం టిడిపి పరిశీలకులు మోకా ఆనంద సాగర్, నియోజకవర్గ ఎమ్మెల్సీ ఎన్నికల పరిశీలకులు చింతల రామకృష్ణ ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఆదివారం రాజశేఖరంకి గ్రాడ్యుయేట్ ఓటు వేసి గెలిపించాలని ఎమ్మెల్యే నల్లమిల్లి, మోకా ఆనంద సాగర్, చింతల రామకృష్ణ కర పత్రాలు అందజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఎన్ డి ఏ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## వర్గీకరణకు కృషి చేసిన మంత్రి దామోదర్ రాజనర్సింహకి సత్కరించిన మాదిగ ప్రతినిధులు

**తెలంగాణ తెలుగు వెలుగు ప్రతినిధి అందోల్:** రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ ని సన్మానించిన తెలంగాణ , ఆంధ్రప్రదేశ్ మాదిగ సంఘాల నాయకులు ధన్యవాదాలు తెలియజేశారు దామోదర్ ముఖ్యమంత్రిని ఒప్పించి దేశంలోనే మొదటగా తెలంగాణ రాష్ట్రంలో వర్గీకరణ చేయడానికి అసెంబ్లీలో డప్పులు కొట్టించి ఆమోదం తెలుపుటకు కృషి చేసినటువంటి దామోదర్ రాజనర్సింహ కి మాదిగలంతా మీ వెంట ఉంటారని దళిత నాయకులు అందరూ మరో జగ్జీవన్ రామ్ అని ప్రశంసించడం జరిగినది ఈ యొక్క కార్యక్రమంలో బి సంజీవరావు కూకట్పల్లి కంటెస్టెంట్ ఎమ్మెల్యే చింత స్వామి మాదిగ మేరీ మాదిగ విజయ్ కుమార్ మాదిగ మట్టి ప్రసన్న మాదిగ రాజు మాదిగ సతీష్ మాదిగ బాబురావు మాదిగ రాజలింగం మాదిగ కనకరాజు మాదిగ ఇటుక రాజు మాదిగ గంధం రాములు మాదిగ మరియు 35 సంఘాల దళిత సంఘాల నాయకులు పాల్గొన్నారు పది రోజుల్లో ఎనుముల రేవంత్ రెడ్డి ని 10 లక్షలు మందితో సభ నిర్వహించి దామోదర్ రాజ నర్సింహ ఇతర రాష్ట్ర దేశ నాయకుల సమక్షంలో ధన్యవాదాలు తెలపడానికి ఆమోదించడం జరిగినది



తెలంగాణ తెలుగు జాతీయ దినపత్రిక
తెలుగు-వెలుగు
ప్రతిక్షణం ప్రజల పక్షం
సోమవారం,
10 ఫిబ్రవరి 2025



# ఇమాములకు ఉచిత వైద్య శిబిరం

● వైద్య పరీక్షలు నిర్వహించిన
ఇండస్ అసుపత్రి వైద్యులు డాక్టర్ జహంగీర్ బాషా





**నంద్యాల, ఫిబ్రవరి 9(తెలుగు - వెలుగు):** నంద్యాల జిల్లా ఇమాముల సంఘం అధ్యక్షులు అంజద్ భాష సిద్ధికి ఆధ్వర్యంలో ఆదివారం ఏర్పాటుచేసిన వైద్య శిబిరం నందు ఇండస్ ఆసుపత్రి వైద్యులు పాల్గొని ఇమాములకు పలు వైద్య పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి ఉచితంగా మందులు పంపిణీ చేశారు ఈ వైద్య శిబిరాన్ని టిడిపి రాష్ట్ర యువ నాయకులు ఎన్ఎండి ఫయాజ్ ప్రారంభించారు కార్యక్రమంలో ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ జిల్లా అధ్యక్షులు దస్తగిరి పర్ల ఇండస్ ఆసుపత్రి వైద్యులు డాక్టర్ జహంగీర్ భాష జారా మెడికల్స్ ఉబేదుల్లా ఖాన్ పాల్గొన్నారు ఈ సందర్భంగా ఎన్ఎండి ఫయాజ్ మాట్లాడుతూ ఇమాములు ముస్లిం కమ్యూనిటీకి గైడ్ లాంటివారని అలాంటి వారికి ఉచిత వైద్య శిబిరం నిర్వహించి పలు వ్యాధులపై వారికి అవగాహన కలిగించడం జరిగిందని వారు మసీదులందు ప్రజలకు అవగాహన కలిగించే అవకాశం ఉందని పేర్కొన్నారు .. సుమారు 200 మంది ఇమాములకు ఉచిత వైద్యం అందించారు ఈసీజీ బ్లడ్ షుగర్ బిపి అవసరమైన వారికి 2డి ఎకో పరీక్షలు నిర్వహించారు.



# ఆల్మేవా డైరీని ఆవిష్కరించిన మైనారిటీ మంత్రి ఫరూఖ్

**నంద్యాల, ఫిబ్రవరి 9(తెలుగు - వెలుగు):**ఆల్ మేవా 2025 డైరీని మంత్రి ఫరూక్ ఆదివారం ఆవిష్కరించారు . ఈ సందర్భంగా మంత్రి ఫరూక్ మాట్లాడుతూ, ఆల్ మేవా ఏపి సంస్థ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం లో క్రియాశీలకంగా ఉండి, మైనారిటీ ల సంక్షేమం కోసం పాటుపడుతున్నదని, ఆల్ మేవా సేవలను కొనియాడారు.ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షులు సయ్యద్ ఇమ్రాన్ పాషా, రాష్ట్ర గౌరవ అధ్యక్షులు ఎస్.ఎండి.అబులైస్, రాష్ట్ర గౌరవ సలహాదారు అబ్దుల్ సమద్, రాష్ట్ర ఎగ్జిక్యూటివ్ బాడీ మెంబర్లు మొమిన్ సైఫుల్ల, జాకీర్ హుస్సేన్లు, వివిధ శాఖలలో పనిచేసే మైనార్టీ ఉద్యోగస్తులకు రంజాన్ నెలలో ఒక గంట ముందు తమ కార్యాలయం నుండి వెళ్లేలా పర్మిషన్ ఇవ్వాలని మంత్రి కి వినతి పత్రాన్ని ఇచ్చారు. మంత్రి సానుకూలంగా స్పందిస్తూ పర్మిషన్ ఇప్పించడానికి తగు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఉర్దూ డిఐ అస్మద్దీన్, మార్క్ ఫెడ్ డైరెక్టర్ తులసి రెడ్డి, మనీయార్ ఖలీల్, ఆడిటర్ బాష,షేక్ రఫిక్ అహ్మద్ మొదలగువారు పాల్గొన్నారు.

# శివరాత్రి సందర్భంగా విష్ణునందీశ్వర ఆలయంలో ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో 'అన్నదానం'

● కరపత్రాలు విడుదల



**నంద్యాల, ఫిబ్రవరి 9(తెలుగు - వెలుగు):** నవనందుల్లో ఒకటైన కృష్ణనంది క్షేత్రము నందు మహాశివరాత్రి మరియు కార్తీక మాసం ను పురస్కరించుకుని గత కొన్ని సంవత్సరాలుగా అన్న ప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహిస్తు వస్తున్నామని, ఈ సంవత్సరం కూడా మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా ఫిబ్రవరి 26వ తేదీ నుంచి 28 వరకు విష్ణునందీశ్వర ఆర్యవైశ్య అన్న సత్రము వారిచే కృష్ణనంది లో విచ్చేసిన భక్తాదులందరికి అల్పాహారము మరియు భోజన వసతి ఏర్పాటు చేయడమైనదని, భక్తులు విశేషంగా పాల్గొని స్వామివారిని దర్శించుకుని, దేవుని కృపకు పాత్రులు కాగలరని ప్రెసిడెంట్ దుద్దెల సురేష్ బాబు, సెక్రటరి కాల్వ సురేష్ బాబు, కార్యదర్శి పెసల జనార్దన్ మరియు కమిటీ సభ్యులు నంద్యాల పట్టణంలోని అవోపా కార్యాలయంలో నిర్వహించబడిన సమావేశంలో వెల్లడించి, కరపత్రాలు విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ క్షేత్రము మహానందికి ఉత్తరభాగాన ఎడమవైపున నాలుగు కిలోమీటర్ల దూరంలో కడమ కాలువ గ్రామానికి ఆగ్నేయ భాగాన కలదని, ఇక్కడ ఒకప్పుడు విష్ణువు నందీశ్వరుని గూర్చి తపస్సు ఆచరించి అతని అనుగ్రహాన్ని పొందెను. అందువల్ల ఈ ప్రదేశానికి 'విష్ణునంది' అనే పేరు వచ్చింది. కాలక్రమేణ దీనిని కృష్ణనందిగా పిలుచుచున్నారు. ఇచ్చట కొన్ని మామిడి చెట్ల మధ్యగల ఒక చెలిమలో నీరు ఉద్భవించి కొంత దూరం ప్రవహించి, అదృశ్యమై మరల నంది నోటి గుండా కోనేటిలోనికి ప్రవేశించనుంది. ఈ ఘట్టము చూపరులకు ఆశ్చర్యకరంగా ఒకింత అద్భుతంగా కనిపిస్తూ భక్తులను విశేషంగా ఆకర్షిస్తున్నది.

# నేడు కలెక్టరేట్లో ప్రజా విజ్ఞప్తుల స్వీకరణ

● సుండిపెంట ఐటీడీఏ కార్యాలయంలో ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక

● జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా



**నంద్యాల, ఫిబ్రవరి 9(తెలుగు - వెలుగు):**ఈ నెల 10వ తేదీ సోమవారం నంద్యాల పట్టణం కలెక్టరేట్ లోని పిజిఆర్ఎస్ హాలులో "ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక" కార్యక్రమం ద్వారా ప్రజల నుండి విజ్ఞప్తులు స్వీకరించనున్నట్లు జిల్లా కలెక్టర్ శ్రీమతి రాజకుమారి గణియా ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు.శ్రీశైలంలో మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల ఏర్పాట్లపై మొదటి సమావేశానికి హాజరైన అధికారులు సోమవారం ఉదయం 10.30 గంటలకు సుండిపెంటలో నిర్వహించే "ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక (ITDAకి సంబంధించినది) కార్యక్రమానికి హాజరుకావాలని కలెక్టర్ తెలిపారు. అనంతరం మధ్యాహ్నం 2 గంటలకు శ్రీశైల దేవస్థాన కమాండ్ కంట్రోల్ రూంలో శివరాత్రి మహోత్సవాల నిర్వహణపై మంత్రుల బృందం సమక్షించే కార్యక్రమానికి హాజరుకావాలన్నారు. మిగిలిన అధికారులు జిల్లా కేంద్రంలో నిర్వహించే పిజిఆర్ఎస్ కార్యక్రమానికి ఉదయం 9-30 గంటలకు హాజరు కావాలని కలెక్టర్ తెలిపారు.అలాగే జిల్లా కేంద్రంతో పాటు మండల, నియోజకవర్గ, డివిజన్ స్థాయిలో కూడ ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# సంక్షేమ వసతి గృహాల్లో ఉంటూ పదవ తరగతి పరీక్షలు రాస్తున్న 2,279 మంది విద్యార్థులు

● పదవ తరగతి పరీక్షల్లో మంచి ఉత్తీర్ణత సాధించండి ● ఎలాంటి ఒత్తిడి లేకుండా పరీక్షలకు సిద్ధం కావాలి ● సంక్షేమ వసతి గృహాల విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపిన జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా



**నంద్యాల, ఫిబ్రవరి 9(తెలుగు - వెలుగు):** సంక్షేమ వసతి గృహాలలో వుంటూ పదవ తరగతి విద్యనభ్యసిస్తున్న 2,279 విద్యార్థులకు పరీక్షలకు సంబంధించిన మెటీరియల్ ను అందజేస్తూ జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి శుభాకాంక్షలు తెలిపారు. ఇందులో భాగంగానే బొమ్మల సత్రంలోని సమీకృత బాలికల వసతి గృహంలో ప్రతి విద్యార్థినికి పదవ తరగతి పరీక్షలు వ్రాయడానికి అవసరమైన ప్యాడ్, నోట్ బుక్, కంపాక్స్, పెన్ను, పెన్సిల్, రబ్బర్, శార్పనర్, స్కేల్ తదితర మెటీరియల్ ను జిల్లా యంత్రాంగం తరపున జిల్లా కలెక్టర్ విద్యార్థులకు అందజేశారు. అలాగే జిల్లాలోని అన్ని మండల కేంద్రాలలో మండల స్పెషల్ అధికారులు తమ పరిధిలోని సంక్షేమ వసతి గృహాల్లోని విద్యార్థినీ విద్యార్థులకు 10వ తరగతి పరీక్షలు రాసేందుకు అవసరమైన మెటీరియల్ ను అందజేసినట్లు కలెక్టర్ తెలిపారు. ఎలాంటి ఒత్తిళ్లకు గురి కాకుండా ప్రశాంత వాతావరణంలో పరీక్షలు రాసి మంచి మార్కులతో ఉత్తీర్ణత సాధించాలని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి విద్యార్థులకు ఉద్బోధించారు. జిల్లాలో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ సంక్షేమ వసతి గృహాలలో 10వ తరగతి విద్యను అభ్యసిస్తున్న 2,279 విద్యార్థినీ విద్యార్థులందరూ మంచి ఉత్తీర్ణత సాధించాలని ఆకాంక్షించారు. కృషి, పట్టుదల ఉంటే సాధించలేనిది ఏదీ లేదని ప్రతి విద్యార్థి చక్కగా పరీక్షలు రాసి మంచి ఉత్తీర్ణతతో పాసై నంద్యాల జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని కలెక్టర్ ఆకాంక్షించారు.

# రిజర్వేషన్ పరిరక్షణ సమితి సోషల్ మీడియా రాష్ట్ర కన్వీనర్‌గా జర్నలిస్టు యాగంటి

**విజయ కిరణం, ఫిబ్రవరి 9(తెలుగు - వెలుగు):** రిజర్వేషన్ పరిరక్షణ సమితి సోషల్ మీడియా రాష్ట్ర కన్వీనర్ గా జర్నలిస్టు యాగంటిని, ఆర్ పి ఎస్ వ్యవస్థాపకుడు డాక్టర్ పోతుల నాగరాజు ఎన్నుకున్నారు ఈ సందర్భంగా వారు నియమిత పత్రాన్ని జర్నలిస్టు యాగంటికి అందజేయడం జరిగింది..అనంతరం డాక్టర్ పోతుల నాగరాజు మాట్లాడుతూ ప్రస్తుత సోషల్ మీడియా రాజకీయాలలో కీలకపాత్ర పోషిస్తోందన్నారు.అయితే ఆయా పార్టీలకు చెందిన కొంతమంది రాజకీయ నాయకులు తప్పుడు ప్రచారాలకు సోషల్ మీడియాను వేదికగా వాడుకుంటున్నారన్నారు. అయితే రాజకీయ నాయకులు ఒకరినొకరు దూషించుకోవడమే తప్ప ప్రజలకు ఉపయోగపడే పనులు చేయడం లేదన్నారు.. ప్రజలకు మాయమాటలు చెప్పి మోసం చేస్తున్న ప్రభుత్వాలకు, రాజకీయ నాయకులకు వ్యతిరేకంగా ఆర్ పి ఎస్ బుద్ధి చెప్పే విధంగా పోరాటం చేస్తుందని, రాజ్యాంగ సంరక్షణలో కీలక పాత్ర పోషిస్తుందని వారు తెలిపారు. ఆర్ పి ఎస్ సోషల్ మీడియా బలోపేతానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని ఆయన పిలుపునిచ్చారు.




# నిశ్చితార్థ వేడుకలో పాల్గొన్న ఎన్ ఎండి ఫయాజ్





**నంద్యాల,9(తెలుగు - వెలుగు):** పట్టణ శివారులోని శివ గార్డెన్స్‌లో ఆదివారం నిశ్చితార్థ వేడుకలో పాల్గొని కాబోయే నూతన వధూవరులైన శనివారపు చైతన్య రెడ్డి , వీణ అక్షరలను టిడిపి రాష్ట్ర యువ నాయకులు ఎన్ఎండి ఫయాజ్ ఆశీర్వదించారు.

# లాయర్ భాస్కర్ నాయుడుకు ఘన సన్మానం



**డోన్, ఫిబ్రవరి 9(తెలుగు - వెలుగు):** ప్రముఖ లాయర్ శీలం భాస్కర్ నాయుడుకు కర్ణాటక రాష్ట్రంలోని వాల్మీకి సంఘం నాయకులు ఘన సన్మానం నిర్వహించారు పాత్రికేయులకు వచ్చిన సమాచారం మేరకు కర్ణాటక రాష్ట్రంలోని దావనగిరి జిల్లా హరిహర తాలూకా రాజనహల్లి శ్రీ వాల్మీకి మహర్షి గురు పీఠ ప్రోగ్రాంలో పీఠాధిపతి ప్రసన్న ఆనంద స్వామీజీ చేతుల మీదుగా వాల్మీకి సంఘం కార్యదర్శి శీలం భాస్కర్ నాయుడుని ఘనంగా సన్మానించారు ఈ కార్యక్రమంలో కర్ణాటక రాష్ట్రం ముఖ్యమంత్రి సిద్ధరామయ్య, తదితరులు పాల్గొన్నారు.

# ఓంకార దేవస్థానం మహాశివరాత్రి ఆహ్వాన పత్రికను ఆవిష్కరించిన ఎంఎల్ఏ బుడ్డా

**నంద్యాల, ఫిబ్రవరి 9(తెలుగు - వెలుగు):** శ్రీ ఉమామహేశ్వర ఓంకార సిద్దేశ్వర స్వామి దేవస్థాన మహాశివరాత్రి బ్రహ్మోత్సవ ఆహ్వాన పత్రికను శ్రీశైలం నియోజకవర్గం శాసనసభ్యులు బుడ్డా రాజశేఖర్ రెడ్డి ఆదివారం ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో దేవస్థానం ఈవో ఏ.నాగప్రసాద్, అర్చకులు యు.మల్లికార్జునరావు, చెన్నారెడ్డి, ఈశ్వర్ రెడ్డి, అన్నెం శంకర్ రెడ్డి, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

**సిరివెళ్ల, ఫిబ్రవరి 9(తెలుగు - వెలుగు):** మండల పరిధిలోని గోవింద పల్లె లోని జడ్పీహై స్కూల్లో 1998-99 సంవత్సరం పదవ తరగతి విద్యనభ్యసించిన పూర్వ విద్యార్థుల అత్మీయ సమ్మేళనం ఆదివారం జరిగింది. ఈ సందర్భంగా 26 ఏళ్ల తర్వాత కలిసిన పూర్వ విద్యార్థులు నాటి మధుర జ్ఞాపకాలను గుర్తు చేసుకుం టూ ఆనందంగా , సంతోషంగా గడిపారు. పూర్వ విద్యార్థులు తమకు విద్యను బోధించిన నాటి ఉపాధ్యాయులను ఘనంగా సత్కరించారు. అనంతరం పాఠశాల విద్యా కమిటీ చైర్మన్ ను పూల మాలలతో శాలువలతో సన్మానించారు. తల్లిదండ్రుల సహకారం ఉన్నంత వరకు విద్యార్థులు ఉన్నత స్థాయికి ఎదుగుతారని ఉపాధ్యాయులన్నారు. విద్యా కమిటీ చైర్మన్ మాట్లాడుతూ మీ సమస్యలను మా దృష్టికి తీసుకొని వస్తే పరిష్కరిస్తానని అన్నారు. ఉపాధ్యాయులందరూ విద్యార్థులకు మంచి బోధన ఇచ్చి టెన్త్ క్లాస్ పరీక్షల్లో ప్రథమ స్థానంలో మన పాఠశాల మండల స్థాయిలోనే మంచి పేరు తీసుకుని రావాలి అని ఉపాధ్యాయులకు తెలియజేశారు. ఉపాధ్యాయులకు నా సహకారం ఎల్లవేళలా ఉంటుందని తెలిపారు. పూర్వపు విద్యార్థుల గౌరవనీయులైన మహేశ్వర రెడ్డిని శాలువలతోపూల మాలలు వేసి సత్కరించారు మేమెంటోలను అందజేశారు.పాఠశాల పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.





# ఆదర్శంగా" అన్నెం" కుటుంబ సంబరాలు...

- అన్నెం వారి ఆత్మీయ సమ్మేళనం అదరహో....
- ఆదర్శం" అన్నెం" కుటుంబ సమ్మేళనం...
- అనురాగ బంధాల నందన వనం కుటుంబం



**నంద్యాల, ఫిబ్రవరి 9(తెలుగు - వెలుగు):** ఉమ్మడి కుటుంబాలు భారతీయ సంస్కృతీ సాంప్రదాయాలకు మూలాధారాలు.నాడు సమిష్టి కుటుంబ వ్యవస్థ ప్రపంచంలోనే భారతదేశాన్ని ఉన్నత స్థానంలో ఉంచింది ..కాలం మారింది. నేడు దేశమంతటా చిన్న కుటుంబ భావన బలపడింది .ఉమ్మడి కుటుంబ వ్యవస్థ మరుగున పడింది. గతంలో కుటుంబంలోని పెద్దవారు ఆదర్శంగా ఉండేవారు . కుటుంబ సభ్యులంతా వారి బాటలో పయనించేవారు. కుటుంబ పెద్దల అడుగుజాడల్లో ఉమ్మడి కుటుంబ సభ్యులు నడుచుకునేవారు. ఆత్మీయత అనురాగాల పొదరిల్లే కుటుంబం .తాతమ్మ నానమ్మ అంటూ అల్లరి చేసే బుజ్జాయిల అనురాగపు పలుకులు, అమ్మానాన్నల వాత్సల్యంతో కూడిన దీవెనలతో భావితరాల సద్గుణాలకు, సంస్కారానికి ఇల్లే పునాదిగా నిలుస్తుంది.. నేడు ఉమ్మడి కుటుంబ వ్యవస్థ కనుమరుగుతున్న నేపథ్యం మనకు కనిపిస్తుంది.. ఎవరికి వారే యమునా తీరే అన్న చందంగా వ్యష్టి కుటుంబాలతో సమాజం ముందుకు నడుస్తుంది. ఇలాంటి తరుణంలో కుటుంబ వ్యవస్థ ఔన్నత్యాన్ని చాటడానికి అందరికీ మార్గదర్శకంగా నాలుగు తరాల కుటుంబ సభ్యులతో వేడుకలు నిర్వహించింది ఓ కుటుంబం. .. ఆ కుటుంబమే "అన్నెం" ఇంటి పేరు గల కుటుంబం... ఆదివారం కర్నూలు లోని నంద్యాల చెక్ పోస్ట్ సమీపంలోని" గెలాక్సీ ఫామ్ హౌస్" ఈ సంబరాలకు వేదికయింది.. అప్పటి ఉమ్మడి కర్నూలు జిల్లా ప్రస్తుతం ప్రకాశం జిల్లా కంభం మండలంలోని లింగాపురం కు చెందిన అన్నెం కుటుంబీకులు ఆత్మీయ సమ్మేళనం పేరుతో రోజంతా విందు వినోదాలతో ఆత్మీయ పలకరింపులతో ఆనందంగా గడిపారు. 60 సంవత్సరాలు దాటిన పెద్దవారిని సత్కరించారు. అన్నెం ఉల్లక్కి రెడ్డి ,అన్నెం నాంచార రెడ్డి కుటుంబాలకు చెందిన నాలుగు తరాల కుటుంబ సభ్యులు ఉద్యోగరీత్యా, వ్యాపార రీత్యా దేశ విదేశాల్లో నివసిస్తున్నారు. వారంతా ఒకచోట చేరి తమ ఆత్మీయతను చాటుకోవడం విశేషం. దశాబ్దం క్రితం కర్నూలు లో ఇలాగే కుటుంబ సమ్మేళనం నిర్వహించారు. మళ్లీ ఈ ఏడాది ప్రణాళికా బద్ధంగా ఈ కార్యక్రమం నిర్వహించడం ఆనందదాయకంగా ఉందని కుటుంబ సభ్యులు అభిప్రాయ పడ్డారు. సుమారు 150 మంది కుటుంబ సభ్యులు ఈ కార్య క్రమంలో పాల్గొనడం విశేషం. ఆర్టిస్టులతో మిమిక్రీ, మ్యాజిక్ ప్రోగ్రాములు కూడా ఏర్పాటు చేసుకుని పిల్లలు, పెద్దలు సంబ రాలు సంబరాలు నిర్వహించని కుటుంబ ఐక్యతను చాటారు. భవిష్యత్తులో తమ కుటుంబ సభ్యులు ఏ ప్రాంతంలో ఉన్నా వారు నిర్వహించుకునే శుభ కార్యక్రమాలకు వీలైనంతమంది కుటుంబ సభ్యులు హాజరుకావాలని నిర్ణయించుకున్నట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో శ్రీనివాస రెడ్డి, ప్రకాష్ రెడ్డి, సాంబశివారెడ్డి , ఇంద్రసేనారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

### బాంధవ్యాల విలువ తెలుస్తుంది: డాక్టర్ అన్నెం ప్రతాపరెడ్డి వైజాగ్



ఇలాంటి సమ్మేళనాల వల్ల కుటుంబ సంబంధాలు సమన్వయము, పరస్పర సహకారము బలపడతాయి. బంధువుల మధ్య పరిచయాలు పెరుగుతాయి. కుటుంబ సభ్యుల కెరీర్, వివాహ సంబంధాలకుకు దోహదపడుతుంది.

### సహకార భావన పెరుగుతుంది: అన్నెం రజనీకాంత్ రెడ్డి సాఫ్ట్ వేర్ ఇంజనీర్(హైదరాబాద్)



రక్తసంబంధీకుల మధ్య ఆత్మీయత ,అనురాగం సహకార భావన పెంపొందించడానికి ఇలాంటి కార్యక్రమాలు దోహదపడతాయి తల్లిదండ్రులతో పాటు అవ్వా,తాతలు తదితర కుటుంబ పెద్దల పట్ల గౌరవము పెరుగుతుంది. బంధుత్వం మాధుర్యం తెలుస్తుంది. పెద్దల పట్ల విధేయత గౌరవభావం పెరుగుతాయి .

### సహకారానికి తొలి వేదిక కుటుంబం: అన్నెం సూర్యప్రకాశ్ రెడ్డి , వ్యాపారవేత్త, కర్నూలు



జీవనశైలిలో కొత్త అనుభవాలెదురైనా ఏనాటి కానాడు నూతనత్వాన్ని సంతరించుకున్నది కుటుంబం. పాత తరాలకు ఆసరాగా భావి తరాలకు ఆలంబనగా విలువల పునాదులపై నిలబడేది కుటుంబం.. మా కుటుంబ మంతా ఒకే చోట చేరి సంబరాలు చేసుకోవడం ఎంతో ఆనందాన్నిచ్చింది.

### కుటుంబ బంధాలు బలపడాలి: అన్నెం శ్రీనివాస రెడ్డి తెలుగు పండిట్



పిల్లల నడతకు ఉజ్వల భవితకు దిశ దశ నిర్ధేశించి ప్రేమ ,వాత్సల్యము దయ కరుణ అభిమానం పెంచేది కుటుంబం. వియ్యం నెయ్యం సోదరభావం కలగల సిన భారతీయ కుటుంబం వసుదైక కుటుంబం. కుటుంబ సభ్యులు ఆత్మీయ సమ్మే ళనం నిర్వహి ంచుకుని పరస్పర పరిచయాలు పెం చుకోవడం హర్షించదగ్గ విష యం.. అన్నెం శ్రీనివాస రెడ్డి(తెలుగు పండిట్)

# ప్రజల నుండి వినతులను స్వీకరించిన మౌలాన షేక్ ముస్తాక్ అహ్మద్



**నంద్యాల, ఫిబ్రవరి 9(తెలుగు - వెలుగు):** పట్టణం లోని పద్మావతి నగర్ లో ఉన్న ఆంధ్ర రాష్ట్ర మైనారిటీస్ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ మౌలాన షేక్ ముస్తాక్ అహ్మద్ క్యాంపు కార్యాలయంలో మౌలానా షేక్ ముస్తాక్ అహ్మద్ స్వయంగా ప్రజల నుంచి వచ్చిన వినతులను స్వీకరించారు.అనంతరం మౌలాన షేక్ ముస్తాక్ అహ్మద్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మరియు యువ నాయకులు ఐటి, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ఎన్నికల ముందు ఇచ్చిన హామీల మేరకు ముస్లింలకు అత్యధిక ప్రాధాన్యతిస్తున్నారని పేర్కొన్నారు. రాష్ట్రంలోని ముస్లింల కు మైనార్టీ రుణాలు ఇచ్చేందుకు ముఖ్యమంత్రికి నివేదిక ఇచ్చామని దాని ప్రకారం భవిష్యత్తులో రుణాలు వస్తాయని పేర్కొన్నారు. రాష్ట్రంలోని ప్రభుత్వ మసీదులో ఉన్న ఖాజియులకు గౌరవ వేతనం విడుదల చేయాలని కోరారని సీఎం దృష్టికి తీసుకు వెళ్లానని పేర్కొన్నారు. రాష్ట్రంలోని రెండోవ విడతలో దరఖాస్తు చేసుకున్న మౌజిన్ ఇమాములకు గౌరవ వేతనం విడుదల చేయడానికి కృషి చేస్తునామని ముఖ్యమంత్రి కి తెలియజేశామని పేర్కొన్నారు. నంద్యాల జిల్లాలతో పాటు నలుమూలల నుంచి వచ్చినటువంటి ముస్లిం మైనార్టీ ప్రజలు మౌలానా షేక్ ముస్తాక్ అహ్మద్ తో చర్చించారు. రాష్ట్రవ్యాప్తంగా ముస్లింల సంక్షేమానికి అభివృద్ధికి ఉమ్మడి కూటమి ప్రభుత్వంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కట్టుబడి ఉన్నారని మైనార్టీల సంక్షేమమే టిడిపి ప్రభుత్వ ధ్యేయంగా భావిస్తున్నారని మౌలానా షేక్ ముస్తాక్ అహ్మద్ పేర్కొన్నారు. భవిష్యత్తులో ప్రతి గ్రామంలోనూ టిడిపి పార్టీ బలోపేతానికి ఓ ప్రణాళికను రూపొందిస్తున్నామన్నారు. అవినీతి ఆస్కారం లేనటువంటి స్వచ్ఛమైన పరిపాలనందిస్తున్న ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకి ప్రతి ముస్లిం కార్యకర్త రుణపడి ఉంటారని తెలిపారు. గత వైసిపి పాలనలో ఐదు సంవత్సరాలు జగన్ రెడ్డి ముస్లింలకు ఒక్క హామీ నెరవేర్చలేదని ఆరోపించారు. దుల్హాన్స్ పథకం తో పాటు పలు పథకాలను నిర్వీర్యం చేశారన్న రు. రాబోయే 10 సంవత్సరాలలో ప్రతి ముస్లిం నాయకుడు కార్యకర్తలు టిడిపి పార్టీకి భరోసాగా ఉంటారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు పాల్గొన్నారు.



# డోన్ నియోజకవర్గ స్థాయి బీజేపీ కార్యకర్తల సమావేశం





- ముఖ్య అతిధిగా హాజరైన జిల్లా బీజేపీ అధ్యక్షుడు అభిరుచి మధు
- డాక్టర్ అభిరుచి మధుకు ఘన స్వాగతం పలికిన డోన్ బీజేపీ నాయకులు, కార్యకర్తలు

**డోన్, ఫిబ్రవరి 9(తెలుగు - వెలుగు):** డోన్ నియోజకవర్గ స్థాయి బీజేపీ కార్యకర్తల సమా వేశం ఆదివారం డోన్ పట్టణం లో నిర్వహించారు. ఈ సమావేశానికి నంద్యాల జిల్లా బీజేపీ అధ్యక్షుడు డాక్టర్ అభిరుచి మధు ముఖ్య అతిధి గా హాజరయ్యారు. డోన్ నియోజకవర్గ బీజేపీ కన్వీనర్ సందు వెంకటరమణ ఆధ్వర్యంలో బైక్ ర్యాలీతో, పూల వర్షంతో అభిరుచి మధుకు ఘన స్వాగతం పలికారు.ఈ సందర్భంగా జిల్లా బీజేపీ అధ్యక్షుడు అభిరుచి మధు మండల కమిటీల గురించి, నామినేటెడ్ పదవులపై నియోజకవర్గంలో పార్టీ బలోపేతంపై కార్యకర్తలకు దిశానిర్దేశం చేశారు, కేంద్ర ప్రభుత్వ నిధులతో



గ్రామాలలో ప్రధానమంత్రి ఆవాస్ యోజన పథకం కింద ఇల్లు ఇవ్వడం , ప్రధానమంత్రి గ్రామీణ సడక్ యోజన పథకం కింద గ్రామీణ రోడ్లు వేయడం జరుగుతుందని, అనేక అభివృద్ధి కార్యక్రమాలు జరుగుతున్నాయని, వాటిని అన్నింటిని ప్రజల్లోకి తీసుకెళ్లాలని కార్యకర్తలకు దిశానిర్దేశం చేశారు.డోన్ పట్టణ బీజేపీ అధ్యక్షులు బద్రి సుధాకర్, రూరల్ అధ్యక్షుడు, రవికుమార్, బేతంచెర్ల రూరల్ అధ్యక్షుడు, ఆంజనేయులు, సీనియర్ నాయకులు.బొగ్గరపు నటరాజ్, నాగ మోహన్, పలుకూరు మధుమోహన్ రెడ్డి, ఒంటెద్దు కిరణ్ పాల్గొన్నారు.



# షెడ్యూల్ కులాల రిజర్వేషన్ 15% నుండి 18%కి పెంచాలి: ఎమ్మెల్యే కడియం శ్రీహరి



**హనుమకొండ, ఫిబ్రవరి 9(తెలుగు - వెలుగు):** 2011జనాభా లెక్కల ప్రకారం షెడ్యూల్ కులాల జనాభా 15% ఉందని కానీ ఉప్పుడు 18%కి పెరిగిందని, జనాభా ప్రాతిపదికన రిజర్వేషన్లను పెంచాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ విషయంలో కాలయాపన జరగకుండా తక్షణమే షెడ్యూల్ కులాలకు ఏ. బీ. సి వర్గీకరణ ఆధారంగా అమలు చేయాలని కోరారు. దేశంలో ఈ రాష్ట్ర ప్రభుత్వం ముందుకు రాని సమయంలో తెలంగాణ ప్రభుత్వం, సీఎం రేవంత్ రెడ్డి ముందుకు వచ్చి షెడ్యూల్ కూలాల వర్గీకరణకు చట్టభద్దత కల్పించడంతో పాటు షెడ్యూల్ కులాలను ఏ. బీ. సి కేటగిరీలుగా రిజర్వేషన్లు అమలు చేస్తామని ప్రకటించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి మాదిగ, మాదిగ ఉప కులాల పక్షానా ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

# దివ్యాంగ కళాకారుల ప్రతిభ అద్వితీయం

- దివ్యాంగుల సంక్షేమ శాఖ అధికారి జే. జయంతి





**హనుమకొండ, ఫిబ్రవరి 9(తెలుగు - వెలుగు):** తెలంగాణ రాష్ట్ర భాష సాంస్కృతిక శాఖ సౌజన్యంతో విద్య ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఈరోజు హనుమకొం డలోని అంబేద్కర్ భవన్ హాల్ లో ఉభయ తెలుగు రాష్ట్రాల దివ్యాం గుల సాంస్కృతిక ఉత్సవం ? 2025 కార్యక్రమం ఘనంగా జరిగింది. ఫౌండేషన్ వ్యవస్థాపకులు బిల్ల మహేందర్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో జిల్లా దివ్యాంగుల సంక్షేమ శాఖ అధికారి జె. జయంతి ముఖ్య అతిథిగా పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసి మాట్లాడారు. దివ్యాంగులు అన్ని రంగాలలో ముందంజలో ఉండేవిధంగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని, వారి కళలు సమాజానికి తెలిసేవిధంగా ప్రోత్సాహం అందిస్తూ, భిన్నమైన కార్యక్రమాలు చేస్తున్న విద్య ఫౌండేషన్ సభ్యులను అభినందించారు. అతిథులుగా విచ్చేసిన ప్రముఖ సాహితీవేత్త, ఆర్ట్స్ అండ్ సైన్స్ కాలేజ్ రిటైర్డ్ ప్రిన్సిపాల్ డా. బన్న అయిలయ్య మాట్లాడుతూ.. దివ్యాంగులలో అద్భుతమైన కళలు దాగి ఉన్నాయని, వాటిని వెలికి తీసేవిధంగా ఫౌండేషన్ చేస్తున్న కృషి అభినందనీయమన్నారు. రెడ్ క్రాస్ సొసైటీ ప్రతినిధులు పొట్లపల్లి శ్రీనివాసరావు మరియుఇ. వి. శ్రీనివాసరావు మాట్లాడుతూ.. దివ్యాంగ విద్యార్థుల కళలు అపూర్వంగా ఉన్నాయని వారికి భవిష్యత్తులో మా వంతు సపోర్ట్ అందిస్తామని అన్నారు. ఫౌండేషన్ అధ్యక్షుడు బిల్ల మహేందర్ మాట్లాడుతూ దివ్యాంగులలో ఆత్మస్థైర్యం నింపడం, వారి కళలను సమాజానికి పరిచయ చేయడం, వారు సకలాంగులతో సమానంగా అన్ని రంగాలలో రాణించగలరనే భావనను కల్పించే ఆశయంతో మా ఫౌండేషన్ ద్వారా ఈ సాంస్కృతిక ఉత్సవాన్ని నిర్వహించామని పేర్కొన్నారు. కార్యక్రమంలో రెండు తెలుగు రాష్ట్రాల నుండి విచ్చేసిన యాభై మంది దివ్యాంగ కళాకారుల ప్రతిభ అందరిని అద్భుతంగా ఆకట్టుకుంది. వారికి ఫౌండేషన్ సభ్యులు సత్కారం చేశారు. అంతే కాకుండా జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో ప్రతిభ కనబరిచిన దివ్యాంగ క్రీడాకారులను కూడా సన్మానించారు. కార్తీక రాజు ఆహ్వానం పలికిన ఈ కార్యక్రమంలో గురిజాల తిరుపతి రెడ్డి, కె. మాధవి రెడ్డి, అనితారెడ్డి, రోటరీ క్లబ్ నేతలు ఎస్. ప్రభాకర్, ప్రవీణ్ రావు, దేవా సంఘం నేతలు హబీబ్ మియా, లక్ష్మయ్య తదితరులు అతిథులుగా పాల్గొని మాట్లాడారు. మల్లికాంబ మనోవికాస కేంద్రం నుండి రాంలీల, కళ్యాణ్, బన్ను మనోవికాస కేంద్రం నుండి కిరణ్మయ్, టిటిడి బధిరుల పాఠశాల నుండి శరత్కళ, ఒయాసిస్ ఆశ్రమం నుండి ప్రకాశ్, స్పందన ఆశ్రమం నుండి సుచరిత పాల్గొన్నారు. ఫౌండేషన్ సభ్యులు కలకోట్ల నరేందర్, కొక్కుల కృష్ణయ్య, శ్రీనివాస్, రవి కుమార్, మల్లికార్జున్, బిల్ల సరిత, గట్టు రాధిక, గజ్జెల స్వరూపరాణి, వైద్యం వాణిరాణి, అనితారాణి, రాజిరెడ్డి, ఉషారాణి, కరుణశ్రీ తదితరులతో పాటు వివిధ సంఘాల ప్రతినిధులు, ఉపాధ్యాయులు, కళాభిమానులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# అనాథ పిల్లల చదువుకు రూ.10 వేలు అందజేసిన సామాజిక సేవకులు సూరజ్ శివశంకర్

**జగిత్యాల, ఫిబ్రవరి 9(తెలుగు - వెలుగు):** తండ్రి హత్యకు గురైనాడు. తల్లి జైలుకు వెళ్ళడంతో పిల్లలు ఇద్దరు అనాథలైనారు. కామారెడ్డి జిల్లా బిక్కనూరు మండలం మల్లుపల్లికి చెందిన మాలే నారాయణ భార్య లక్ష్మి చేతిలో హత్యకు గురైనాడు. జగిత్యాల జిల్లా పట్టణ సామాజిక సేవకులు సూరజ్ శివశం కర్, తన తల్లిదండ్రుల జ్ఞాపకార్థం 10 వేల రూపాయలు అనాథలైన పిల్లలు సాహిత్య, సాత్విక్ ల వద్దకు వెళ్ళి అందించి, కుటుంబాన్ని పరామర్శించి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. సంతోషంగా బ్రతుకుతున్న కుటుంబం లోని పెద్ద దిక్కైన తండ్రి హత్యకు గురై మృతి చెందాడని పిల్లలు వారి నాన మ్మ బోరున విలపించారు. సూరజ్ శివశంకర్ పిల్లలకు ధైర్యం చెప్పి శ్రద్ధగా చదువుకొని తండ్రి పేరు నిలబెట్టాలని కోరారు. ఇట్టి ఆర్థిక సహాయం అందించే కార్యక్రమంలో కుటుంబ సభ్యులు, ఉన్నారు.



# కోర్టు తీర్పును శిరీష వహిస్తా..: ఎమ్మెల్యే కడియం శ్రీహరి



**హనుమకొండ, ఫిబ్రవరి 9(తెలుగు - వెలుగు):** పార్టీ ఫిరాయింపుపై కోర్టు తీర్పుకు కట్టుబడి ఉంటానని, ఒకవేళ ఉపఎన్నిక వచ్చిన సిద్ధంగా ఉన్నానని స్టేషన్ గన్ పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి అన్నారు. ఆదివారం హనుమకొండ ప్రశాంతినగర్ కాలనీలోని క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో కడియం శ్రీహరి మాట్లాడుతూ..పార్టీ ఫిరాయింపులపై మాట్లాడే నైతిక అర్హత బిఆర్ఎస్ పార్టీకి లేదని మాజీ ఉప ముఖ్యమంత్రి, స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి అన్నారు. బిఆర్ఎస్ పార్టీ ఒకసారి వెనక్కి తిరిగి చూసుకోవాలని, పార్టీ ఫిరాయింపులను ప్రోత్సహించి, ఫిరాయింపుల చట్టాన్ని ఉల్లంగించి 10ఏళ్లలో 36మంది ఎమ్మెల్యేలకు చేర్చుకున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. వ్యవస్థను భ్రష్టు పట్టించిందే బిఆర్ఎస్ పార్టీ అని, వాళ్ళు చేస్తే సంసారం.... వేరే వాళ్ళు చేస్తే వ్యభిచారమా అని ప్రశ్నించారు. ఎమ్మెల్యేల అనర్హత పిటిషన్ సుప్రీం కోర్టులో ఉందని, ఎవరైనా కోర్టు తీర్పుకు లోబడి ఉండాల్సిందేనని, ఒకవేళ ఉప ఎన్నికలు వస్తే ఎదుర్కోవడానికి సిద్ధంగా ఉన్నట్లు స్పష్టం చేశారు.

# జగిత్యాలలో ఘనంగా 54వ పిఆర్టియు టీఎస్ ఉపాధ్యాయ సంఘం ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



**జగిత్యాల, ఫిబ్రవరి 9(తెలుగు - వెలుగు):** పంచాయతీరాజ్ ఉపాధ్యాయల సంక్షేమం కొరకు సామల యాదగిరి స్థాపించిన పిఆర్టియు 54వ ఆవిర్భావ దినోత్సవ వేడుకల జగిత్యాల జిల్లా శాఖ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు పిఆర్టియు టీఎస్ జగిత్యాల జిల్లా శాఖ అధ్యక్షులు బోయిని పెల్లి ఆనందరావు జెండాను ఆవిష్కరించారు ఈ సందర్భంగా జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు బోయినపల్లి ఆనందరావు యాల్ల అమర్నాథ్ రెడ్డి లు మాట్లాడుతూ పి ఆర్ టి యు టి ఎస్ ఆవిర్భావం నుండి ఉపాధ్యాయుల సంక్షేమం కొరకు జీరో వన్ జీరో జీతాలు బదిలీలు పదోన్నతుల లో కౌన్సిలింగ్ విధానం హై స్కూల్ లలో ఫిజికల్ సైన్స్ ఇంగ్లీష్ పోస్టుల మంజూరి మహిళ ఉపాధ్యాయులకు మెటర్నిటీ చైల్డ్ కేర్ లీవులు మంజూరు చేయించిన ఘనత పి ఆర్ టి యు దే అని వారన్నారు ప్రభుత్వం గత ఎన్నికల్లో హామీ ఇచ్చిన విధంగా సిపిఎస్ విధానాన్ని రద్దుచేసి ఓ పి ఎస్ ను అమలు చేయాలని వారు అన్నారు ఈ సందర్భంగా చాలా సంవత్సరాలు పి ఆర్ టి యు కు సేవ చేసిన విశ్రాంత ఉపాధ్యాయులు కోగిల సత్యనారాయణ పైడిపల్లి సత్యనారాయణ రావు దండే గంగాధర్ మోర గోవర్ధన్ ల ను సన్మానించారు ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు ఏవిఎన్ రాజు సురేఖ జమున కోగిల కృష్ణ సత్యరాజ్ రవికుమార్ మహేష్ సంధి శ్రీనివాసరెడ్డి కుంభాల శ్రీనివాస్ రెడ్డి రాజేందర్ రెడ్డి రాజేష్ రత్నాకర్ రావు దుబ్బయ్య రాజగోపాల్ వాజిద్ వసంత అనూజ చందన ప్రశాంతి శ్రీదేవి విద్యా దేవి పద్మ తరంగిణి తదితరులు పాల్గొన్నారు

# భక్తుల కొంగు బంగారం... జగిత్యాల శ్రీ భక్త మార్కండేయ దేవాలయం

- నేటి నుంచి 5 రోజుల పాటు ఆలయ బ్రహ్మోత్సవాలు



**జగిత్యాల, ఫిబ్రవరి 9(తెలుగు - వెలుగు):** జగిత్యాల పట్టణంలోని నడి బొడ్డున ఉన్న శ్రీ భక్త మార్కండేయ దేవాలయం భక్తుల పాలిట కొంగు బంగారంగా విరాజిల్లుతోంది. సుమారు 50 సంవత్సరాల క్రితం నిర్మించిన ఆ ఆలయం జిల్లా కేంద్రంలో దివ్య క్షేత్రంగా వెలుగుతుంది. 49వ బ్రహ్మోత్సవాల సందర్భంగా ఆలయాన్ని పద్మశాలి సేవా సంఘం, ఆలయ ఉత్సవ కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో ముస్తాబు చేశారు. కాగా శ్రీ భక్త మార్కండేయ దేవాలయంలో శ్రీ గాయత్రీ మాత, శ్రీ భక్త మార్కండేయుడు, శ్రీ సీతారామంజనేయ స్వామి, శ్రీ దత్తాత్రేయుడు, శ్రీ గణపతి స్వామి, శ్రీ ఆంజనేయ స్వామి, కొలువై ఉన్నారు. నిత్యం భక్తులు ఈ ఆలయానికి వస్తూ పూజలు నిర్వహిస్తూ మొక్కలు చెల్లించుకోవడంతో ఆలయం కిటకిటలాడుతూ ఉంటుంది. 09 ఫిబ్రవరి 2025 నుంచి ఈ నెల 13వ తేదీ వరకు ఆలయంలో ఐదు రోజుల పాటు అంగరంగ వైభవంగా వేడుకలను వేద బ్రాహ్మణుల మంత్రోచ్ఛారణ మధ్య బ్రహ్మోత్సవాలు నిర్వహించేందుకు ఏర్పాట్లు చేసారు. మొదటి రోజు ఆదివారం రోజున ఉదయం 9.00 ని'లకు గణపతి, గౌరీ పూజ, స్వస్తి పుణ్యాహవాచనం, కంకణధారణ, ఋత్విక్ వర్ణనం, నవగ్రహ చతుషష్టి యోగిని, వాస్తుక్షేత్రపాలక, లింగతోభద్ర దేవతల స్థాపన, సాయంత్రం నుండి ధ్వజారోహణం, అంకురారోపణ, మంగళహారతి, మంత్రపుష్పం, తీర్థప్రసాద వితరణతో ప్రారంభమై సోమవారం ఉ"9:00ని"లకు స్థాపిత దేవతారాధన, అగ్ని ప్రతిష్ట, గణపతి హవనం, తీర్థప్రసాద వితరణ, మంగళవారం ఉ" 8:00 లకు స్థాపిత దేవతల పూజ, వేదమాత గాయత్రీ మాతకు పంచామృత అభిషేకం, స్థాపిత దేవత హవనం, మంగళహారతి, మంత్రపుష్పం, తీర్థప్రసాద వితరణ, సాయంత్రం సామూహిక లలిత సహస్రనామ పారాయణం, డోలోత్సవం, వేద సదస్సు, మంగళహారతి, మంత్రపుష్పం, తీర్థప్రసాద వితరణ, బుదవారం ఉ" 8:00 లకు స్థాపిత దేవతలకు రుద్రాభిషేకం, రుద్ర హవనం, మన్యుసూత్ర పారాయణం, పంచసుక్త హవనం, వసంతోత్సవం, మంగళహారతి, మంతపుష్పం, తీర్థప్రసాద వితరణ, గురువారం ఉ" 8:00 లకు స్థాపిత దేవతల పూజ, హవనం, బలిహరణం, పూర్ణాహుతి, అన్నప్రసాద వితరణ, నాకబలి, ధ్వజారోహణం, కుంభోద్వాసన, దేవతాప్రొక్షణం, పల్లకి సేవ, ఏకంతసేవ, మహదాశిర్వచనం, ఆచార్య రుత్విక్ సన్మానం కార్యక్రమాలతో బ్రహ్మోత్సవాలు ముగుస్తుందని పద్మశాలి సేవా సంఘం అధ్యక్ష, కార్యవర్గ సభ్యులు, ఉత్సవ కమిటీ సభ్యులు తెలిపారు. ఐదు రోజుల పాటు వేడుకలు బ్రహ్మో త్సవాల కార్యక్రమంలో భాగంగా దేవాలయంలో ప్రధాన అర్చకులు మేడిపెల్లి శ్రీనివాస్ శర్మ పాటు, శ్రీ తిగుళ్ల విష్ణు శర్మ, ఆంజనేయ శర్మ, ఆధ్వర్యంలో బ్రహ్మోత్సవాల వేడుకలు నిర్వహించనున్నారు.

# అరూరి వెంకటమ్మకు నివాళులర్పించిన బీసీ సంక్షేమ సంఘం నాయకులు



**హనుమకొండ, ఫిబ్రవరి 9(తెలుగు - వెలుగు):** స్టేషన్ ఘన్పూర్‌లోని ఉప్పుగల్ గ్రామం నందు వర్ధన్నపేట మాజీ ఎమ్మెల్యే ఆరూరి రమేష్ తల్లి కీ.శే. ఆరూరి వెంకటమ్మ ఇటీవల మృతి చెందగా.., ఆదివారం బీసీ సంక్షేమ సంఘం వరంగల్ ఉమ్మడి జిల్లా అధ్యక్షులు వడ్లకొండ వేణుగోపాల్ గౌడ్ వారి నివాసానికి వెళ్లి వెంకటమ్మ చిత్ర పటానికి పూలమాలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. బీసీ సంక్షేమ సంఘం జిల్లా నాయకులు పంజాల మధు గౌడ్, పెరుమాండ్ల అనిల్ గౌడ్, సమ్మయ్య, కొడారి అనిల్ తదితరులు పాల్గొన్నారు.

# కార్యకర్త అంతిమయాత్రలో ఎమ్మెల్యే కడియం శ్రీహరి

- పాడె మోసిన ఎమ్మెల్యే కడియం శ్రీహరి



**హనుమకొండ, ఫిబ్రవరి 9(తెలుగు - వెలుగు):** చిల్పూర్ మండలం రాజవరం గ్రామానికి చెందిన మాజీ ఎంపిటిసి శ్యామ్ కుమార్ రెడ్డి అనారోగ్యంతో మృతి చెందారు. విషయం తెలుసు కున్న మాజీ ఉప ముఖ్యమంత్రి స్టేషన్ ఘనపూర్ శాసనసభ్యులు కడియం శ్రీహరి ఆ గ్రామానికి చేరుకొని శ్యామ్ కుమార్ రెడ్డి అంత్యక్రియల్లో పాల్గొని వారి పాడెను మోసి సాను భూతి తెలిపారు. మంచి కార్యకర్తను కోల్పోయామని ఆవేదన వ్యక్తం చేశారు. బాధిత కుటుంబాన్ని పరామర్శించి ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. మృతుడి కుటుంబానికి పార్టీ అండగా నిలబడు తుందన్నారు. ఎమ్మెల్యే వెంట ఆయిల్ ఫెడ్ కార్పొరేషన్ చైర్మన్ జంగా రాఘవరెడ్డి, జిల్లా గ్రంథాలయ చైర్మన్ రాంబాబు, రాష్ట్ర రైస్ మిల్లర్స్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు బెలిదే వెంకన్న, పలువు రు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

# రాములోరి కళ్యాణ తళంబ్రాల వరి ధాన్యం శోభయాత్ర

**బయ్యారం, ఫిబ్రవరి 9(తెలుగు - వెలుగు):** భద్రాద్రి రాముడికి ప్రతి ఏటా తిరు కళ్యాణ మహోత్సవానికి గోటి తలంబ్రాలు తయారు చేయుటకు భక్తులు,భక్తి శ్రద్ధలతో తలంబ్రాలను తయారు చేస్తారు.దానిలో భాగంగా మండల కేంద్రంలోని శ్రీ కోదండ రామచంద్ర స్వామి ఆలయ కమిటీ ఆధ్వర్యంలో రాజమండ్రి నుండి భద్రాద్రి రాముడికి ప్రత్యేక యాజమాన్యంతో సాగు చేసిన వరి ధాన్యం తీసుకువచ్చి గోటి తో వలిచి తలంబ్రాలను ప్రతి సంవత్సరం తయారు చేయడం జరుగుతుందని, రామాలయ అర్చకుడు సుదర్శన చార్యులు ఆదివారం తెలిపారు. గోటితో వలిచిన తలంబ్రాలను శుద్ధ కరణతో శ్రీరామ,జయ రామ, నామ స్మరణ జపం చేస్తూ తయారు చేయాలని రామ భక్తులను కోరారు.ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు పెద్దినేని వెంకటేశ్వర రావు, చల్లగుండ్ల వెంకట నారాయణ, కృష్ణారెడ్డి, సత్తిబాబు, తిరుపతిరావు, పగడాల శ్రీనివాస్,సుమన్, జంపన్న, ఎల్లవుల మల్లయ్య,చందా రామకృష్ణ,తదితరులు పాల్గొన్నారు.



# మాజీ సర్పంచ్ ఎర్రం రెడ్డి సుధాకర్ రెడ్డికి నివాళులు

- ప్రభుత్వ విప్ డోర్నకల్ ఎమ్మెల్యే జాటోతు రామచంద్రునాయక్





**కురవి, ఫిబ్రవరి 9(తెలుగు - వెలుగు):** మండలం నల్లెల్ల గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ ఎర్రం రెడ్డి సుధాకర్ రెడ్డి కి నివాళులు అర్పించినా ప్రభుత్వ విప్ డోర్నకల్ శాసనసభ్యులు డాక్టర్ జాటోత్ రామచంద్రనాయక్ అనంతరం వారి కుటుంబ సభ్యులను పరామర్శించడం జరిగింది.అదే విధంగా అదే గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ కురవి మండల అధ్యక్షులు అంబటి వీరభద్రం గౌడ్ నివాసంలో మండల నాయకులతో ప్రభుత్వ విప్ డోర్నకల్ ఎమ్మెల్యే జాటోత్ రామచంద్రనాయక్ మాట్లాడం జరిగింది.వీరి వెంట కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# అంబేద్కర్ స్టేడియంలో స్వదేశీ మేళా...






**కరీంనగర్ టౌన్, ఫిబ్రవరి 9(తెలుగు - వెలుగు):** స్వదేశీ జాగరణ్ మంచ్ వారి ఆధ్వర్యంలో కరీంనగర్ అంబేద్కర్ స్టేడియంలో ఈనెల 11 నుంచి 16వ తేదీ వరకు స్వదేశీ మేళాను నిర్వహించనున్నట్లు స్వదేశీ మేళా బాధ్యులు తెలిపారు. ఈ మేరకు అంబేద్కర్ స్టేడియంలో పనులు జరుగుతున్నాయి. స్వదేశీ ఉత్పత్తులను ప్రోత్సహించే లక్ష్యంతో ఈ మేళాను నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. ఆరు రోజుల పాటు జరిగే ఈ మేళాలో 120 కంపెనీలు స్టాల్స్ ఏర్పాటు చేయనున్నాయి.

# జగిత్యాలలో ద్విచక్ర వాహనాల దొంగల ముఠా అరెస్ట్



**జగిత్యాల, ఫిబ్రవరి 9(తెలుగు - వెలుగు):** 5 ద్విచక్ర వాహనాలు, 5 సెల్ ఫోన్లు, కారు స్వాధీనం. జక్కుల గోపాల్, సింగం రాజు, నేరెళ్ల నరేష్, సంపత్ కుమార్ స్వామి, బుర్ర రాజేందర్. బైక్ దొంగలు ఒక ముఠాగా ఏర్పడి రాత్రి వేళలో కలమదుగు నుంచి కారులో బయలుదేరి వివిధ గ్రామాల్లో ఇండ్ల ముందు పార్కు చేసిన బైకులు చోరీ చేస్తున్నారు. వీరంతా కలమదుగు, జన్నారం మండలం మంచిర్యాల జిల్లాకు చెందినవారు. వీరిని అరెస్ట్ చేసి రిమాండుకు తరలిస్తున్నట్లు తెలిపిన డిఎస్పీ రఘు చందర్..

## ఎమ్మెల్యేకు స్వామివారి కళ్యాణోత్సవం ఆహ్వాన పత్రిక అందజేత

**జగిత్యాల, ఫిబ్రవరి 9(తెలుగు - వెలుగు):** అర్బన్ మండలం అంబారిపేట్ గ్రామంలో శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో శ్రీ వేంకటేశ్వర స్వామి 25 వ కళ్యాణ వార్షికోత్సవ మహోత్సవ కార్యక్రమానికి హాజరుకావాలని ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్ ని వారి నివాసం లో మర్యాద పూర్వకంగా కలిసి ఆహ్వాన పత్రిక అందజేసిన అంబారి పేట్ వెంకటేశ్వర ఆలయ కమిటీ సభ్యులు,గ్రామ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.



# సిపిఎస్ ఉద్యోగులు మల్క కొమరయ్య గెలుపుకు కృషి చేయాలి

- టీసిపిఎస్ఈయు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి హన్మండ్ల భాస్కర్



**కరీంనగర్ జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి 9(తెలుగు - వెలుగు):** కరీంనగర్ జిల్లా: కరీంనగర్, మెదక్,ఆదిలాబాద్, నిజామాబాద్, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ తాపస్ అభ్యర్థి మల్క కొమురయ్య గెలుపుకు సిపిఎస్ ఉద్యోగులు కృషి చేయాలని టిసిపిఎస్ఈయు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి హన్మండ్ల భాస్కర్ అన్నారు. గన్నేరువరం మండలంలోని గుండ్లపల్లిలో ఆదివారం విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ రాష్ట్ర శాఖ ఏకగ్రీవ తీర్మానంతో మల్క కొమురయ్యకు మద్దతు ప్రకటించామని తెలిపారు. మల్క కొమురయ్య గెలుపు ను ఎవరు ఆపలేరని అన్నారు. ఉపాధ్యాయుల సమస్యలపై సంపూర్ణ అవగాహన గల వ్యక్తిని మనం ఎమ్మెల్సీగా గెలిపించాల్సిన ఆవశ్యకత ఉందని అన్నారు. సిపిఎస్ ఉద్యోగులంతా ఏకతాటిపై ఉండి గెలిచే అభ్యర్థి మల్క కొమురయ్య గెలుపు కోసం ప్రతి ఉపాధ్యాయుడి వద్దకు వెళుతున్నారని అన్నారు.

# హిందూ ముస్లింలను రెచ్చగొట్టి పబ్బం గడుపుకునే చరిత్ర కేంద్రమంత్రి,స్థానిక పార్లమెంట్ సభ్యులు, బండి సంజయ్‌ది

- ముస్లింలకు రిజర్వేషన్లు వద్దు అని చెప్పడానికి నువ్వు ఎవరు?
- ఎండి తాజ్, అధ్యక్షులు జిల్లా కాంగ్రెస్ మైనార్టీ సెల్..




**కరీంనగర్ టౌన్, ఫిబ్రవరి 9(తెలుగు - వెలుగు):** స్థానిక పార్లమెంట్ సభ్యులు బండి సంజయ్ ముస్లింలను ఉద్దేశించి మాట్లాడుతూ బీసీలలో ముస్లింలను చేర్చవద్దంటూ అనడం సరి అయినది కాదు, మేము ఎప్పుడైనా బీసీలకు ప్రభుత్వాలు రిజర్వేషన్లు పెంచితే ఇంతెందుకు పెంచినారు అని ప్రశ్నించినామా అడ్డుకున్నామా?నీవు అర్బన్ బ్యాంకు డైరెక్టర్ నుండి కేంద్ర మంత్రిగా ఎదిగినా కూడా ఇంకా నీ బుద్ధి ,ప్రవర్తన మారలేదు,కుంభమేళాలో చాలామంది హిందూ భక్తులు తొక్కిసలాటలో చనిపోయి, గాయపడిన వారిని ముస్లింలు మసీదులకు తీసుకుపోయి అన్ని విధాలుగా ఆదుకొని, సౌకర్యాలు కల్పించిన ఘనత ముస్లింలది,బండి సంజయ్ హిందూ, ముస్లింలను రెచ్చగొట్టి పబ్బం గడుపుకునే చరిత్ర నీది, నీవు చేసిన అభివృద్ధి గురించి మాట్లాడకుండా మసీదుల తవ్వుతాం , ముస్లింలకు రిజర్వేషన్ కల్పించవద్దు అని మాట్లాడుతావు ,ముస్లింలకు రిజర్వేషన్లు కల్పించిన ఘనత కాంగ్రెస్ పార్టీది,భారతదేశంలో 30% ముస్లింలు ఉన్నారు. దీంట్లో 90% పేదలు ఉన్నారు మాకు ఎందుకు రిజర్వేషన్లు కల్పించవద్దు? మాకు రిజర్వేషన్లు కల్పించవద్దు అనడానికి నువ్వెవరు, భారత దేశ రాజ్యాంగం ప్రకారం మాకు రిజర్వేషన్లు కల్పించమంటున్నాం, డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు మాకు ఐదు శాతం రిజర్వేషన్లు ఇస్తే ,దొంగ లెక్కలు చూపించి దానిని నాలుగు శాతం చేసింద్రు, ముస్లింలలో షేక్ ,మహమ్మద్ లాంటి కొన్ని వర్గాలకు రిజర్వేషన్లు ఇస్తున్నారు. సయ్యద్ ,పఠాన్, మొగల్స్, వారికి కూడా రిజర్వేషన్లు కల్పించాలని కోరుతున్నాం, మాకు 8% నుండి 10% వరకు రిజర్వేషన్ కచ్చితంగా కావాలి ప్రతి ఏటా రెండు కోట్ల ఉద్యోగాలు కల్పిస్తామన్న మీరు ఇప్పటివరకు ఎన్ని ఉద్యోగాలు ఇచ్చింద్రు బహిర్గతం చెయ్యాలి ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గాడిద గుడ్డు అని అంటున్నావు, పది సంవత్సరాల నుండి మా ప్రభుత్వం అక్కడ లేదు తమిళనాడు, కేరళ, ఇంకా కొన్ని రాష్ట్రాల్లో మీరు గెలవలేదు మరి మీది గాడిద గుడ్డు, హిందూ, ముస్లింల మధ్య చిచ్చు పెట్టి ఇప్పుడిప్పుడు కొన్ని రాష్ట్రాల్లో మీరు గెలుస్తున్నారు నాయకులు షహెన్షా కలియముద్దీన్ షహెన్షా, అబ్దుల్ బారి, సిరాజ్, బషీర్, షబానా మహమ్మద్ ,అనీఫ్, ఇమ్రాన్, నుస్రత్, ఫిరోజ్ ,షాకీర్, సయ్యద్ అన్వర్, సయ్యద్ ఖలీల్, మహమ్మద్ కాజా ,అక్రమ్ ,జమీల్, జమాల్ ఖాన్, ముజాహిద్, ఖాజా ఖాన్ ,ఆరిఫ్ ఖాన్ ,లాయిక్ ఖాద్రి తదితరులు పాల్గొన్నారు.

# ఏక్ మినార్ మజీద్ ఐదోసారి అధ్యక్షులుగా ఎన్నికైన మొహమ్మద్ జలాలుద్దీన్ అక్బర్..



**హుజూరాబాద్, ఫిబ్రవరి 9(తెలుగు - వెలుగు):** ఆదివారము రోజు ఏక్ మినార్ మజీద్ లో కమిటీ ఎన్నికలు నిర్వహించినా ఈ ఎన్నికలకు స్థానిక హుజూరాబాద్ జామి మజీద్ ఈద్గా %ఒ% కబ్రస్తాన్ మేనేజ్మెంట్ కమిటీ ఆధ్వర్యంలో ఎన్నికలు నిర్వహించగా ఎన్నికలకు ఏకగ్రీవంగా తీర్మానం చేయడం జరిగింది. ఎన్నిక అయ్యేటట్టు అందరూ సహకరించడం జరిగింది. హుజూరాబాద్ జామి మజీద్ ఈద్గా %ఒ%కబ్రస్తాన్ మేనేజ్మెంట్ కమిటీ అధ్యక్షులు మొహమ్మద్ ముజాహిద్ హుస్సేన్ ఆధ్వర్యంలో ముస్లింలను ఉద్దేశించి మాట్లాడుతూ ముస్లింలందరూ ఐక్యంగా ఉండాలని అందరూ ఐక్యంగా ఉంటే ఈ కార్యవర్గానికి ఎన్నుకున్నట్లయితే ఏక్ మినార్ మజీద్ అభివృద్ధి కొరకు అందరు కృషి చేసిన వారు అవుతారు కనుక గతం నుండి ఇప్పటివరకు ఏక్ మినార్ మజీద్ అధ్యక్షులుగా మహమ్మద్ జలాలుద్దీన్ అక్బర్ ఇప్పటివరకు మజీద్ అభివృద్ధి కొరకు ఎంతో కృషి చేసినారు కనుక పోటా పోటీ లేకుండా అందరూ ఒకటై ప్రశాంత వాతావరణంలో హుజూరాబాద్ ఏక్ మినార్ మజీద్ నూతన కార్యవర్గానికి అందరూ సహకరించాలని ముస్లిం సోదరులందరికీ విజ్ఞప్తి చేయగా మహమ్మద్ ముజాహిద్ హుస్సేన్ అందరూ కలిసి ఎనిమినార్ మజీద్ నూతన కార్యవర్గానికి ఏకగ్రీవంగా ఎన్నుకోవడానికి అభిప్రాయం తెలియజేశారు. అందువలన ఆదివారం రోజు మధ్యాహ్నం అందరి అభిప్రాయం ప్రకారం నూతనముగా 2025 నుండి 2028 వరకు రెండు సంవత్సరాలు కొరకు నూతన కార్యవర్గానికి ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఏక్ మినర్ అధ్యక్షులు :- మొహమ్మద్ జలాలుద్దీన్ అక్బర్ కార్యదర్శి:-ఎండీ హుస్సేన్ కోశాధికారి:- మొహమ్మద్ నవాబ్ ఉపాధ్యక్షులు:- సయ్యద్ అంకుష్ (1) మహమ్మద్ మతి హైమత్ ఖాన్. మహమ్మద్ హుస్సేన్. మీర్జా ఆఫ్జల్. మహమ్మద్ రామీజ్ అహ్మద్ ఖాన్. షేక్ ఖాజా పాషా . మీర్జా జియా బేగ్. కార్యవర్గ సభ్యులు :- మొహమ్మద్ దులేపాషా. షేక్ అజ్జు. మొహమ్మద్ ముబారక్. మొహమ్మద్ సల్మాన్. ఎండి ఖాజా పాషా. అక్బర్ హుస్సేన్. సయ్యద్ అన్వర్. మొహమ్మద్ నవాజ్ ఖాన్. షేక్ వసీమ్. మహమ్మద్ సమీర్. మహమ్మద్ షహెల్. మొహమ్మద్ తాజ్. తదితరులు పాల్గొన్నారు.

# మాజీ సర్పంచ్ భూక్యా నెహ్రూ నాయక్ మాతృమూర్తి

- లక్ష్మి చిత్రపటానికి నివాళులర్పించిన డోర్నకల్ ఏంఎల్ఏ డాక్టర్ జాటోతు రాంచంద్రునాయక్



**కురవి, ఫిబ్రవరి 9(తెలుగు - వెలుగు):** మహబూబాద్ జిల్లా మాజీ సర్పంచ్ భూక్య నెహ్రు నాయక్ మాతృమూర్తి లక్ష్మి ఇటీవల అనారోగ్యంతో మరణించగా కురవి మండలం నేరడ కాకులబోడు తండాలో లక్ష్మీ చిత్రపటానికి నివాళులర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించిన ప్రభుత్వ విప్ డోర్నకల్ శాసనసభ్యులు డాక్టర్ జాటోత్ రాంచందర్ నాయక్ .ఈ కార్యక్రమంలో కురవి మండల అధ్యక్షులు అంబటి వీరభద్రం, కురవి ఆలయ చైర్మన్ కొర్ని రవీందర్ రెడ్డి, మార్కెట్ డైరెక్టర్ గార్లపాటి వెంకటరెడ్డి , నియోజకవర్గ కోఆర్డినేటర్ బండి శ్రీనివాస్, బాలు చోహన్,కురవి మండల యూత్ ఉపాధ్యక్షులు కొర్ని అనిల్,ఆంగోత్ సురేష్ నాయక్, వీరిశెట్టి ఉపేందర్, జాటోత్ లక్ష్మణ్ నాయక్,తండా నాగేందర్, ఇరుగు శీను, రామ్మూర్తి, తదితరులు పాల్గొన్నారు.

# వైభవంగా అక్షరాలతోవ వార్షికోత్సవం

- కథల, కవితల విజేతలకు పురస్కారాల ప్రదానం
- విజేతల రచనల సంపుటి ఆవిష్కరణ




**ఖమ్మం, ఫిబ్రవరి 9(తెలుగు - వెలుగు):** ప్రముఖ సాహితీ సంస్థ అక్షరాలతోవ సాహితీ సంస్థ ఏడవ వార్షికోత్సవం ఆదివారం వైభవంగా జరిగింది. ఖమ్మంలోని జెడ్పీ మీటింగ్‌హాల్‌లో అక్షరాలతోవ నిర్వాహకులు నామా పురుషోత్తం అధ్యక్షతన జరిగిన సభలో అంతర్జాతీయ స్థాయిలో విజేతలుగా నిలిచిన కథల, కవితలతో ప్రచురించిన పుస్తకాన్ని రిటైర్డ్ హెచ్‌ఎం, పరిశ సీతారత్నం ట్రస్ట్ వ్యవస్థాపకులు పరిశ పుల్లయ్య, స్వర్ణ సామాజిక అధ్యయన కేంద్రం చైర్మన్ స్వర్ణ భాస్కర్ ఆవిష్కరించారు. అనంతరం సభలో పరిశ పుల్లయ్య, భాస్కర్ మాట్లాడుతూ సమాజంలో మార్పులను గమనిస్తూ పీడితుల పక్షాన నిలిచే కవిత్వాన్ని ప్రోత్సహించడం అభినందనీయమన్నారు. ప్రశ్నించే తత్వాన్ని, శాస్త్రీయ పరిశీలనను పెంపొందించే రచనలు రావాలన్నారు. సామాన్యుల పక్షాన కవిత్వ నిలవాలన్నారు. సమాజహితాన్ని కోరుతూ సాహిత్య సేవ చేస్తున్న అక్షరాల తోవ సాహిత్య సంస్థను అభినందించారు. జెవివి రాష్ట్ర నాయకులు అలవాల నాగేశ్వరరావు మాట్లాడుతూ సైన్స్‌ను బలపరుస్తూ కవిత్వం రావాలన్నారు. ప్రశ్నించే తత్వాన్ని బలపరచాలన్నారు. ప్రముఖ కవి, విమర్శకులు సైదులు ఐనాల మాట్లాడుతూ నేర్చుకోవడం, నేర్పడం కవులు చేయాలన్నారు. కవులను ప్రోత్సహిస్తూ ఏడేళ్లుగా అక్షరాల తోవ చేస్తున్న కృషిని కొనియాడారు. ప్రముఖ రచయిత్రి పురిమళ్ల సునంద, ప్రముఖ వ్యక్తిత్వ వికాస నిపుణులు తాళ్లూరి లక్ష్మీ, ప్రముఖ రచయిత, గాయకుడు యోచన మాట్లాడుతూ అక్షరాలతోవ సాహిత్య సేవను విశ్లేషిస్తూ అభినందించారు. ప్రముఖ సినీ దర్శకులు కొత్తపల్లి శేషు తన ప్రసంగంతో సభను అలరించారు. తెలుగు భాషా గొప్పతనం, అక్షరాల తోవ సాహిత్య సేవను కొనియాడుతూ వినిపించిన కవిత అందరినీ ఆకట్టుకుంది. విజేతల కథల, కవితలతో రూపొందిన పుస్తకాన్ని రాచమళ్ల ఉపేందర్ పరిచయం చేశారు. ఈ సందర్భంగా అక్షరాల తోవ వార్షికోత్సవం సందర్భంగా ప్రముఖ సామాజికవేత్త అన్నం శ్రీనివాసరావును సన్మానించారు.రెండు తెలుగు రాష్ట్రాల లోనుండి వచ్చిన కథ కవిత విజేతలు స్పందన సభికులను ఆకట్టుకుంది.. అనంతరం కథల, కవితల విజేతలకు పురస్కారం అందచేశారు. ప్రముఖ గాయకులు పాగి వెంకన్న, సత్యానందం, రేళ్ల శ్రీనివాస్, పొట్లేటి వెంకట్రామయ్య, సీతానాయక్ గీతాలు అందరినీ అలరించాయి. అక్షరాలతోవ నిర్వాహకులు దాసరోజు శ్రీనివాస్, ప్రముఖ కవులు సయ్యద్ షఫీ, కన్నెగంటి వెంకటయ్య, పగిడిపల్లి వెంకటేశ్వర్లు, కంచర్ల శ్రీనివాస్, ఇబ్రహీం నిర్గుణ్, పెద్దోజు నరేష్ పాల్గొన్నారు.

# పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

- 2007-2008 ఎస్ఎస్సి బ్యాచ్ అశోక్ నగర్
- ఏపీటీడబ్ల్యూఆర్ఎస్ పాఠశాల



**ఖానాపూర్, ఫిబ్రవరి 9(తెలుగు - వెలుగు):** ఖానాపురం మండలంలోని అశోక్ నగర్ సైనిక పాఠశాల, అప్పుడు ఏపి టీడబ్ల్యుఆర్ఎస్ బాయ్స్ 2007 - 2008 బ్యాచ్ విద్యార్థులు గిరిజన గురుకులం పాఠశాలలో చదివిన విద్యార్థులు, ఉపాధ్యాయులు అందరి 17 సంవత్సరాల తర్వాత మిత్రులందరం కలవడం అనేది చాలా సంతోషంగా ఉందని స్నేహితులు అందరూ వారి సంతోషంన్ని వ్యక్తం చేసారు. విద్యార్థులు ఉపాధ్యాయులతో తీపి జ్ఞాపకాలు గుర్తుచేసుకున్నారు. అలాగే ఉపాధ్యాయులను విద్యార్థులు సన్మానించారు. అనంతరం వారు మాట్లాడుతూ రానున్న కాలంలో మరింత ఘనంగా సిల్వర్ జూబ్లీ ప్రోగ్రామ్ ఏర్పాటు చేసి పూర్వ విద్యార్థులు అందరూ కలిసి వారి యొక్క అనుభవాలను జూనియర్ విద్యార్థులకు అందించే విధంగా సలహాలు ఇవ్వాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో 2007- 2008 విద్యార్థులు మరియు ఉపాధ్యాయులు రమణ, మధు, నాగిరెడ్డి, శ్రీనివాసరెడ్డి, సురేందర్, బాలు, కవిత, వసంత, మాధవిలత, సుజాత, సుదర్శన్, సమ్మయ్య, నారాయణ రెడ్డి మరియు విద్యార్థులు పాల్గొన్నారు.



## లింగగిరి కంఠ మహేశ్వర స్వామి ఆలయపూజ కార్యక్రమానికి హాజరైన ఎమ్మెల్యే దొంతి



**చెన్నారావుపేట, ఫిబ్రవరి 9(తెలుగు – వెలుగు):** చెన్నారావుపేట మండలం లింగగిరి గ్రామంలో కంఠ మహేశ్వర స్వామి ఆలయ పూజ కార్యక్రమానికి హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించి న నర్సంపేట శాసన సభ్యులు దొంతి మాధవరెడ్డి.ఈ కార్యక్రమం లో వెంట జిల్లా కాంగ్రెస్ నాయకులు నియోజకవర్గ నాయకులు మండల అధ్యక్షుడు, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ సిద్ధన రమేష్,బ్లాక్ కాంగ్రెస్ నాయకులు మండల నాయకులు మాజీ ప్రజా ప్రతినిధులు ఆయా గ్రామాల కమిటీ సభ్యులు,కాంగ్రెస్ అధ్యక్షులు యువజన కాంగ్రెస్ నాయకులు కాంగ్రెస్ నాయకులు మంద సోములు, సప్పిడిసాగర్, బూడిద వెంకన్న, సప్పిడి నరేష్, అంబాల శ్రీను, మంద వేణు, పెరుమాండ్ల సారంగం, బొల్లెపల్లి నవీన్,సట్ల వీరన్న మంద బాలరాజు చిన్న,తాడం ప్రభాకర్ మంద తదితరులు పాల్గొనారు.

## రియాజ్ రిసెప్షన్లో పిఎస్ఎస్ చైర్మన్



**నెక్కొండ, ఫిబ్రవరి 9(తెలుగు – వెలుగు):** వరంగల్ జిల్లా నెక్కొండ పట్టణానికి చెందిన మహమ్మద్ దస్తగిరి , కుమారుడు మహమ్మద్ రియాజ్ వివాహ రిసెప్షన్ కార్యక్రమానికి హాజరై శు భాకాంక్షలు తెలియజేసిన. నెక్కొండ పిఎసిఎస్ చైర్మన్ మారం రాము, అడ్వకేట్ కొమ్ము రమేష్ యాదవ్, మాజీ సొసైటీ చైర్మన్ కొమ్మారెడ్డి రవీందర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## వివాహ మహోత్సవ రిసెప్షన్ వేడుకకి హాజరైన కూస సుదర్శన్ పటేల్



**నర్సంపేట, ఫిబ్రవరి 9(తెలుగు – వెలుగు):**నర్సంపేట చెన్నారావుపేట మండలం ఖాదర్ పేట గ్రామంలో కేశపాక మల్లికాంబ – యాకూబ్,ల ఏకైక కుమార్తె,శిరీష వంశీకృష్ణ, వివాహ మహోత్సవం రిసెప్షన్ వేడుక ఆదివారం అంగరంగ వైభవంగా జరగగా ఆర్టిఐ వరంగల్ అసెంబ్లీ ఇన్చార్జి మరియు అక్షర దివిటి దినపత్రిక పాత్రికేయుడు కూస సుదర్శన్ పటేల్ నూతన జంటను నిండు మనసుతో ఆశీర్వదించారు. ఈ వేడుక కార్యక్రమంలో జంగిలి రాజు, నర్మెట్ట సాంబయ్య, ఆరూరి యాదగిరి, కేశపాక విజేందర్, యాకూబ్, హరీష్ పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిని గెలిపించాలి

● టిపిసిసి వర్కింగ్ జగ్గారెడ్డి

**సంగారెడ్డి, ఫిబ్రవరి 9(తెలుగు – వెలుగు):** రాబోయే గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో ప్రత్యర్థిపై కనీసం 3 వేల ఓట్ల మెజారిటీతో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థినీ గెలిపించాలని టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి అన్నారు.ఆదివారం ఉదయం సంగారెడ్డి పట్టణంలోని ధర్మ ఫంక్షన్ హాల్ లో సంగారెడ్డి మండల స్థాయి ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జగ్గారెడ్డి మాట్లాడుతూ రానున్న గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గెలుపు కోసం ప్రతి కార్యకర్త కష్టపడి పనిచేయాలని సూచించారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయానికి కృషి చేయాలన్నారు. ఈ సమావేశంలో టీజీఐఐసీ చైర్ పర్సన్ నిర్మలా జగ్గారెడ్డి, టీపీసీసీ కార్యదర్శి తోపాజీ అనంతకిషన్, మాజీ ఎంపీపీ జూలకంటి ఆంజనేయులు, సీడీసీ చైర్మన్ రాంరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# భక్తితో భక్తులు శివదీక్ష ధరిస్తారు





● 41వ రోజు శివ మండల దీక్ష ధరించిన

● తొలి అక్షరం తెలుగు దినపత్రిక ఉమ్మడి రాష్ట్ర బ్యూరో తొర్రూర్ ప్రతినిధి పస్తం సాంబ









**తొర్రూర్, ఫిబ్రవరి 9(తెలుగు – వెలుగు):** ఈ విశ్వానికి సృష్టికర్త అయిన పరమశివుని స్మరిస్తూ భక్తితో భక్తులు శివదీక్ష ధరిస్తారని తొలి అక్షరం తెలుగు దినపత్రిక ఉమ్మడి రాష్ట్ర బ్యూరో తొర్రూర్ ప్రతినిధి పస్తం సాంబ అన్నారు.తొలి అక్షరం తెలుగు దినపత్రిక ఉమ్మడి రాష్ట్ర బ్యూరో తొర్రూర్ ప్రతినిధి పస్తం సాంబ 41వ రోజు శివ మండల దీక్ష ధరించిన సందర్భంగా ఆదివారం వారి నివాసంలో శివ పటం పూజ నిర్వహించారు.గురుస్వాములైన నర్కుటి అబ్బ స్వామి,టేకు సమ్మయ్యలు వారితో పూజ కార్యక్రమలు నిర్వహించారు. గురుస్వాములు నర్కుటి అబ్బ స్వామి,టేకు సమ్మయ్యలు మాట్లాడుతూ....తొలి అక్షరం తెలుగు దినపత్రిక ఉమ్మడి రాష్ట్ర బ్యూరో తొర్రూర్ ప్రతినిధి పస్తం సాంబ 41వ రోజు శివ మండల దీక్షను నిర్వహించారని తెలిపారు.శివదీక్ష వ్యవధి 21 రోజులు అర్ధమండలం,41 రోజులు మండలం,108 రోజులు మహా మండలం అని అన్నారు.భక్తులు పైన పేర్కొన్న శివ దీక్ష మండలాన్ని అనుసరిస్తారనీ తెలిపారు.మహా శివదీక్షన తీసుకు న్నప్పుడు వారికి అపారమైన సానుకూల పరిస్థితులు సిద్ధి,మోక్షం లభిస్తాయని ఒక నమ్మకం అని పేర్కొన్నారు.పస్తం సాంబ మాట్లా డుతూ. శివ పటం పూజ విజయవంతం చేసిన గురుస్వాములకు శివ స్వాములకు కృతజ్ఞతలు తెలియజేశారుఈ కార్యక్రమంలో తొర్రూర్,దాట్ల,దంతాలపల్లి,రేపోని శివ స్వాములు పాల్గొన్నారు.

# కట్టపై,కట్ట మైసమ్మ తల్లిని పున నిర్మాణం చేయటం కొరకు ఆత్మీయ సమ్మేళనం

● తరలివచ్చిన రైతులు ● కట్ట మైసమ్మ తల్లిని ఆనవాళ్లు లేకుండా గుప్తనిధులు ఉన్నాయని ఇలా ధ్వసం చేయటం చాలా బాధాకరం కోరం కనకయ్య ● కట్ట మైసమ్మ తల్లిని తక్షణమే నిర్మించాలి: కొరం కనకయ్య





**బయ్యారం, ఫిబ్రవరి 9(తెలుగు – వెలుగు):** మహబూబాబాద్ జిల్లా బయ్యారం మండలం లో ఈరోజు జరిగిన సమావేశం బయ్యారం పెద్ద చెరువు కట్టపై, కట్ట మైసమ్మ తల్లి గుడిని గతంలో కొందరు గుప్త నిధులు ఉన్నాయనే కారణంతో కట్ట మైసమ్మ గుడిని కొందరు దొంగలు కట్ట మైసమ్మ గుడి ఆనవాళ్లు లేకుండా ధ్వంసం చేయడంతో కోరం కనకయ్య బయ్యారం పెద్ద చెరువు కట్టమీద ధ్వంసం అయిన అమ్మవారి గుడి ప్రాంతాన్ని పరిశీలించి, అమ్మవారిని మరల పున: ప్రతిష్ట చేయడానికి అయ్యే ఖర్చు అంతా నేనే భరిస్తానని చెప్పడంతో, బయ్యారం పెద్ద చెరువుకు, చెరువు కట్టకు, బయ్యారం పెద్ద చెరువు నీటిపారకం గల గ్రామాలకు ఏమైనా అరిష్టం జరుగుతుందని భావించి నష్ట నివారణ చర్యలు చేయాలనే భావనతో ధ్వంసం అయినటువంటి కట్ట మైసమ్మ గుడిని మళ్లీ పున నిర్మాణం చేయడం కోసం ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య ఆదేశానుసారం బయ్యారం మండలంలోని పెద్ద చెరువు పరిధిలో గల సమీప గ్రామాల ప్రజలు, నీటి పారకం గల రైతులు, సమీప గ్రామాల కుల పెద్దలు, వివిధ పార్టీల నాయకులు అందరూ ఈరోజు బయ్యారం పెద్ద చెరువు కట్టపై సమావేశం ఏర్పాటు చేసుకొని అమ్మవారి మూలవిరాట్ కు సంబంధించిన పూజారులను పిలిపించి మంచి చెడులను చర్చించి అందరి ఏ కాభి ప్రాయంతో స్థల పరిశీలన చేసి, అమ్మవారి గుడి పునర్నిర్మాణం కోసం వచ్చినటువంటి పూజారులతో మంచి ముహూర్తం రోజు అనగా 21/02/2025 శుక్రవారం రోజున గుడి పనులు ప్రారంభించుటకు పై తేదీని నిర్ణయించినారు. ఈ కార్యక్రమంలో బయ్యారం పి ఏ సి స్ సింగిల్ విండో సొసైటీ చైర్మన్ మూల మధుకర్ రెడ్డి, భూక్య ప్రవీణ్ నాయక్, బండారి ఐలయ్య, వేల్పుల శ్రీనివాస్, రాసమల్ల నాగేశ్వరావు, పగడాల శ్రీను, బాబా, పోతుగంటి సుమన్, వీరబోయిన భూషయ్య, మధుసూదన్ రావు( లడ్డు బాబు ), నాగేశ్వరరావు, ఏనుగుల రాకేష్, బరిగెల ఉపేందర్, బొమ్మ కంటి రాంబాబు, భూతం వెంకన్న, కార్పోతుల రామ్మూర్తి, దేవునూర్ రాము, అయినేని వెంకటేశ్వర్లు, బుర్ర శంకర్, కొండా సంతోష్, పుల్లూరి బాలరాజు, చల్లా కృష్ణ, రాందాస్, చెరుకుపల్లి గోపి, లాక్య, కొమిర సంపత్, సాకలి కృష్ణ, చిర్రా వెంకన్న, చిట్టే నాగేశ్వరరావు, మందుల గణేష్, సోమరపు రవి, కందిపాటి నాగరాజు, తుడుం రవి, పెద్ద చెరువు సమీప గ్రామాల వివిధ కులాల పెద్ద మనుషులు, అన్ని పార్టీల నాయకులు పాల్గొన్నారు.

# టిఆర్ఎస్ సీనియర్ నాయకులు జెట్ట రమేష్కు జన్మదిన శుభాకాంక్షలు

● జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన గ్రామ, నియోజకవర్గం ప్రజలు అభిమానులు, కార్యకర్తలు

**నందిగామ, ఫిబ్రవరి 9(తెలుగు – వెలుగు):** మంచి మనసున్న వ్యక్తి పిలవగానే పలికి మంచి స్వభావం గల వ్యక్తి కష్ట విలువ తెలిసిన వ్యక్తి గ్రామ యువకుల అభిమాని, ఇచ్చిన మాట నిలబెట్టుకునే వ్యక్తి, రాజకీయాలలో స్వయంకృషితో ముందుకు వస్తున్న వ్యక్తి, చిన్న పెద్ద తేడా లేకుండా ప్రతి ఒక్కరికి తన వంతు సహాయం అందిస్తూ ముందుకు సాగుతున్న డైనమిక్ టిఆర్ఎస్ సీనియర్ నాయకుడు, పదిమందికి ఆదర్శంగా నిలుస్తూ, ప్రతి ఒక్కరికి సహాయ సహకారాలు అందిస్తూ అందరి మన్ననలు పొందుతున్న నందిగామ మండలనికి చెందిన సీనియర్ నాయకులు మోత్కుల గూడ గ్రామ పంచాయతీ టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు జెట్ట రమేష్ కు హృదయపూర్వకంగా జన్మదిన శు భాకాంక్షలు.మీరు ఇలాంటి పుట్టినరోజులు భవిష్యత్తులో మరెన్నో జరుపుకోవాలని ఆ దేవుడి యొక్క ఆశీస్సులు మీకు ఎల్లవేళలా ఉండాలని కోరుకుంటూ మీ నందిగామ మండలం నాయకులు, కార్యకర్తలు, గ్రామ ప్రజలు, ప్రతి ఒక్కరూ ఆకాంక్షించారు.



# ఈ 'ప్రవాసుల' భవిత ఎలా ఉంటుందో?





దక్షిణాఫ్రికా నుంచి మహాత్మా గాంధీ భారత్‌కు 1915లో తిరిగి వచ్చిన సందర్భంగా నిర్వహిస్తుండే 'ప్రవాసీ భారతీయ దివస్' కార్యక్రమంలో ప్రధానులు విదేశాల్లోని భారత సంతతి వ్యక్తులు (పిఐఒలు), ప్రవాస భారతీయులు (ఎన్‌ఆర్‌ఐలు)ను ఉద్దేశించి చేసిన ప్రసంగాల్లో వారిని భారతమాత రాయబారులని అభివర్ణించారు. వారు భారత సంస్కృతికి, నాగరికతకు ప్రాతినిధ్యం వహిస్తుంటారు. విదేశాల్లోని భారతీయులు 'భారత దేశ దూతలు' అని ప్రధాని నరేంద్ర మోడీ క్రితం నెల భువనేశ్వర్‌లో ప్రవాసీ భారతీయుల సమావేశంలో చెప్పారు. యునైటెడ్ స్టేట్స్ (యుఎస్)లో అక్రమంగా ప్రవేశించారనే ఆరోపణకు గురైన, స్వదేశానికి తిరుగు ప్రయాణం కావలసి వచ్చిన, యుఎస్ సైనిక విమానంలో పంపిన భారత వలసవాదులు మరొక విధంగా రాయబారులు. భారత ప్రతిభ, వ్యాపారం, సంస్కృతి లేదా నాగరికత గురించి కాకుండా అవకాశాల లేమి, ఏదో విధమైన వివక్షకు గురికావడం, దేశంలో నివసించలేక అక్రమ వలస ఇక్కట్లకు లోనుకావడం గురించి ప్రపంచానికి వారు గుర్తు చేస్తుంటారు. మానవ హక్కులు, వ్యక్తిగత స్వేచ్ఛకోసం వారి ఆందోళన కారణంగాను, విదేశాల్లో భారతీయ శ్రామికులకు అధ్వాన చెల్లింపుల దుస్థితి దృష్టాను ఐరోపా కాలనీలకు భారతీయ శ్రామికుల నిర్బంధ తరలింపుపై జాతీయోద్యమ నాయకత్వం సరైన దృష్టి పెట్టకపోవడం భారతమాత ముఖంపై నల్లని మచ్చ. జాతీయవాద నాయకత్వం నుంచి ఒత్తిడితో బ్రిటిష్ ఇండియా ప్రభుత్వం 1915 లో లండన్‌లో సామ్రాజ్యవాద ప్రభుత్వానికి ఒక వినతిపత్రం అందజేసింది: 'కాంట్రాక్ట్ కూలీల వలస వల్ల కలిగే ఆర్థిక ప్రయోజనం ఏమేరకు ఉన్నప్పటికీ, ఆ ప్రశ్న రాజకీయ అంశం ఏమిటం భారత్‌లో బ్రిటిష్ పాలన శ్రేయస్సు తమ మనస్సులో ఉన్నవారు ఎవరైనా దానిని అలక్షం చేయజాలరు.. మధ్యేవాదం, తీవ్ర దృక్పథం ఉన్న భారతీయ రాజకీయ నాయకులు ఈ వ్యవస్థ ఉనికిని బానిసత్వంగా పేర్కొనడానికి వెనుకాడరు. బ్రిటిష వలసవాద సామ్రాజ్యం దృష్టిలో వారి మొత్తం జాతికి బానిస ముద్ర వేస్తారు.' ఇప్పటి అక్రమ వలసదారుల ప్రతిపత్తి అనేక విధాలుగా 19వ, 20వ శతాబ్దాల కాంట్రాక్ట్ కూలీలకు భిన్నమైనది ఏమీ కాదు. 20వ శతాబ్దపు కాంట్రాక్ట్ కూలీల మునిమనవళ్లు, మనవరాళ్లను భారత మాత విదేశీ ప్రతినిధులుగా భారత్‌లో ఇప్పుడు సన్మానించవచ్చు, కానీ, ఇప్పుడు అక్రమంగా వలస వెళుతున్న భారత మాత పిల్లలు అనేక మంది బ్రిటిష్ ఇండియా నిరుపేదలను బానిసలుగా మార్చినవారి కన్నా భిన్నమైనవారు ఏమీ కాదు. చట్టబద్ధమైన వలసదారులను అభివృద్ధి చెందిన ఆర్థిక వ్యవస్థల వృద్ధికి దోహదకారులుగా స్వాగతిస్తున్నారు. వారు తమతో మానవ వనరులు లేదా ఆర్థిక మూలధనం తీసుకువస్తుంటారు కనుక వారిని స్వాగతిస్తున్నారు. అక్రమ వలసదారులకు ఆఫర్ చేసేందుకు వారి వేతన కూలీ మాత్రమే ఉంటుంది. వారిద్దరికీ ఆతిథ్య ఆర్థిక వ్యవస్థకు సమకూర్చే సత్తా ఉంటుంది. వారిద్దరు స్థానికులనుంచి ఉద్యోగాలను లాక్కోగలరు. అయినప్పటికీ అభివృద్ధి చెందిన దేశాలు చట్టబద్ధమైన వలసను, అక్రమ వలసను వేర్వేరుగా పరిగణిస్తుంటాయి. జనాభా శాస్త్రాలు సాంఘిక దృక్పథాల పాత్రనే పోషిస్తుంటాయి. మరొక వైపు అక్రమ వలసదారులను ఆతిథ్య దేశం, స్వదేశం రెండింటిలో హీనంగా పరిగణిస్తుంటారు. ఆతిథ్య దేశంలో వారిని సంపదగా కాకుండా, ఒక రుణభారంగా చూస్తుంటారు. స్వదేశంలో వారిని సిగ్గుమాలినవారిగా చూస్తుంటారు, వారు దేశానికి అపఖ్యాతి తెచ్చేవారిగా భావించడం అందుకు కారణం. యుఎస్ అధికారులు అక్రమ వలసదారులుగా గుర్తించినవారి సంఖ్యపైన, తిరిగి పంపినవారి సంఖ్యపైన ప్రస్తుతం మీడియా దృష్టి కేంద్రీకరించింది. గత కొవిడ్ అనంతర ఐదు సంవత్సరాల్లో యుఎస్ కస్టమ్స్, సరిహద్దు రక్షణ సంస్థ అక్రమంగా యుఎస్‌లోకి ప్రవేశించే యత్నం చేసిన లక్షా 70 వేల మంది భారతీయ వలసదారులను నిర్బంధించింది. ఈ సందర్భంగా ఆసక్తికరమైనది ఏమిటంటే, అటువంటి అక్రమ వలసదారుల్లో అధిక సంఖ్యాకులు బాగా అభివృద్ధి చెందిన గుజరాత్, పంజాబ్ రాష్ట్రాలకు చెందినవారని తెలుస్తోంది. ఆ రెండు రాష్ట్రాల్లో గణనీయ సంఖ్యలో విదేశాల్లో గుజరాతీలు, పంజాబీలు ఉండడం బంధుత్వాల సాయంతో వలస వెళ్లాలనే మోజుకు, అక్కడ జయప్రదం కావచ్చనే ఆశ ఒక కారణంగా ఉంటున్నది. అయితే, అభివృద్ధి చెందిన రాష్ట్రాల్లో తగిన అవకాశాలు లేకపోవడం కూడా అక్రమ వలసదారుల తెగింపునకు దోహదం చేస్తోంది. అక్రమ వలసదారులను బలవంతంగా తిప్పి పంపించిన వార్త భారతీయుల వలసకు గల ద్వంద్వత్వాన్ని సూచిస్తున్నది. భారత ప్రతిభావంతులను, సంపన్నులను ప్రపంచవ్యాప్తంగా స్వాగతిస్తున్నారు, వారు ఆనందంగా దేశం వీడి వెళుతున్నారు. అయితే, భారత్‌లో ఒత్తిడికి లోనవుతున్నవారిని, తెగిస్తున్నవారిని అంతకంతకు నిరాకరిస్తున్నారు, డొనాల్డ్ ట్రంప్ కూడా ఆ అంతరం చూపుతున్నారు. భారత్‌లో తెగిస్తున్నవారికి ద్వారాలు మూసివేస్తూ, ప్రతిభావంతులకు బాహాటంగా అవకాశాలు కల్పించాలని అనుకుంటున్నానని ట్రంప్ చెప్పారు. ఒక వైపు దిక్కుతోచనివారి అక్రమంగా వలస వెళ్లేందుకు ప్రయత్నిస్తుండగా, మరొక వైపు సంపన్నులు అధిక సంఖ్యలో విలాస జీవనం అన్వేషణలో భారత్‌ను వీడి వెళుతున్నారు. 'మదుపు ద్వారా' నివాసాన్ని, విదేశీ పౌరసత్వాన్ని సంపాదించే క్లయింట్లకు సాయం చేసే 'ప్రపంచ పౌరుల సంస్థ'గా తనను అభివర్ణించుకునే సంస్థ హెన్లీ అండ్ పార్ట్‌నర్స్ 2022లో 6500 మంది సంపన్న భారతీయులు, 2024లో 4300 మంది వేతనం లభించే వలసను కోరుకున్నారని వెల్లడించింది. అభివృద్ధి చెందిన అనేక ఆర్థిక వ్యవస్థలు ఒక ధరకు పౌరసత్వాన్ని ఇవ్వజూపుతున్నాయి. అంతకంతకు అధిక సంఖ్యలో భారతీయులు ఆ ధర చెల్లించేందుకు సుముఖంగా ఉంటున్నారు. 2024 ఆగస్టులో పార్లమెంట్‌లో ఒక ప్రశ్నకు విదేశాంగ శాఖ సహాయ మంత్రి కీర్తివర్ధన్ సింగ్ సమాధానం ఇస్తూ, 2,25,260 మంది భారతీయులు 2022 లోను, 2,16,219 మంది 2023లోను 'తమ భారతీయ పౌరసత్వాన్ని త్యజించారు' అని వెల్లడించారు. మొత్తంగా 18,80,559 మంది భారతీయులు 2011 -23 కాలంలో తమ పౌరసత్వాన్ని వదులుకున్నారు. ఇక చివరగా చూస్తే, సహజ పరిణామంగా ఉన్న సీమాంతర వలసను 20వ శతాబ్దంలో మాత్రమే చట్టవిరుద్ధమైనదిగా పరిగణించారు. జీవనోపాధి, అవకాశాల అన్వేషణలో మనుషులు కాలక్రమేణా తరలివెళ్లారు. 'శ్వేతజాతి అమెరికన్' జనాభాలో అత్యధిక భాగం యూరప్ నిరుపేదలు, నిరాశాజీవులతో కూడుకున్నదే కానీ యూరోపియన్ ఉన్నత వర్గాలు కాదు. యుఎస్‌కు యూరోపియన్ ఉన్నత వర్గాల వలస 20వ శతాబ్దపు పరిణామం. అది యుద్ధాల మధ్య కాలంలో మొదలై, ఆ తరువాత పెరిగింది. అట్లాంటిక్ మీదుగా నౌకల్లో దాటి యుఎస్‌లోకి ప్రవేశించినవారు యూరప్ బడుగు వర్గాలు, నిరాశాజీవులు. మెరుగైన, స్వేచ్ఛాయుత జీవితం కోరుకుంటున్న అటువంటి వ్యక్తులకు ద్వారాలు తెరచిన అమెరికా ఇప్పుడు ప్రపంచంలోని బడుగు వర్గాల ప్రవేశాన్ని అడ్డుకుంటున్నది. స్వదేశానికి తిరిగి వచ్చిన తరువాత ఈ 'అక్రమ' వలసదారులు తాము నిరాశతో వదలివెళ్లిన సమాజాన్ని ఎలా చూస్తారు? 'అవకాశవాద భూమి'కి వెళ్లి, నామమాత్ర అవకాశాలు కల్పిస్తున్న ప్రదేశానికి తిరిగి రావలసివచ్చిన వారికి జీవితం ఏవిధంగా ఉండబోతోంది? తిరిగి వచ్చినవారి పట్ల, వెనుకకు పంపినవారి పట్ల మనం ఏవిధంగా స్పందిస్తాం? పిఐఒ, ఎన్‌ఆర్‌ఐ, రిసి సునాక్‌లు, సత్య నాదెళ్లలు, అజయ్ బంగాలకు ఎంతో గౌరవంగా, ఆడంబరంగా స్వదేశంలో స్వాగతం లభించిం ది. ఇతర ప్రవాసులను మనం ఎలా స్వీకరించాలి? సంజయ్ బారు

## బీహార్ సీఎం బీజేపీదే...
# నితీష్‌కి నో చాన్స్ ?



బీజేపీ నానాటికీ జాతీయ స్థాయిలో బలపడడం ప్రత్యర్ధులకే కాదు ఎన్డీయే మిత్రులకు కూడా కొంత కలవరం కలిగించే పరిణామంగా చూస్తున్నారు. ఎన్డీయేకు రెండు పార్టీలు కీలక మద్దతుని ఇస్తున్నాయి. ఏపీ నుంచి టీడీపీ బీహార్ నుంచి నితీష్ కుమార్ నాయకత్వంలోని జేడీయూ ఎన్డీయే సర్కార్ కి చెరో వైపునా కొమ్ము కాస్తున్నాయి. అయితే ఇపుడు ఎండీయే మిత్రులకు ఎంతవరకూ తమ డిమాండ్లు కేంద్రం నుంచి సాధించుకునే చాన్స్ ఉంటుంది అన్నది ఒక చర్చగా ఉంది. కాషాయ ప్రభంజనం దేశమంతా కనిపిస్తున్న వేళ బీజేపీ బలం గట్టిగా ఉందని సంకేతాలు కనిపిస్తున్న వేళ మిత్రులు సైతం కాస్తాంత పరిమితులతోనే వ్యవహరించాల్సి ఉంటుందని అంటున్నారు. ఈ ఏడాది అక్టోబర్ లో బీహార్ లో జరిగే శాసనసభ ఎన్నికల్లో అది స్పష్టం అయ్యే అవకాశాలు మెండుగా ఉన్నాయని అంటున్నారు, బీజేపీకి బీహార్ సీఎం అన్నది ఒక కల. అది దశాబ్దాల నాటిది. ఉత్తరాదిన అన్ని రాష్ట్రాలలో సీఎం సీటుని అధిరోహించిన బీజేపీకి బీహార్ కల మాత్రం సాకారం కావడం లేదు ఈసారి ఎనికల్లో తప్పకుండా దానిని నెరవేర్చు కుంటుందని అంటున్నారు. బీహార్ లో బీజేపీ జేడీయూ ఘటబంధన్ కొనసాగుతోంది. ప్రస్తుతం ఈ రెండు పార్టీలు కలసి అధికారంలో ఉన్నాయి. తక్కువ సీట్లు 2020 ఎన్నికల్లో జేడీయూకి వచ్చినా బీజేపీకి 80 దాకా సీట్లు లభించి అతి పెద్ద పార్టీగా ఉన్నా కూడా బీహార్ సీఎం పీఠాన్ని నితీష్ కుమార్ కే ఇచ్చింది. అది రాజకీయంగా వ్యూహాత్మకంగా తీసుకున్న నిర్ణయం. ప్రత్యర్ధి శిబిరం ఆనాటికి బలంగా ఉంది కాబట్టి జేడీయూకి వేరే ఆప్షన్లు కనిపిస్తున్నాయి కాబట్టి బీజేపీ కాస్తా తగ్గి వ్యవహరించింది. ఇపుడు అలాంటి స్థితి అయితే లేదు అన్నబి బీజేపీ భావన. ఇండియా కూటమి వీక్ గా ఉంది. దాంతో పాటు నితీష్ ఆ వైపుగా వెళ్ళినా పెద్దగా ఉపయోగం ఉండదని అంటున్నారు. దేశంలో అపరిమితమైన అధికారాలతో ఉన్న బీజేపీ నాయకత్వంలోని ఎన్డీయేతో కలసి ముందుకు సాగడం అన్నది అందులోని మిత్రులకు ఒక రాజకీయ అనివార్యంగా కూడా ఉంది. ఇక ఇపుడు బీజేపీ ఇదే అదనుగా చేసుకుని తన రాజకీయ ఆకాక్షణలను నెరవేర్చుకునేందుకు చూస్తుంది అని అంటున్నారు. ఈసారి కూడా బీజేపీ బీహార్ లో ఎక్కువ సీట్లకు పోటీ చేస్తుంది అన్నది తెలిసిందే. దాంతో పాటు జేడీయూని మిత్రుడిగా చేసుకుని బరిలోకి దిగుతుంది. రేపటి రోజున ఎన్నికల్లో ఈండీయే కూటమి గెలిస్తే కనుక బీహార్ కి బీజేపీ నుంచే ముఖ్యమంత్రి ఉంటారని అంటున్నారు. ఈసారి ఎటువంటి రాజీలూ బహుశా బీజేపీ నుంచి ఉండబోవని చెబుతున్నారు. ఉప ముఖ్యమంత్రి పదవిని జేడీయూకి ఇవ్వడం ద్వారా మహారాష్ట్ర ఫార్ములాను అమలు చేసినా ఆశ్చర్యపోనవసరం లేదని అంటున్నారు. ఇక నితీష్ కుమార్ ని జాతీయ రాజకీయాల్లోకి తెచ్చి కేంద్రంలో మంత్రిగా చేసి ఆయన గౌరవానికి భంగం కలుగకుండా చూడాలన్నది కూడా బీజేపీ ఆలోచనగా ఉంది అని ప్రచారం సాగుతోంది. అయితే ఈ రకమైన ప్రతిపాదనలకు నితీష్ కుమార్ ఎంతవరకూ అంగీకరిస్తారు అన్నదే చర్చగా ఉంది. ఎందుకంటే నితీష్ కుమార్ కి బీహార్ లో అత్యధిక కాలం సీఎం గా పనిచేసిన రికార్డు ఉంది. ఆయన స్వతంత్రంగా పనిచేయడానికి ఇష్టపడతారు. కేంద్రంలో మంత్రిగా అంటే ఆయన తన అనుభవానికి ఉప ప్రధాని పదవితో పాటు టాప్ ఫైవ్ పోర్టుఫోలియోలలోప ఒక దానిని కోరుకోవచ్చు అని అంటున్నారు. అయితే బీజేపీ ఆయన ప్రతిపాదనలు అంగీకరిస్తుందా అన్నది కూడా చర్చగా ఉంటుంది. అయితే రాజకీయాల్లో ఎపుడూ అనివార్యతలదే పెద్ద పీట. మరో ఎనిమిది నెలలలో జరిగే బీహార్ ఎన్నికల్లో బీజేపీ ఇదే తీరున అత్యధిక స్థానాల్లో పోటీ చేసి మ్యాజిక్ మార్క్ కి దగ్గరగా వస్తే మాత్రం బీహార్ కి తొలి బీజేపీ సీఎం గా ఆ పార్టీని కాదనే వారు ఎవరూ ఉండరని అంటున్నారు.

## బీజేపీ 'అత్యంత వివాదాస్పద' ముఖ్యమంత్రి అనూహ్య రాజీనామా



దాదాపు 28 ఏళ్ల తర్వాత ఢిల్లీ సీఎం పీఠం దక్కిందని సంతోషిస్తున్న బీజేపీకి 24 గంటల్లోనే షాక్ తగిలింది. ఆ పార్టీకి చెందిన ముఖ్యమంత్రి అనూహ్యంగా రాజీనామా చేశారు. దాదాపు 20 నెలలుగా రగులుతున్న రాష్ట్రంలో ఆయన రాజీనామాకు గట్టిగా డిమాండ్లు వినిపిస్తున్నాయి. కానీ, బీజేపీ పెద్దగా పట్టించుకోలేదు. ఇప్పుడు మాత్రం ఏకంగా పదవి నుంచి వైదొలగారు. రెండు జాతులు.. కుకీ, మైతేయి వర్గాల ఘర్షణతో ఈశాన్య రాష్ట్రం మణిపూర్ తీవ్రంగా ప్రభావితం అవుతున్న సంగతి తెలిసిందే. 2023 మే 5న ఘర్షణలు మొదలయ్యాయి. ఇళ్ల దహనాలు, అత్యాచారాలు, ఆందోళనలు, కిడ్నాప్ లు, హత్యాచారాలు సర్వసాధారణంగా మారాయి. మణిపుర్ ఉదంతం పార్లమెంటును కుదిపేసింది. ప్రతిపక్షాలు పార్లమెంటును స్తంభింపజేశాయి. ప్రధాని మోదీ మణిపుర్ ను సందర్శించాలంటూ పట్టుబట్టాయి. కేంద్ర హోం మంత్రి అమిత్ షా శాంతి చర్చలు సాగించారు. అయినా మణిపుర్ ఇంకా చల్లారలేదు. తరచూ ఘర్షణలు జరుగుతూనే ఉన్నాయి. కాగా, జాతుల ఘర్షణకు మణిపుర్ సీఎం బీరెన్ సింగ్ కారణం అంటూ ప్రతిపక్షాలు ఆరోపిస్తున్నాయి. ఇటీవల 'మైతేయీలను తుపాకులు దోచుకోనివ్వండి' అంటూ బీరేన్ సింగ్ మాట్లాడిన మాటల తాలూకు ఆడియో బయటకు వచ్చింది. అంతేకాక ఈ ఆడియోను హైదరాబాద్ కు చెందిన ట్రూత్ ల్యాబ్ లో నిర్ధారణకు పంపగా ఆడియో 97 మ్యాచ్ అయింది. గత ఏడాది అల్లర్ల సందర్భం నాటి ఈ ఆడియో సరిగ్గా వారం కిందట వెలుగులోకి వచ్చింది. ఈ నేపథ్యంలోనే బీరేన్ సింగ్ ఆదివారం రాజీనామా చేశారు. గవర్నర్ అజయ్ కుమార్ భల్లాను కలిసి రాజీనామా లేఖను సమర్పించారు. జాతుల మధ్య వైరంతో అనేక విమర్శలు ఎదుర్కొన్న బీరేన్ సింగ్.. 19 నెలల తర్వాత పదవినుంచి వైదొలగడం గమనార్హం. మణిపుర్ అల్లర్లలో 200 మంది చనిపోయినట్లుగా కథనాలు వచ్చిన సంగతి తెలిసిందే. మహిళలను కిడ్నాప్ చేసి హత్యాచారాలు చేసినట్లుగా ఇంకా అనేక ఆగడాలు జరిగినట్లు కథనాలు వచ్చాయి.

## వామపక్షాలతో వైసీపీ దోస్తీకి
# తొలి ప్రయత్నం !



ఏపీలో రాజకీయాలు మారుతున్నాయి. ఢిల్లీలో బీజేపీ గెలవడం కాషాయ ప్రభలు అప్రతిహతంగా దేశవ్యాప్తంగా కొనసాగుతూండడంతో అది ప్రాంతీయ పార్టీల మనుగడకే ప్రమాద సంకేతాలను సూచిస్తోంది. ఈ క్రమంలో ఏపీలో తటస్థ వాదంతో ఉన్న వైసీపీ తన రాజకీయ బలం పెంచుకునే ప్రయత్నంలో ఉందా అన్న చర్చ సాగుతోంది. సిం హం సింగిల్ అన్న స్లోగన్‌కి 2024 ఎన్నికల్లో కాలం చెల్లిందనే అంటున్నారు. మూడు పార్టీల కూటమి వైసీపీ ఆశలను నిలువునా ముంచేసింది. ఇప్పట్లో ఈ కూటమి విచ్చిన్నం అయ్యే సూచనలు లేవు. దాంతో 2029లో ఎన్నికలు జరిగినా దానికి ముందు జరిగినా కూడా కూటమితో వైసీపీ ఢీ కొట్టాల్సి వస్తుంది అన్నది సత్యం. అత్యంత బలంగా ఉన్న కూటమిని ఎదుర్కోవాలంటే వైసీపీ ఒంటరి పోరు సరిపదనే అంటున్నారు. దాంతో వామపక్షాల సాయం తీసుకోవాలన్న ఆలోచన వైసీపీలో ఉందని అంటున్నారు. ఆ విధంగా సలహా సూచనలు కూడా అందుతున్నాయని చెబుతున్నారు. ఈ నేపథ్యంలో నుంచి చూస్తే కనుక వామపక్షాలతో దోస్తీకి తొలి అడుగు పడిందా అన్నది ఇపుడు చర్చగా ఉంది. విజయవాడలో ఆదివారం ఒక రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. వెనుకబడిన జిల్లాల అభివృద్ధిని కోరుతూ నిర్వహించిన ఈ సమావేశానికి వామపక్షాలు ఆద్వర్యం వహించాయి. ఈ మీటింగుకు వైసీపీ హాజరు కావడం విశేషం. ఈ రౌండ్ టేబిల్ మీటింగ్ కి హాజరైన కర్నూలు జిల్లా వైసీపీ సీనియర్ నాయకుడు ఎస్వీ మోహన్ రెడ్డి మాట్లాడుతూ వెనుకబడిన రాయలసీమ ప్రాంతానికి అమరావతి ప్రాంతానికి పెట్టే ఖర్చులో పది శాతం అయినా ఇవ్వాలని డిమాండ్ చేశారు. అమరావతి రాజధాని కోసం లక్షల ఖర్చు పెడుతున్న ప్రభుత్వం రాయలసీమ ప్రాజెక్టుల అభివృద్ధికి పది శాతం కేటాయిస్తే అక్కడ ప్రగతి జరుగుతుందని స్పష్టం చేశారు. పరిశ్రమలకు నీళ్ళు ఇవ్వాలన్నా పంటలకు సాగు నీరు ఇవ్వాలన్నా ఇరిగేషన్ ప్రాజెక్టులు పూర్తి చేయాల్సి ఉందని అన్నారు. ఏపీలో మొత్తం మీద పంటలు పండించేందుకు 42 శాతం మేర అవకాశం ఉంటే సాగునీరు 9 శాతానికే అందుతోందని ఆయన అన్నారు. రైస్ బౌల్ గా ఏపీకి ఉన్న పేరుని నిలబెట్టడానికి కూటమి ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. సీపీఎం కేంద్ర కమిటీ సభ్యుడు ఎం ఎ గఫూర్ మాట్లాడుతూ ఏపీ సమగ్రమైన అభివృద్ధికి ప్రభుత్వం కార్యాచరణను రూపొందించాలని కోరారు. ఏ ఫర్ అమరావతి పీ ఫర్ పోలవరం అంటే బాగానే ఉంది కానీ మిగిలిన ప్రాంతాల సంగతి ఏమిటి అని ప్రశ్నించారు. సీపీఐ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ మాట్లాడుతూ గత నాలుగు దశబ్దాలుగా ఎన్నో ఇరిగేషన్ ప్రాజెక్టులు పెండింగులో ఉన్నాయని అన్నారు. రాష్ట్ర బడ్జెట్ లో సాగు నీటి ప్రాజెక్టులకు పెద్ద పీట వేయాలని కేంద్రం నుంచి పెద్ద ఎత్తున సాయం తీసుకుని రావాలని కోరారు. ఈ సమావేశం ఏపీలో వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధి కోసం జరిగినా వామపక్షాలు నిర్వహించిన దానికి వైసీపీ అటెండ్ కావడం అన్నది ఒక కొత్త పొలిటికల్ డెవలప్మెంట్ గా చూస్తున్నారు. ఇది రానున్న రోజులలో ఏమైనా కీలకమైన మలుపు తీసుకుంటుందా అన్నది చర్చకు వస్తున్న విషయంగా ఉంది.

# 12 సెకన్లకో బాల్.. 72 సెకన్లలో ఓవర్..
# టీమ్ ఇండియా బౌలర్ సెన్సేషన్

బంతిని చేతిలోకి తీసుకోవడం.. గ్రిప్ పట్టుకోవడం.. బ్యాట్స్ మన్ కు విసరడం.. దీనికి ఎంత సమయం పడుతుంది..? కనీసం అర నిమిషం.. మరికొందరికైతే నిమిషం.. ఇదంతా స్పిన్నర్ విషయంలో.. మరి పేస్ బౌలర్ కైతే ఇంకా ఎక్కువ సమయమే పడుతుంది.. కానీ, టీమ్ ఇండియా బౌలర్ ఒకరు 12 సెకన్లకో బంతిని వేశాడు.. 72 సెకన్లలో ఓవర్ ను కంప్లీట్ చేశాడు.. అంటే మనం టీవీ పెట్టి, చానల్ నంబర్ ను ఎంచుకుని క్లిక్ చేసే లోపే బహుశా ఓవర్ ను ముగించేశాడు.ఇంగ్లండ్ తో మూడు వన్డేల సిరీస్ లో భాగంగా ఒడిశాలోని కటక్ లో జరుగుతున్న రెండో వన్డేలో ఆల్ రౌండర్ రవీంద్ర జడేజా పైన చెప్పుకొన్న అద్భుతాన్ని సాధ్యం చేశాడు. ఇంగ్లండ్ ఇన్నింగ్స్ 24వ ఓవర్లో బ్యాట్స్ మన్ హ్యారీ బ్రూక్ కు బౌలింగ్ చేశాడు జడేజా. వాస్తవానికి బ్రూక్ విధ్వంసక బ్యాటర్. టెస్టులను వన్డేల్లా, వన్డేలను టి20ల్లా ఆడేవాడు. అలాంటివాడికి జడేజా చకచకా బంతులు వేశాడు. ఒక్క పరుగు కూడా ఇవ్వకుండా ఓవర్ పూర్తిచేశాడు. తీరా చూస్తే కేవలం 72 సెకన్లలో ఓవర్ పూర్తయినట్లు తేలింది.మ్యాచ్ లో జడేజా పొదుపుగా బౌలింగ్ చేశాడు. 10 ఓవర్ల కోటాలో 35 పరుగులు మాత్రమే ఇచ్చాడు. భారత బౌలర్లలో అతి తక్కువ పరుగులు ఇచ్చింది అతడే. తన బౌలింగ్ కోటాలో ఇందులో ఒక



మెయిడెన్ ఉంది. బ్రూక్ కు 72 సెకన్లలో వేసిన మెయిడెన్ ఇదే కావడం విశేషం.కాగా, గతంలో టెస్టుల్లోనూ రవీంద్ర జడేజా అతి స్వల్ప వ్యవధిలో ఓవర్ ను పూర్తి చేశాడు. 2021లో టెస్టు మ్యాచ్ లో 64 సెకన్లలో ఓవర్ వేశాడు. ఇది కూడా ఇంగ్లండ్ పైనే కావడం గమనార్హం. ప్రపంచ టెస్టు చాంపియన్ షిప్ ఫైనల్లో ఆస్ట్రేలియాపై 93 సెకన్లలోనే ఓవర్ పూర్తి చేశాడు.జడేజా ఇలా చకచకా ఓవర్ వేయడం జట్టు కెప్టెన్ కు చాలా మేలు చేస్తుంది. స్లో ఓవర్ రేట్ నుంచి తప్పించుకునేందుకు అవకాశం ఇస్తుంది. మరోవైపు బంతికి బంతికి చాలా తక్కువ వ్యవధి ఉండడంతో బ్యాటర్లను గుక్క తిప్పుకోకుండా ఒత్తిడికి గురిచేస్తుంది.చిత్రం ఏమంటే.. ఇంగ్లండ్ తో వన్డే సిరీస్ కు జడేజాకు అవకాశం ఉంటుందని ఎవరూ భావించలేదు. శ్రీలంకతో వన్డే సిరీస్ కు జూలైలో జడేజాను ఎంపిక చేయలేదు. అంతకుముందు టి20 ప్రపంచ కప్ విజయం అనంతరం జడేజా ఆ ఫార్మాట్ కు వీడ్కోలు పలికాడు. మునుపటిలా బంతిని స్పిన్ చేయలేకపోతున్నందుకు.. పైగా తనలాగే బౌలింగ్, బ్యాటింగ్ చేయగల అక్షర్ పటేల్ ఉండడంతో జడేజాను వన్డేలకు ఎంపిక చేస్తారని భావించలేదు. కానీ, చివరకు జడేజా సీనియారిటీని సెలక్టర్లు గుర్తించారు. తొలి వన్డేలోనూ మెరుగ్గా బౌలింగ్ చేశాడు.



## రోహిత్ ఈజ్ బ్యాక్.. గేల్ రికార్డు బద్దలు

టీమిండియా కెప్టెన్ రోహిత్ శర్మ చాలా రోజుల తర్వాత ధనాధన్ బ్యాటింగ్ శతక్కొట్టాడు. ఇంగ్లండ్ జట్టుతో జరుగుతున్న రెండో వన్డేలో రోహిత్ సూపర్ సెంచరీతో విరుచుకుపడ్డాడు. 90 బంతుల్లో 12 ఫోర్లు, 7 సిక్సులతో 119 పరుగులు చేశాడు. ఈక్రమంలో వెస్టిండీస్ దిగ్గజ క్రికెటర్ క్రిస్ గేల్ రికార్డు బద్దలు కొట్టాడు రోహిత్.వన్డే క్రికెట్ చరిత్రలో అత్యధిక సిక్స్‌లు (338) బాదిన రెండో బ్యాటర్‌గా హిట్ మ్యాన్ రికార్డు నెలకొల్పాడు. అంతకుముందు క్రిస్ గేల్, రోహిత్ సంయుక్తంగా 331 సిక్సులతో రెండో స్థానంలో ఉన్నారు. ఈ జాబితాలో పాక్ మాజీ కెప్టెన్ షాహిద్ అఫ్రిది 351 సిక్స్‌లతో అగ్రస్థానంలో ఉన్నాడు. త్వరలో ఛాంపియన్స్ ట్రోఫీ ప్రారంభం కానున్న నేపథ్యంలో అఫ్రిది రికార్డును కూడా రోహిత్ బద్దలు కొట్టే ఛాన్స్ ఉంది.

## పాక్ లో 'వెరీబ్యాడ్ ఫ్లడ్ లైట్స్'.. క్రికెటర్ నుదిటికి తీవ్ర గాయం



క్రికెట్ లో చాన్నాళ్ల తర్వాత ముక్కోణపు టోర్నీ.. అందులోనూ పాకిస్థాన్ గడ్డపై.. మరీ ముఖ్యంగా చాంపియన్స్ ట్రోఫీ వంటి ఐసీసీ టోర్నీ ముంగిట.. ఇంకా చెప్పాలంటే న్యూజిలాండ్, దక్షిణాఫ్రికా వంటి జట్లతో కలిపి ముక్కోణపు టోర్నీ.. కానీ, ఏర్పాట్లు చూస్తుంటే మాత్రం అత్యంత దారుణం అనిపిస్తోంది. ఇప్పటికే పాకిస్థాన్ లో చాంపియన్స్ ట్రోఫీ మైదానాలు సరిగా సిద్ధం చేయలేదనే ఆరోపణలు వచ్చాయి. తీరా టోర్నీ ప్రారంభానికి పది రోజులు కూడా సమయం లేని సమయంలో మ్యాచ్ సందర్భంగా కీలక ఆటగాడు తీవ్రంగా గాయపడడం విమర్శలకు అవకాశం ఇస్తోంది. 12 ఏళ్ల తర్వాత పాకిస్థాన్ లో ముక్కోణపు టోర్నీ జరుగుతోంది. ఇక ఈ నెల 19 నుంచి చాంపియన్స్ ట్రోఫీ జరగనుంది. ముక్కోణపు టోర్నీ ప్రారంభ మ్యాచ్ లో శనివారం లాహోర్ లోని గడాఫీ స్టేడియంలో న్యూజిలాండ్, పాకిస్థాన్ తలపడ్డాయి. కానీ, స్టేడియంలో ఏర్పాట్లపై తీవ్ర విమర్శలు వస్తున్నాయి. అంతర్జాతీయ క్రికెట్ కమిటీ (ఐసీసీ) ఇచ్చిన గడువులోగా పనులు పూర్తి చేయాలనే ఉద్దేశంతో నాసిరకంగా ముగించినట్లు వ్యాఖ్యలు వినిపిస్తున్నాయి. పాక్ ఇన్నింగ్స్ 38వ ఓవర్ లో క్యాచ్ అందుకునే ప్రయత్నంలో న్యూజిలాండ్ యువ ఆల్ రౌండర్, భారత సంతతికి చెందిన రచిన్ రవీంద్ర నుదిటికి బంతి బలంగా తాకింది. దీంతో రక్తం బొటాబొటా కారింది. న్యూజిలాండ్ ఫిజియోలు వచ్చి రచిన్ ను బయటకు తీసుకెళ్లారు. అయితే, హెడ్ ఇంజ్యూరీ అసెస్ మెంట్) పరీక్షలు చేయగా గాయం అంత తీవ్రమైనది కాదని తేలింది.మ్యాచ్ లో రచిన్ బౌండరీ లైన్ వద్ద క్యాచ్ కు ప్రయత్నించాడు. బంతి గమనాన్ని సరిగ్గా అంచనా వేయలేకపోయాడు. ఫ్లడ్ లైట్ల వెలుతురే దీనికి కారణం అని నిందిస్తున్నారు. గడాఫీ మైదానాన్ని చాంపియన్స్ ట్రోఫీ కోసం ఆధునికీకరించి రెండు రోజుల కిందటే పునఃప్రారంభించారు. ఇంతలోనే రచిన్ ఘటన చోటుచేసుకోవడంతో ఐసీసీ, పాకిస్థాన్ క్రికెట్ బోర్డులపై సోషల్ మీడియాలో తీవ్ర విమర్శలు వచ్చాయి. నాసిరకం ఫ్లడ్ లైట్లతోనే ఇలా జరిగిందని అంటున్నారు.మైదానం అసమర్థ నిర్వహణ కారణంగా ఓ యువ క్రికెటర్ ఐసీసీ ట్రోఫీలో ఆడే అవకాశం కోల్పోయాడంటూ అభిమానులు విమర్శలు చేస్తున్నారు. ఐసీసీ దృష్టిసారించాలని కోరుతున్నారు. మిగతా మైదానాల సంగతి ఏమిటి? అని ప్రశ్నిస్తున్నారు. పాకిస్థాన్ మైదానాల్లో అంతర్జాతీయ మ్యాచ్ లు ఎందుకు? ఆటగాళ్ల భద్రతకు ఐసీసీ కట్టుబడాలి. పాకిస్థాన్ సరైన సదుపాయాలను కల్పించలేకపోతే చాంపియన్స్ ట్రోఫీని దుబాయ్ మార్చేయండి... పాక్ బోర్డు ఇప్పటికైనా ఫ్లడ్ లైట్లను మెరుగుపర్చాలి. చెత్త లైటింగ్ తోనే రచిన్ బంతిని అంచనా వేయలేకపోయాడు. హడావుడిలో గ్రౌండ్ పనులు నాసిరకంగా చేసినట్లు అనిపిస్తోంది.. అంటూ అభిమానులు దుమ్మెత్తిపోస్తున్నారు.

### భారత గడ్డపై నెట్ ఫ్లిక్స్ పాక్ పాట..
## నిప్పులు చెరుగుతున్న నెటిజన్లు




పాకిస్థాన్ పై భారత బ్యాటింగ్ దిగ్గజం సచిన్ టెండూల్కర్ ఎన్ని అద్భుత ఇన్నింగ్స్ లు ఆడాడు..? ప్రపంచ కప్ లో పాకిస్థాన్ తో మ్యాచ్ జరిగిన ప్రతిసారీ మాస్టర్ బ్లాస్టర్ చెలరేగేవాడు..2022లో జరిగిన టి20 ప్రపంచ కప్ లో స్టార్ బ్యాటర్ విరాట్ కోహ్లి ఎలాంటి ఇన్నింగ్స్ ఆడాడు..? కళ్లు చెదిరే ఆ ఇన్నింగ్స్ టి20ల చరిత్రలోనే హైలైట్.. ..కానీ, ఇవేవీ ఓటీటీ దిగ్గజం నెట్ ఫ్లిక్స్ కు కనిపించడం లేదట. దానికి పాకిస్థాన్ ప్రతిభ మాత్రమే కనిపిస్తోందట.. ఒకటికి రెండుసార్లు ఇలా జరగడంతో భారత నెటిజన్లు మండిపడుతున్నారు. అతిపెద్ద మార్కెట్ అయిన మన దేశ ప్రేక్షకులను నెట్ ఫ్లిక్స్ ఏవిధంగా చూస్తున్నదో దీనిద్వారా తెలిసిపోతోందని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.నెట్ ఫ్లిక్స్ ఇండియాపై పక్షపాతం ఆరోపణలు గతంలోనూ వచ్చాయి. కాస్త వామపక్ష భావజాలం కనిపిస్తోందంటూ విమర్శలు వినిపించాయి. గతంలో ఎందుకలా జరిగింది? ఉద్దేశపూర్వకంగా ఇలా చేశారా? అనేది చర్చనీయం కూడా అయింది. అయితే, ఆ తప్పులను దిద్దుకోకపోగా మళ్లీ పక్షపాత ఎజెండాతో పనిచేస్తోందనే విమర్శలు మూటగట్టుకుంటోంది. ఈ నెల 19 నుంచి పాకిస్థాన్ వేదికగా చాంపియన్స్ ట్రోఫీ జరగనున్న సందర్భంగా భారత్-పాకిస్థాన్ గత మ్యాచ్ ల విశేషాలతో స్పోర్ట్స్ డాక్యుమెంటరీ 'ది గ్రేటెస్ట్ రివాల్రీ: ఇండియా వర్సెస్ పాకిస్థాన్' ట్రైలర్ గతవారం విడుదలైన సంగతి తెలిసిందే. ఇప్పుడు డాక్యుమెంటరీవిడుదలైంది. నెట్ ఫ్లిక్స్ కు ఉన్న ఆదరణ రీత్యా ఈ డాక్యుమెంటరీ విశేష ఆసక్తి నెలకొంది. తీరా చూస్తే డాక్యుమెంటరీలో చాలా వాస్తవాలను దాచిపెట్టారంటూ నెటిజన్లు ధ్వజమెత్తుతున్నారు. పాక్‌కు లేని కీర్తిని ఆపాదిస్తున్నారని విమర్శలు చేస్తున్నారు. ఇది దారుణం అంటూ నిప్పులు చెరుగుతున్నారు. షార్జాలో జరిగిన మ్యాచ్ లో పాకిస్థాన్ రిగ్గింగ్ చేసి గెలిచినట్లు డాక్యుమెంటరీలో చూపించలేదని.. షోయబ్ అక్తర్ బౌలింగ్ ను సచిన్ అద్భుతంగా ఎదుర్కొన్న ఇన్నింగ్స్ ను చూపించలేదని మండిపడుతున్నారు.విరాట్ కోహ్లి అద్భుత ప్రదర్శనలీలో కొన్నింటిని తప్పించారని.. అతడిని తక్కువ చేసి చూపే ప్రయత్నం ఇదని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. 'ఐసీ 814: ది కాందహార్ హైజాక్', 'ఖాకీ: ది బిహార్ చాప్టర్' తదితర ప్రాజెక్టులతో భారతీయుల సెంటిమెంట్ ను దెబ్బతీసిందనే విమర్శలు గతంలో వచ్చాయి. అయినా, పద్ధతి మార్చుకోకుండా తాజాగా డాక్యుమెంటరీలోనూ పక్షపాత చూపిందనే బ్యాడ్ నేమ్ తెచ్చుకుంది. భారత్ వంటి భారీ మార్కెట్ పట్ల ఓ అంతర్జాతీయ సంస్థ వ్యవహరించాల్సిన తీరు ఇది కాదనే అభిప్రాయం వినిపిస్తోంది.



**కటక్:** భారత్-ఇంగ్లాండ్ మధ్య జరుగుతున్న రెండో వన్డే మ్యాచ్‌లో టీమిండియా 26 ఓవర్లలో రెండు వికెట్లు కోల్పోయి 194 పరుగులు చేసింది. కెప్టెన్ రోహిత్ శర్మ సెంచరీతో చెలరేగాడు. రోహిత్ 80 బంతుల్లో 110 పరుగులు చేశాడు. శుబ్‌మన్ గిల్ 60 పరుగులు చేసి జమీ ఓవర్టన్ బౌలింగ్‌లో క్లీన్ బౌల్డయ్యాడు. ఓపెనర్లు రోహిత్-గిల్ 136 పరుగుల భాగస్వామ్యం నెలకొల్పారు. విరాట్ కోహ్లీ ఐదు పరుగులు చేసి అదిల్ రషీద్ బౌలింగ్‌లో సాల్ట్‌కు క్యాచ్ ఇచ్చి మైదానం వీడాడు. ప్రస్తుతం క్రీజులో రోహిత్ శర్మ(110), శ్రేయస్ అయ్యర్(13) బ్యాటింగ్ చేస్తున్నారు. ఇంగ్లాండ్ తొలుత బ్యాటింగ్ చేసి టీమిండియా ముందు 305 పరుగుల లక్ష్యాన్ని ఉంచింది.

## రోహిత్ సెంచరీ...

## రెండో వన్డే భారత్‌దే... సిరీస్ కైవసం



**కటక్:** భారత్-ఇంగ్లాండ్ మధ్య జరుగుతున్న రెండో వన్డే మ్యాచ్‌లో టీమిండియా విజయం సాధించింది. ఇంగ్లాండ్‌పై భారత్ నాలుగు వికెట్ల తేడాతో గెలుపొందింది. మూడు వన్డే సిరీస్ లో ఇప్పటికే టీమిండియా రెండు గెలిచి సిరీస్ కైవసం చేసుకుంది. తొలుత బ్యాటింగ్ చేసిన ఇంగ్లాండ్ 49.5 ఓవర్లలో 304 పరుగులు చేసి ఆలౌటైంది. కెప్టెన్ రోహిత్ శర్మ సెంచరీతో చెలరేగాడు. రోహిత్ 90 బంతుల్లో 119 పరుగులు చేసి లివింగ్ స్టన్ బౌలింగ్ లో అదిల్ రషీద్ కు క్యాచ్ ఇచ్చి ఔటయ్యాడు. శుబ్మన్ గిల్ 60 పరుగులు చేసి జమీ ఓవర్టన్ బౌలింగ్‌లో క్లీన్ బౌల్డయ్యాడు. శ్రేయస్ అయ్యర్ 44 పరుగులు చేసి రనౌట్ రూపంలో ఔటయ్యాడు.కెఎల్ రాహుల్ పది పరుగులు చేసి జమీ ఓవర్టన్ బౌలింగ్‌లో సాల్ట్ క్యాచ్ ఇచ్చి వెనుదిరిగాడు. హార్దిక్ పాండ్యా పది పరుగులు చేసి గజ్ అట్కిసన్ బౌలింగ్‌లో జమీ ఓవర్టన్‌కు క్యాచ్ ఇచ్చి మైదానం వీడాడు. ఓపెనర్లు రోహిత్-గిల్ 136 పరుగుల భాగస్వామ్యం నెలకొల్పారు. విరాట్ కోహ్లీ ఐదు పరుగులు చేసి అదిల్ రషీద్ బౌలింగ్‌లో సాల్ట్‌కు క్యాచ్ ఇచ్చి మైదానం వీడాడు. అక్షర పటేల్ (41), రవీంద్ర జడేజా (11) పరుగులతో నాటౌట్ గా నిలిచారు. ఇంగ్లాండ్ బౌలర్లలో జమీ ఓవర్టన్ రెండు వికెట్లు, అదిల్ రషీద్, లైమ్ లివింగ్‌స్టోన్, గస్ అట్కిసన్ తలో ఒక వికెట్ తీశారు. సెంచరీ చేసిన రోహిత్ శర్మ కు మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ దక్కింది.



# అందాల ప్రగ్యా క్లోజప్ షో


వరుణ్ తేజ్‌తో కలిసి కంచె సినిమాలో ప్రగ్యా జైస్వాల్ నటించి మెప్పించింది. అంతకు ముందు చేసిన సినిమాలు పెద్దగా అలరించకున్నా కంచె సినిమాతో భారీ విజయాన్ని సొంతం చేసుకుంది. టాలీవుడ్‌లో మంచి గుర్తింపు దక్కించుకున్న ప్రగ్యా జైస్వాల్ ఆ తర్వాత చాలా సినిమాల్లో నటించి మెప్పించింది. టాలీవుడ్‌లో స్టార్‌డం దక్కించుకోలేక పోయినా అప్పటి నుంచి వరుసగా సినిమాల్లో ఆఫర్లు దక్కించుకుంటూనే ఉంది. తాజాగా ఈ అమ్మడు 'డాకు మహారాజ్' సినిమాలో బాలకృష్ణకి జోడీగా నటించి మెప్పించింది. అంతకు ముందు అఖండ సినిమాలోనూ ప్రగ్యా జైస్వాల్ నటించి సక్సెస్‌ను దక్కించుకుంది.యంగ్ హీరోల సినిమాల్లో ఆఫర్లు రాకున్నా కెరీర్‌లో ఈ అమ్మడు ఇన్నాళ్లు కొనసాగడానికి ప్రధాన కారణం అందం అనడంలో సందేహం లేదు. సోషల్ మీడియాలో రెగ్యులర్‌గా అందాల ఆరబోత ఫోటోలు షేర్ చేయడం ద్వారా వార్తల్లో నిలుస్తూ ఉంటుంది. ఆ వార్తల కారణంగా సినిమాల్లో ఆఫర్లు దక్కించుకుంటూ ఉంది. కోలీవుడ్‌లోనూ ఈ అమ్మడికి అడపా దడపా ఆఫర్లు వస్తున్నాయి. బాలీవుడ్ నుంచి మెల్ల మెల్లగా ఈ అమ్మడు ఆఫర్లు సొంతం చేసుకుంటుంది. కానీ ఇతర భాషల్లో ప్రగ్యా జైస్వాల్‌కి సాలిడ్ హిట్ దక్కడం లేదు. అయినా అక్కడ ప్రయత్నాలు కొనసాగిస్తూనే ఉంది.తాజాగా ఇన్‌స్టాగ్రామ్ ద్వారా మరోసారి తన అందాల ఆరబోత ఫోటోలను షేర్ చేసింది. ఈసారి క్లోజప్ షో తో ప్రగ్యా కన్నుల విందు చేసింది. క్లీ వేజ్ షో తో ఆకట్టుకున్న ప్రగ్యా జైస్వాల్ మరోసారి తన అందంతో మెప్పించింది. ఇలాంటి అందాల ఆరబోత ఫోటోలు షేర్ చేయడం ద్వారా మరికొన్ని సినిమాల్లో నటించే అవకాశాలు వస్తాయని ఇండస్ట్రీ వర్గాల వారు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. ప్రస్తుతం ఈ అమ్మడు బాలకృష్ణకు జోడీగా అఖండ 2 సినిమాలో నటిస్తోంది. మరో సినిమాలోనూ ఈమె నటించబోతుంది. హిందీలో ఈమె నటించిన సినిమా ఇటీవల విడుదలై నిరాశ పరిచింది. త్వరలో మరో హిందీ సినిమా చేసే అవకాశాలు ఉన్నాయి.మధ్య ప్రదేశ్‌లోని జబల్‌పూర్‌లో 1991లో జన్మించిన ఈ అమ్మడు పూణేలోని సింబియోసిస్ లా స్కూల్ నుంచి విద్యను పూర్తి చేసింది. సింబియోసిస్ యూనివర్శిటీలో ఉన్న సమయంలోనే అందాల పోటీల్లో పాల్గొంది. చిన్న వయసులోనే మోడలింగ్ చేయడం ద్వారా సినిమాల్లో ఆసక్తిని పెంచుకుంది. 2015లో తెలుగు సినిమా కంచె సినిమాలో నటించి మెప్పించింది. ఆ తర్వాత ప్రగ్యా జైస్వాల్ టాలీవుడ్‌లో ఎన్నో సినిమాలు చేసింది. టాలీవుడ్‌లో ప్రగ్యా జైస్వాల్ పలు పాత్రల్లో నటించినా ఆశించిన స్థాయిలో మాత్రం గుర్తింపు దక్కించుకోలేక పోయింది. కానీ ఇలాంటి అందమైన ఫోటోల వల్ల పాపులారిటీని సొంతం చేసుకుంది.

## పూసలు అమ్మే మోనాలిసాకు

# షాకిచ్చే పారితోషికం



ప్రయాగ్‌రాజ్– మహా కుంభమేళాలో ప్రత్యేక ఆకర్షణగా నిలిచిన మోనాలిసా భోన్‌స్లే ఓవర్‌నైట్ సెన్సేషన్‌గా మారిన సంగతి తెలిసిందే. 16 ఏళ్ల ఈ యువతి తేనె కళ్లతో మత్తు చల్లింది. బోయ్స్ కుంభమేళాలో తన చుట్టూ బొంగరంలా తిరిగారు. సెల్ఫీలు, ఫోటోలు అంటూ మీది మీదికొచ్చారు. మోనాలిసా ఫాలోయింగ్ కి మైండ్ బ్లాంక్ అయింది. మీడియాలు తన ఇంటి చుట్టూ వాలిపోయి ఇంటర్వ్యూలు చేయడం ప్రారంభించాయి. యూట్యూబ్ చానెళ్లకు ఇదో గేమ్ లా మారింది.మోనాలిసా ఫోటోలు, వీడియోలు ఇంటర్నెట్ ని షేక్ చేసాయి. క్లిప్‌లు సోషల్ మీడియాలో వైరల్ అయ్యాయి. తన పేరు ప్రముఖంగా హెడ్ లైన్స్ లోకొచ్చింది. అదే సమయంలో మోనాలిసా పలువురు దర్శకుల దృష్టిని ఆకర్షించింది. వారు తమ సినిమాల్లో ఒక పాత్ర కోసం మోనాలిసాను ఊహించుకోవడం మొదలు పెట్టారు. దర్శకధీరుడు రాజమౌళి సినిమాలో ఆఫర్ అంటూ ప్రచారం చేసారు కొందరు. ఎట్టకేలకు మోనాలిసా భోన్‌స్లే బాలీవుడ్ చిత్రంలో నటించే అవకాశాన్ని పొందింది. దర్శకుడు సనోజ్ మిశ్రా తన చిత్రం 'ది డైరీ ఆఫ్ మణిపూర్' కోసం మోనాలిసా సంతకం చేసిందని కథనాలొస్తున్నాయి. తన తొలి చిత్రానికి పారితోషికం గురించి ఊహాగానాలు సాగుతున్నాయి. మోనాలిసా భోన్‌స్లే పాత్రకు రూ.21 లక్షలు ఆఫర్ చేసినట్లు కథనాలొస్తున్నాయి. అంతేకాదు.. మోనాలిసా నివశించే ఇండోర్ పరిసరాల్లో, స్థానిక వ్యాపార ప్రమోషన్ల కోసం ఏకంగా రూ.15 లక్షల ప్రత్యేక ఒప్పందంపై సంతకం చేసినట్లు సమాచారం. చూస్తుండగానే, మోనాలిసా రేంజ్ స్కైని టచ్ చేస్తోంది. గతంలో పూసలు అమ్ముతూ రోజుకు రూ.1,000 సంపాదించిన మోనాలిసా భోన్‌స్లే ఇప్పుడు లక్షల్లో సంపాదిస్తోంది. ఈ క్రేజ్ చూస్తుంటే అందరూ ఆశ్చర్యపోతున్నారు. మోనాలిసాను అదృష్టం కుంభమేళా సాక్షిగా వరించింది. ఇప్పుడు తనను ఆరాధించేందుకు లక్షల్లో ఫాలోవర్స్ ఉన్నారు. ప్రేమ పేరుతో వెంటపడే కుర్రాళ్లు కూడా అదనపు బోనస్.



## ముఖ్యమంత్రి కూతురికి

# 4కోట్లు టోకరా

నిరంతరం సైబర్ నేరాలు, దోపిడీలు, ఘరానా మోసాల గురించి తెలుసుకుని నివ్వెరపోవాల్సిన పరిస్థితి నేటి కాలంలో ఉంది. మోసపూరితమైన ఆఫర్ల పేరుతో నమ్మబలికి కోట్లకు కోట్లు దోచేస్తున్న కేటుగాళ్ల గురించి పోలీసులు ప్రపంచానికి పరిచయం చేస్తుంటే విస్తుపోతున్నాం. ఇటీవల కోఆపరేటివ్ బ్యాంక్ ఆఫర్ల పేరుతో కొందరు మోసగాళ్లు అయిన సినీ నటులు ప్రజల నుంచి కోట్లకు కోట్లు దోచుకున్న వైనంపై కథనాలు ఆశ్చర్యపరిచాయి.ఇప్పుడు హీరోయిన్ ని చేస్తానంటూ మాజీ ముఖ్యమంత్రి కుమార్తెకు 4 కోట్ల మేర టోకరా వేసాడు ఒక ఘరానా మోసగాడు. అతడి లీలలు వినే కొద్దీ విస్తుగొలిపేలా ఉన్నాయి. నా సినిమాలో హీరోయిన్ గా నటించండి. 5 కోట్లు పెట్టుబడి పెడితే సరిపోతుంది.. సినిమాని అమ్మడం ద్వారా నాకు 15 కోట్లు దక్కుతుంది. మీకు ఆఫర్ చేసిన పాత్ర నచ్చకపోతే, తిరిగి సొమ్ముల్ని వెనక్కి ఇచ్చేస్తానని అతడు నమ్మించడంతో మాజీ ముఖ్యమంత్రి కుమార్తె మోసపోయారు. ఉత్తరాఖండ్ మాజీ ముఖ్యమంత్రి రమేష్ పోఖ్రియాల్ నిషాంక్ కుమార్తె ఆరుషి నిషాంక్ నకిలీ హీరోయిన్ ఆఫర్ కారణంగా మోసపోయారు. సినిమా తీసాక మూడు రెట్లు సంపాదిస్తానని డబ్బు వెనక్కి ఇస్తానని నమ్మబలకడంతో ఆమె మోసగాడి చేతికి చిక్కారు.



## 'మంగళవారం' సీక్వెల్‌లో

# మత్తెక్కించే బ్యూటీ!

ఇటీవలే సస్పెన్స్ థ్రిల్లర్ 'మంగళవారం' చిత్రానికి అజయ్ భూపతి సీక్వెల్ ప్రకటించిన సంగతి తెలిసిందే. పాయల్ రాజ్ పుత్ మెయిన్ లీడ్‌గా పోషించిన 'మంగళవారం' మంచి విజయం సాధించడంతోనే అజయ్ సీక్వెల్ ఛాన్స్ తీసుకున్నాడు. అయితే ఈ సీక్వెల్ లో మాత్రం పాయల్ రాజ్ పుత్ మెయిన్ లీడ్ కాదని..మరో కొత్త భామని పరిశీలిస్తున్నట్లు ఇప్పటికే వెలుగులోకి వచ్చింది. కథ ఎక్కడ ముగించారో మళ్లీ అక్కడ నుంచే రెండవ భాగం కథ కొనసాగుతుంది కాబట్టి ఆపాత్రలో పాయల్ ఉంటుందని అంతా భావించారు.కానీ అజయ్ భూపతి హీరోయిన్ విషయంలో ఆ ఛాన్స్ తీసుకోలేదు. కొత్తభామ అయితే ఫ్రెష్ ఫీల్ ఉంటుందని పాయల్ పాత్రని రీప్లేస్ చేస్తున్నారు.మెయిన్ లీడ్ కోసం ఫీమేల్ వేట కొనసాగిస్తున్నారు. ఈ నేపథ్యంలో ఓ క్రేజీ బ్యూటీ పేరు తెరపైకి వచ్చింది. ఆమె శ్రీలీల. అజయ్ భూపతి రాసిన స్టోరీకి శ్రీలీల పర్ఫెక్ట్ గా సెట్ అవు తుందట. ఆ పాత్రకు వంద శాతం న్యాయం చేయగల నటి శ్రీలీల అవుతుందని బలంగా నమ్ముతున్నాడట.శ్రీలీలకు ఇలాంటి హాట్ స్టోరీలు పడితే చెలరేగిపోతుంది. హాట్ కంటెంట్ కి హాట్ బ్యూటీ తోడైతే సినిమా లెవల్ కూడా పెరుగుతుంది. టాలీవుడ్ లో శ్రీలీల క్రేజ్ గురించి చెప్పాల్సిన పనిలేదు. హీరోయిన్‌గా తనకంటూ ప్రత్యే కమైన గుర్తింపును దక్కించుకుంది. ఐటం పాటలతోనూ ఫేమస్ అయింది. యువతలో మంచి క్రేజ్ ఉంది. ఇలాంటి అంశాల్ని దృష్టిలో పెట్టుకునే 'మంగళవారం' సీక్వెల్ కి ఈ భామని పరిశీలిస్తున్నట్లు కనిపిస్తుంది. మరి శ్రీలీల ఎంట్రీ విషయంలో వాస్తవం ఎంత అన్నది తెలియాలి. ప్రస్తుతం శ్రీలీల హీరోయిన్ గా నాలుగు సినిమా లు చేస్తోంది. 'రాబిన్ హుడ్' లో నితిన్ సరసన నటిస్తోంది. అలాగే 'మాస్ జాతర'లో రెండవ సారి రవితేజ తెరను పంచుకుంటోంది. పవన్ కళ్యాణ్ సరసన 'ఉస్తాద్ భగత్ సింగ్' లోనూ నటిస్తోంది.

# దుల్లగొట్టేస్తున్న తండేల్.. డే1 ని మించేలా డే2

ఈ సినిమా రెండో రోజున మంచి కలెక్షన్లతో దూసుకెళ్తుంది. సినిమాలోని కంటెంట్, నటీనటుల నటన, పాజిటివ్ రివ్యూలతో పాటూ మౌత్ టాక్ ను వాడుకుని తండేల్ థియేటర్లలో సక్సెస్‌ఫుల్ గా రన్ అవుతోంది.ఈ సినిమాకు రెండో రోజున భారీ సంఖ్యలో టికెట్లు అమ్ముడయ్యాయి. తెలుగు రాష్ట్రాల్లోనే తండేల్ కు రెండో రోజు 260%ఖ% పైగా టికెట్స్ అమ్ముడయ్యాయి. మొదటి రోజు రూ.21 కోట్లు వసూలు చేసిన తండేల్, రెండో రోజు కూడా రూ.20 కోట్లకు పైగా వసూలు చేసిందంటే మాటలు కాదు. మొత్తమ్మీద రెండు రోజుల్లోనే తండేల్ రూ. 41.20 కోట్లు కలెక్ట్ చేసి పెద్ద హిట్ గా నిలిచింది.తెలుగు రాష్ట్రాల్లోనే కాకుండా దేశ సరిహద్దులను దాటి ఓవర్సీస్ లో కూడా తండేల్ తన సత్తా చాటుతుంది. ఇప్పటికే యూఎస్‌ఎలో ఈ సినిమా %వి550ఖ% మార్క్‌ను దాటేసింది. చూస్తుంటే ఫస్ట్ వీక్ లోపే తండేల్ మిలియన్ డాలర్ మార్క్ ను అందుకునేట్లు అనిపిస్తుంది. చూస్తుంటే ఈ లెక్ ఇప్పట్లో ఆగేలా లేదు. చైతన్య కెరీర్ లోనే ఇది బిగ్గెస్ట్ హిట్ గా నిలవడం ఖాయమనిపిస్తుంది. చందూ మొండేటి దర్శకత్వం వహించిన ఈ సినిమా మూడో రోజు, రెండో రోజు కలెక్షన్లను క్రాస్ చేస్తుందని ఆదివారం బుకింగ్స్ చెప్తున్నాయి. ఇప్పటికే ఆదివారం బుకింగ్స్ నెక్ట్స్ లెవెల్ లో కనిపిస్తున్నాయి. దానికి తోడు చిత్ర యూనిట్ ప్రమోషన్స్ ను ఆపకుండా కంటిన్యూ చేస్తూనే ఉన్నారు. ప్రమోషన్స్ లో భాగంగా ఇవాళ చైతన్య, డైరెక్టర్




చందూ, నిర్మాత బన్నీ వాసు థియేటర్ల విజిట్ నిమిత్తం విజయవాడ, రాజమండ్రి, ఏలూరు వెళ్తున్నారు.

# నగరంలో షూటింగుల హడావిడి

ప్రస్తుతం హైదరాబాద్ లోకల్ లో పలు సినిమాల షూటింగులు జరుగుతున్నాయి. మామూలుగా సినిమాలంటే లోకల్ లో మాత్రమే కాకుండా నాన్ లోకల్, విదేశాల్లో కూడా చిత్రీకరణ చేస్తారు. కానీ ప్రస్తుతం టాలీవుడ్ లో సెట్స్ పై ఉన్న సినిమాల్లో ఆల్మోస్ట్ అన్నీ సినిమాలూ హైదరాబాద్‌లోనే షూటింగ్ జరుపుకుంటున్నాయి.వాటిలో ముందుగా చెప్పుకోవాల్సిన సినిమా పవన్ కళ్యాణ్ హీరోగా నటిస్తున్న హరిహర వీరమల్లు. క్రిష్, జ్యోతికృష్ణ దర్శకత్వంలో వస్తున్న ఈ సినిమా తాజా షెడ్యూల్ షూటింగ్ హైదరాబాద్ సమీపంలోని ముచ్చింతల్‌లో జరుగుతుంది. హీరో పవన్ తో పాటూ కీలక నటీనటులంతా ఈ షూటింగ్ లో పాల్గొంటున్నారు.బాలకృష్ణ– బోయపాటి కాంబినేషన్ లో నాలుగో మూవీగా తెరకెక్కుతున్న అఖండ2 షూటింగ్ అన్నపూర్ణ స్టూడియోస్ లో వేసిన స్పెషల్ సెట్స్ లో జరుగుతున్నట్టు సమాచారం. ప్రస్తుతం బాలకృష్ణ, ఆది పినిశెట్టిపై రామ్ లక్ష్మణ్ ఆధ్వర్యంలో ఓ యాక్షన్ సీక్వెన్స్ ను తెరకెక్కిస్తున్నట్టు తెలుస్తోంది. ఇక మారుతి తో ప్రభాస్ చేస్తున్న రాజా సాబ్ సినిమా షూటింగ్ హైదరాబాద్ సమీపంలోని అజీజ్ నగర్ లో జరుగుతున్నట్టు సమాచారం.



Editer : Gunnala Anil Reddy, Address : Krushi Nagar, Sharelingampalli Mandalam, Ranga Reddy(Dist) Telangana Cell : 9705043131,8096660656